జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 27 అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 231 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:10 AM , సూర్యాస్తమయం : 05:56 PM. దిన ఆనందాది యోగము : లంబన యోగము , ఫలితము: తలచిన పనులలో సమస్యలు వస్తాయి

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## రష్యా 'బురవెస్ట్నిక్' విజయవంతం

**14,000 కిలోమీటర్లు ప్రయాణించిన క్షిపణి**

ఉక్రెయిన్ యుద్ధం విషయంలో పశ్చిమ దేశాల నుంచి తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంచలన ప్రకటన చేశారు. అణుశక్తితో పనిచేసే 'బురవెస్ట్నిక్'

మిగతా1 2లో..

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై సీఎం నజర్!

**28న ప్రచారానికి రానున్న సీఎం రేవంత్**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను గెలిపించే బాధ్యతను భుజాన వేసుకున్న ఆయన.. స్వయంగా ప్రచారంలోకి

మిగతా 2లో..

# బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా'



## అక్టోబర్ 28న తీరం దాటే అవకాశం

## తీవ్రరూపం దాల్చనున్న తుపాను

## 110 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు

- రెండు రోజులు కుండపోత వర్షాలు
- భారీ నుంచి అతి భారీ వర్షాలు
- ఏపీలోని విద్యాసంస్థలకు సెలవు!
- ఉప్పాడ బీచ్ రోడ్డు మూసివేత
- పలుచిట్ల కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు
- రంగంలోకి దిగిన భారత సైన్యం
- అప్రమత్తమైన భారత సైన్యం..
- సహాయక బృందాలు మోహరింపు
- తెలంగాణలోనూ తుపాను ప్రభావం
- అప్రమత్తమైన రాష్ట్ర వాతావరణ శాఖ

బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తుపాను ప్రభావంతో తెలంగాణలో రానున్న రెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. రేపు, ఎల్లుండి తేదీల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాల తీవ్రత ఎక్కువగా ఉంటుందని, ముఖ్యంగా తూర్పు, ఉత్తర తెలంగాణ జిల్లాలపై తుపాను ప్రభావం అధికంగా ఉ ంటుందని స్పష్టం చేసింది. మంగళవారం రాత్రి ఏపీలోని కాకినాడ సమీపంలో ఈ తుపాను తీరం దాటే అవకాశాలు ఉన్నట్లు పేర్కొంది. దీని ప్రభావంతో మంగళ, బుధవారాల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. 5 సెం.మీ. నుంచి 20 సెం.మీ. వరకు వర్షపాతం నమోదయ్యే ఛాన్స్ ఉందని హెచ్చరించింది. ఈ మేరకు అధికార యంత్రాంగాన్ని, ప్రజలను అప్రమత్తం చేసింది. వాతావరణ శాఖ విడుదల చేసిన బులెటిన్ ప్రకారం, రేపు భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉ ందని, రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఇదే రోజున కొమురంభీం, మంచిర్యాల, పెద్దపల్లి, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు

మిగతా 2లో..

# శాంతి, శ్రేయస్సుకై కలిసి పనిచేయాలి

- భారత్, ఆసియాన్‌లదే 21వ శతాబ్దం
- భారత్ యాక్ట్ ఈస్ట్ పాలసీ కీలకం
- ఆసియాన్ దేశాలకు మూలస్తంభం
- ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు
- ఆసియాన్ శిఖరాగ్ర సదస్సులో ప్రసంగం






21వ శతాబ్దం భారత్, ఆసియాన్ దేశాల శతాబ్దమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మలేసియాలో కౌలాలంపుర్ జరుగుతోన్న ఆసియాన్ శిఖరాగ్ర సదస్సులో ఆదివారం ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రసంగించారు. భారత్ యాక్ట్ ఈస్ట్ పాలసీకి ఆసియాన్ దేశాలు మూలస్తంభమని పునరుద్ఘాటించారు. 2026ను ఆసియాన్-భారత్

మిగతా 2లో..

## మద్యం సేవించిన బైకర్

- కర్నూలు బస్సు విషాదం
- ఫోరెన్సిక్ నివేదికలో వెల్లడి
- 18 మృతదేహాలు అప్పగింత

కర్నూలు సమీపంలో 19 మందిని బలిగొన్న బస్సు అగ్నిప్రమాద ఘటనలో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ప్రమాదానికి కారణమైన బైక్ నడిపిన యువకుడు మద్యం మత్తులో ఉన్నట్లు ఫోరెన్సిక్ నివేదికలో వెల్లడైంది. అయితే, బస్సు డ్రైవర్ మద్యం సేవించలేదని పోలీసులు స్పష్టం చేశారు. ఈ దారుణ ఘటనకు బైకర్ నిర్లక్ష్యమే ప్రధాన కారణమని ఫోరెన్సిక్ నివేదికతో పాటు, అతనితో ప్రయాణిస్తున్న స్నేహితుడి వాంగ్మూలం కూడా బలపరుస్తోంది. కర్నూలు రీజినల్ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ నుంచి వచ్చిన నివేదిక ఈ విషయాన్ని ధృవీకరించింది. బైక్ నడుపుతూ డివైడర్‌ను ఢీకొని మరణించిన బి. శివశంకర్ (22) మద్యం సేవించి ఉన్నాడని ఫోరెన్సిక్ రిపోర్టులో తేలిందని

మిగతా 12లో..






## నవంబరు 3 నుంచి ప్రైవేట్ కళాశాలల బంద్!

**ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ఆందోళన ప్రభుత్వం నుంచి రూ. 900 కోట్లు బకాయిలు**

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణలోని ప్రైవేట్ విద్యాసంస్థలు ఆందోళన బాట పట్టాయి. ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ. 900 కోట్ల

మిగతా 12లో..

## నేడు మద్యం దుకాణాలకు లాటరీ

**లాటరీ కోసం ఏర్పాట్లు పూర్తి కలెక్టర్ల చేతుల మీదుగా ప్రారంభం**

మద్యం దుకాణాల లైసెన్స్‌ల ఎంపికను తెలంగాణ ప్రభుత్వ నిర్వహించనుంది. నేడులాటరీ పద్ధతిలో షాపులను ఎంపిక చేయనున్నారు. ఆయా జిల్లాల కలెక్టర్ల చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని జరపనున్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మద్యం

మిగతా 2లో..

# డాక్టర్ల ఉత్పత్తిలోనూ తెలంగాణ నెంబర్ వన్

- తొలి సీఎం కేసీఆర్ చేసి చూపించారు
- ఆయన పనితో నేడు ఎన్నో ప్రయోజనాలు
- నాటి అభివృద్ధిని చూసి గర్వంగా అనిపిస్తోంది
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకుతీసుకెళ్లారని.. వైద్యుల ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణను నంబర్ వన్ చేశారని మాజీ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. ధాన్యంలో కూడా తెలంగాణ నంబర్ వన్ అయ్యిందని గుర్తుచేశారు. రాజకీయాల్లో వెళ్లిపోతాం కానీ చేసిన పనితో మంచి జరిగితే గర్వంగా ఉంటుందని పేర్కొన్నారు. కేసీఆర్ తన పాలనతో తెలంగాణను ఎంతో ముందుకు తీసుకెళ్లారని గుర్తుచేశారు. జహీరాబాద్ మైనార్టీ గురుకులా పాఠశాల విద్యార్థులు ఎంబీబీఎస్ పూర్తి చేయడంతో వారిని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఆదివారం అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావుతో కలిసి పాల్గొన్న కేటీఆర్ కీలక ప్రసంగం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాను రాష్ట్రంలో వైద్య ఆరోగ్యరంగాన్ని అద్భుతంగా ముందుకు తీసుకెళ్లారు.

మిగతా 2లో..

# సంపాదకీయం

## కాలుష్య నివారణకు పాటుపడాలి

దీపావళితో దేశరాజధాని ఢిల్లీ కాలుష్యం మరోమారో చర్చకు వస్తుంది. నిజానికి కాలుష్యానికి మూలం కనుక్కుని పనిచేయాలన్న పట్టుదల ప్రభుత్వంలో లేదు. ఆప్ ఉన్నప్పుడు, ఇప్పుడు బిజెపి అధికారంలోకి వచ్చినా పరిస్థితి మారడం లేదు. డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చినా ఢిల్లీ కాలుష్యంపై కదలిక లేదు. ఇంత కాలం ఆప్‌ను తిట్టి పోసిన బిజెపి ఏం చేయబోతున్నదో చెప్పడం లేదు. అసలు కాలుష్యం ఎక్కడి నుంచి ఎలా వస్తున్నదన్న దానిపై అధ్యయనాలు ఉన్నాయి. యమునా కాలుష్యం కూడా ఉంది. వరదలు వస్తే ఢిల్లీని ముంచెతుతున్నాయి. ఇవి మానవ తప్పిదాల వల్ల జరుగుతున్న అనర్థాలు. వీటిని కఠిన నిర్ణయాలతో అరికట్టవచ్చు. కానీ రాజకీయాల కారణంగా పనులు చేయడం లేదు. బిజెపి చిత్తశుద్ధిని చాటుకుని ఢిల్లీ ఔన్నత్యాన్ని నిలబెట్టాలి. ప్రధానంగా కాలుష్యం నిలువరించడంతో పాటు, యమునా కాలుష్యాన్ని కూడా నిలువరించాలి. అలాగే ట్రాఫిక్ సమస్య కూడా తీవ్రంగా మారింది. ఢిల్లీకి వలసలు పెరగడమే ఇందుకు కారణం. ఈ సమస్యలపై డబుల్ ఇంజన్ సర్కార్ గట్టిగా కృషిచేయకపోతే ప్రజలు ఇకముందు బిజెపిని నమ్మరు. పలుమార్లు సుప్రీంకోర్టు హెచ్చరికలు చేసినా పట్టించుకోవడం లేదు. ఇది దారుణం కాక మరోటి కాదు. పంజాబ్, హర్యానాల్లో పంటలను తగులబెట్టే ప్రక్రియను సత్వరం నిలుపుదల చేయాలి. దీపావళి పటాకుల మోత తరవాత దేశ రాజధాని నగరం ఢిల్లీలో వాయు కాలుష్యం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరడం తీవ్ర ఆందోళనకరంగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పండగపూట టపాసులు కాల్చనీయకుండా ఆప్ ప్రభుత్వం హిందువులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందంటూ ఆరోపించిన బిజెపి నేతలు, అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అదే విధంగా వ్యవహరించారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత కూడా దీపావళిని దీపాలతో సరిపెడితే ఎలా అని బాహాటంగానే ప్రశ్నించారు. కేంద్రంతో పాటు, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన ఈ వైఖరితో గ్రీన్‌క్రాకర్స్ అమ్మకాలకు సుప్రీంకోర్టు అనుమతిని ఇచ్చింది. గత ఏడాది ఆప్ ప్రభుత్వం దీపావళికి కొద్దిరోజుల ముందు అన్ని రకాల బాణాసంచా విక్రయాల పై నిషేధం విధించినా, ఆ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరిగిదంటూ సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వాతావరణాన్ని కలుషితం చేయమని ఏ మతమూ చెప్పదని, ప్రాథమిక హక్కు అయిన ఆరోగ్యాన్ని ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్రభుత్వాలు కాపాడి తీరాలని అప్పట్లో స్పష్టం చేసిన అత్యున్నత న్యాయస్థానం తాజాగా దానినుండి వైదొలగడం గమనార్హం. సుప్రీంకోర్టు గ్రీన్ క్రాకర్స్‌కే అనుమతి ఇచ్చినప్పటికీ ఆ పేరుతో అన్ని రకాల బాణాసంచా ఢిల్లీ నగరంలోకి ప్రవేశించింది. నిజానికి, దీపావళికి ముందే ఈ ఏడాది దేశ రాజధానిలో వాయు కాలుష్యం తీవ్రంగా నమోదైంది. అయినా, అత్యున్నత న్యాయస్థానం ముందు జరిగిన విచారణలో ఢిల్లీలోని బిజెపి ప్రభుత్వంతో పాటు, కేంద్ర ప్రభుత్వం కూడా ఢిల్లీలో టపాసుల అమ్మకాల మీద నిషేధాన్ని ఎత్తివేయించేందుకు శక్తివంచన లేకుండా పాటుపడ్డాయి. కొన్ని పరిమిత గంటల్లోనే బాణాసంచా కాల్చడానికి అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన అనుమతి సైతం ఆచరణలో అమలు కాలేదు. ఇప్పుడు పరిస్థితులు చేయిదాటే ప్రమాదం కనపడుతుండటంతో సాక్షాత్తు ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సాతో పాటు ప్రభుత్వంలోని మరికొందరు పంజాబ్ రైతులను గడ్డి తగలపెట్టేలా ఆప్ నేతలు ఒత్తిడి చేశారని, దాని ఫలితంగానే ఢిల్లీలో ఈ పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు. ఇది పూర్తిగా బాధ్యతారహిత ప్రకటనగానే చూడాలి. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అత్యంత సున్నితమైన అంశాలను కూడా ఇలా వాడుకోవడం దారుణం. ఢిల్లీ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా శాశ్వత ప్రాతిపదికన సమగ్ర చర్యలు చేపట్టాలి. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలి. కాలుష్య నియంత్రణ చట్టాలను కఠినంగా అమలు చేయాలి. లేని పక్షంలో దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య రాజధానిగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. ఇకపోతే కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి విడుదల చేసిన నివేదిక ప్రకారం కాలుష్య కారక సూక్ష్మ కణాల స్థాయి పిఎం 2.5 గడిచిన ఐదేళ్ల కాలంలోనే అత్యధికంగా నమోదైంది. దీపావళి తరువాత 24 గంటల్లో సగటు పిఎం2.5 సాంద్రత ఒక క్యూబిక్ మీటర్‌కు 488 మైక్రో గ్రాములకు చేరింది. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన భద్రతా పరిమితికి దాదాపు 60 రెట్లు అధికం కావడం గమనార్హం. దీంతో ఢిల్లీ నగరమంతా ఒక రకమైన భయానక వాతావరణం నెలకొంది. విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. అనేక ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు మూతపడగా అత్యవసర మైన పనులుంటేనే ఇళ్ల నుండి బయటకు రావాలని ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించడంతో పరిస్థితి తీవ్రత ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అనివార్య పరిస్థితుల్లో జాతీయ రాజధాని పరిధిలోని ఢిల్లీ నగరమంతా గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ నిబంధనలను అమలులోకి తీసుకువచ్చి సెంట్రల్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ రంగంలోకి దింపాల్సి వచ్చింది. అదే సమయంలో పెద్ద సంఖ్యలో ఢిల్లీ ప్రజానీకం శ్వాసకోస సమస్యలతో ఆసుపత్రుల ముందు బారులు తీరుతున్నారు. వీరిలో వృద్ధులు, పసిపిల్లలు ఎక్కువగా ఉన్నారంటూ వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. సిపిసిబి తాజాగా చేసిన విశ్లేషణ ప్రకారం దీపావళి తరువాత సగటు పిఎం2.5 స్థాయి ప్రతి ఏడాది పెరుగుతూనే ఉంది. అయితే, గత ఐదేళ్ళ కాలంలో ఈ స్థాయిలో పెరుగుదల లేదు. రాజకీయాలను పక్కన ప ఎట్టి సమస్యలను అధిగమించే ప్రయత్నాలు ఇప్పటికైనా చేయాలి. దేశ రాజధాని కాలుష్యం నుంచి బయటపడేలా చేయాలి. రాజకీయాలకు ఇక కాలం చెల్లిందని పాలకులు, ప్రతిపక్షాలు గుర్తించి ఉమ్మడిగా కాలుష్య నివారణకు పాటుపడాలి.

## శాంతి, శ్రేయస్సుకై కలిసి పనిచేయాలి



మొదటిపేజీ తరువాయి..

సముద్ర సహకార సంవత్సరంగా మోదీ ప్రకటించారు. ఆసియాన్ సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు అతిథ్య మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంను మోదీ అభినందించారు. ఈ ఏడాది సమ్మిట్ థీమ్ అయిన సమ్మిళితత్వం, స్థిరత్వం ఇరుభాగస్వామ్యాల ఉమ్మడి ప్రయత్నాల్లో స్పష్టంగా ప్రతిబింబిస్తుందన్నారు. విద్య, పర్యటకం, సైన్స్, టెక్నాలజీ, ఆరోగ్యం, గ్రీన్ ఎనర్జీ, సైబర్ భద్రతలో ద్వైపాక్షిక సహకారాన్ని బలంగా ప్రోత్సహిస్తున్నట్లు మోదీ చెప్పారు. ఆసియా అంతటా శాంతి, శ్రేయస్సు కోసం భారత్, ఆసియాన్ మధ్య సహకారం ముఖ్యమని ప్రధాని నొక్కి చెప్పారు. భారత్ యాక్ట్ ఈస్ట్ పాలసీకి ఆసియాన్ ప్రధాన మూలస్తంభమని ప్రధాని వ్యాఖ్యానించారు. 'భారత్, ఆసియాన్ కలిసి ప్రపంచ జనాభాలో నాలుగోవంతుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. మేం కేవలం భౌగోళికంగా మాత్రమే కాకుండా లోతైన చారిత్రక సంబంధాలు,ఉమ్మడి విలువలను పంచుకుంటాం. మేం గ్లోబల్ సౌత్‌లో భాగస్వాములం. మేం కేవలం వాణిజ్య భాగస్వాములమే కాదు. సాంస్కృతిక భాగస్వాములం కూడా. భారత యాక్ట్ ఈస్ట్ పాలసీకి ఆసియాన్ ప్రధాన స్తంభం. భారత్ ఎల్లప్పుడూ ఆసియాన్ కేంద్రీకరణకు, ఇండో-పసిఫిక్‌పై ఆసియాన్ దృక్పథానికి మద్దతు ఇస్తుంది. అనిశ్చితి యుగంలో కూడా భారత్, ఆసియాన్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం నిరంతరం పెరుగుతోంది. మా బలమైన భాగస్వామ్యం ప్రపంచ స్థిరత్వం, అభివృద్ధికి ఆధారంగా మారుతుంది' అని ప్రధాని మోదీ తెలిపారు.ప్రతి విపత్తులోనూ ఆసియాన్ భాగస్వామ్యులకు భారత్ ఎల్లప్పుడూ అండగా నిలిచిందని ప్రధాని మోదీ అన్నారు. విపత్తు, సముద్ర భద్రత, నీలి ఆర్థిక వ్యవస్థలో ఇరు భాగస్వామ్యల మధ్య సహకారం వేగంగా పెరుగుతోందన్నారు. 2026ను ఆసియాన్-భారత్ సముద్ర సహకార సంవత్సరంగా మోదీ ప్రకటించారు. శాంతియుత, స్థిరమైన,సంపన్నమైన ఇండో-పసిఫిక్ ప్రాంత అభివృద్ధికి భారత్ కట్టుబడి ఉందని ప్రధాని పునరుద్ఘాటించారు. '21వ శతాబ్దం మన శతాబ్దం. ఇది భారత్-ఆసియాన్ శతాబ్దం. ఆసియాన్ కమ్యూనిటీ విజన్ 2045, వికసిత్ భారత్ 2047 లక్ష్యం మొత్తం మానవాళికి ఉజ్వల భవిష్యత్తును నిర్మిస్తుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నాను. ఆ దిశగా మీ అందరితో భారత్ చేతులు కలిపి పనిచేసేందుకు కట్టుబడి ఉంది' అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆసియాన్‌లో కొత్తగా చేరిన ఈస్ట్ తైమూర్‌కు ప్రధాని మోదీ స్వాగతం పలికారు. భారత్‌కు సమన్వయకర్తగా పనిచేస్తున్నందుకు ఫిలిప్పీన్స్‌ను ప్రశంసించారు. థాయిలాండ్ మహారాణి సిరికిట్ మృతికి ప్రధాని సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారమే ప్రారంభమైన ఆసియాన్ సదస్సు 28 వరకు జరగనుంది. ఈ ఆసియాన్‌లో మలేసియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం, మయన్మార్ వంటి 10 దేశాలు సభ్యదేశాలుగా ఉన్నాయి. గత కొన్నేళ్లుగా భారత్- ఆసియాన్‌ల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు గణనీయంగా పెరిగాయి. వాణిజ్యం, పెట్టుబడి రంగాలతో పాటు భద్రత, రక్షణల్లో సహకారంపై దృష్టి సారించాయి.

## బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా'



మొదటిపేజీ తరువాయి..

నమోదవుతాయని అధికారులు అంచనా వేశారు. ఈ నేపథ్యంలో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఎల్లుండి కూడా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, కొమురంభీం, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదయ్యే సూచనలున్నాయని తెలిపింది. తుపాను తీవ్రత దృష్ట్యా రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ, జిల్లా యంత్రాంగాలు పూర్తి సన్నద్ధతతో ఉండాలని సూచనలు జారీ చేశారు.

ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, అనవసర ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని అధికారులు కోరారు. కోతకు సిద్ధంగా ఉన్న పంటలను కాపాడుకోవడానికి రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ సూచించింది. మత్స్యకారులు రెండు రోజుల పాటు వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. మొంథా తుపాను కదలికలను నిరంతరం గమనిస్తున్నామని, ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని అందిస్తామని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది.

ఆంధ్రప్రదేశ్ పై అత్యధికంగా ఉంటుందని వాతావరణ సంస్థలు హెచ్చరిస్తున్నాయి. దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉండడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యగా, విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పలు జిల్లాల్లోని పాఠశాలలకు సెలవులు ప్రకటించింది. తుఫాను తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం వివిధ జిల్లాల్లో



పాఠశాలలకు సెలవులు ప్రకటించింది. ఆయా జిల్లాల్లో వర్షపాతాన్ని బట్టి సెలవుల సంఖ్యను నిర్ణయించారు.తుపాను గమనాన్ని బట్టి, పరిస్థితులను సమీక్షించి అవసరమైతే సెలవులను పొడిగించే అవకాశం ఉందని అధికారులు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం సహాయక చర్యలకు సిద్ధమైంది. ప్రభావిత ప్రాంతాల్లో ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను మోహరించారు. పునరావాస కేంద్రాలు, విద్యుత్ బ్యాకప్, వైద్య సదుపాయాలను సిద్ధం చేశారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో 24/7 కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనవసరంగా బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు.


ఈ నేపథ్యంలో భారత సైన్యం అప్రమత్తమైంది. తీరప్రాంత రాష్ట్రాల్లో సహాయక చర్యల కోసం తమ బృందాలను సిద్ధం చేసింది. మొంథా తుఫాన్ సహాయక చర్యలు, పునరావాస కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడం కోసం సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సహాయక బృందాలు నిరంతరం అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ నెల 30 వరకు ప్రభుత్వ అధికారులకు సెలవులను రద్దు చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. తుఫాన్ ప్రభావిత మండలాల్లో యుద్ధ ప్రాతిపదికన కంట్రోల్ రూమ్స్‌ను ఏర్పాటు చేశారు. ప్రజలు ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే లేదా సహాయం అవసరమైతే వెంటనే ఈ కంట్రోల్ రూమ్స్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు.ఏపీలోని పలు జిల్లాలకు తుఫాన్ ముప్పు ఉండటంతో సీఎం చంద్రబాబు ఆదేశాలతో అధికారులు అప్రమత్తమై, ముందస్తు చర్యలను ప్రారంభించారు.

ఈ చర్యల్లో భాగంగా, ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన ఉప్పాడ బీచ్ రోడ్డును అధికారులు మూసివేశారు. ప్రజలు, పర్యాటకులు బీచ్ వైపు రాకుండా ఆంక్షలు విధించారు. మరో రెండు, మూడు రోజుల వరకు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని తీర ప్రాంత ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు.

తుపాను హెచ్చరికల నేపథ్యంలో భారత సైన్యం జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ, భారత వాతావరణ శాఖ, తీరప్రాంత రాష్ట్ర ప్రభుత్వాలతో నిరంతరం సమన్వయం చేసుకుంటోంది. ఇప్పటికే ప్రభావితమయ్యే అవకాశం ఉన్న రాష్ట్రాలకు విపత్తు సహాయక బృందాలను తరలించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు 10 యాక్టివ్, 7 రిజర్వ్ బృందాలను కేటాయించింది. కర్ణాటక, కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, లక్షద్వీప్ దీవులకు కూడా ఆర్మీ బృందాలు చేరుకున్నాయి. ఆర్మీ కంట్రోల్ రూమ్‌ల ద్వారా 24 గంటలూ పరిస్థితిని సమీక్షిస్తున్నామని, 'మొంథా' తుపాను వల్ల ఎలాంటి విపత్కర పరిస్థితులు తలెత్తినా ప్రజలకు అవసరమైన మానవతా సహాయం, సహాయక చర్యలు అందించడానికి పూర్తి సన్నద్ధతతో ఉన్నామని ఆర్మీ అధికారి ఒకరు ఆదివారం స్పష్టం చేశారు.

## ఆదిలాబాద్ జిల్లా ప్రజలను హడలెత్తిస్తున్న పులులు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పులుల సంచారం భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. ఇటీవల బోథ్ మండలంలో గత రెండు నెలలుగా పులి సంచరిస్తూ పశువులపై దాడి చేస్తోంది. తాజాగా గాదిగూడ మండలంలోనీ కడోడి గ్రామ సమీపంలోని లొద్దిలో నాలుగు లెగదూడలపై పులి దాడి చేసింది. ఇందులో మూడు చనిపోగా, ఒక లేగదూడ కోన ఊపిరితో కొట్టుమిట్టాడుతోంది. స్థానికులు గమనించి గ్రామస్తులకు సమాచారం చేయడంతో అక్కడికి చేరుకుని అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న అటవీ శాఖ అధికారులు పులి పాదముద్రలను సేకరించి పులి దాడిలో హతమైన లేగ దూడలను కోన ఊపిరితో ఉన్న లేగ దూడను పరిశీలించారు.కొండసరిహద్దు వద్ద గల లొద్దిలో పులి దాడి చేయడంతో తెలంగాణ అటవీ శాఖ పరిధి ముగించుకొని అవతలి వైపు మహారాష్ట్ర సరిహద్దు జీవిత తాలూకా పరిధిలో ఉందని, అక్కడి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో మహారాష్ట్రలోని జీవిత తాలూకా అటవీశాఖ అధికారులు తెలంగాణ ఉట్నూర్ రేంజ్ అధికారులు సమన్వయంతో కలిసి పరిస్థితిని సమీప గ్రామాల ప్రజలకు అవగాహన కల్పిస్తూ పులి సంచారం నేపథ్యంలో గ్రామస్తులు రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. పులి తెలంగాణ వైపు లేదా మళ్లీ తిరిగి మహారాష్ట్ర వైపు వెళ్లే అవకాశం ఉందని కనుక సరిహద్దు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ, ఎవరికైన పులి



కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. పులి సంచారం వాస్తవమేనని అక్కడ నాలుగు దూడలపై దాడి చేసి దాడి చేససిందన్నారు. కానీ ఆ ఆటవి పరిధి తెలంగాణ సరిహద్దు దాటి మహారాష్ట్ర అటవీ ప్రాంతం పరిధిలోకి వస్తుందన్నారు. మహారాష్ట్ర జీవిత తాలూకా ఫారెస్ట్ రేంజ్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఇరువురి సమన్వయంతో కలిసి పులి అడుగుజాడలను కనిపెడుతూ సమాచారం సేకరించడం జరుగుతుందన్నారు. పులి ఏ క్షణమైనా మహారాష్ట్ర వైపు లేదా తెలంగాణ వైపు వచ్చే అవకాశం ఉందని, సరిహద్దు గ్రామాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

## డాక్టర్ల ఉత్పత్తిలోనూ తెలంగాణ నెంబర్ వన్

మొదటిపేజీ తరువాయి..

నిజంగా అమ్మాయిలు మాట్లాడుతుంటే వారి తల్లిదండ్రుల కళ్లల్లో నీళ్లు తిరుగుతున్నాయి. పిల్లలు ప్రయోజకులైనప్పుడు తల్లిదండ్రులు చాలా సంతోషిస్తారు. అంతకుమించిన ఆనందం తల్లిదండ్రులకు ఉండదు. దానిలో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పాత్ర ఉన్నందుకు మేము ఎంతో సంతోష పడుతున్నాం' అని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు.'ఒక జహీరాబాద్ నుంచి 16 మంది ఎంబీబీఎస్ సీట్లు సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, సైంటిస్టులు అవుతున్నారు. తెలంగాణ అనేది ధాన్యం ఉత్పత్తిలోనే నెంబర్ వన్ కాదు డాక్టర్ల ఉత్పత్తిలో కూడా నెంబర్ వన్' అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. ఆ ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. 100 గురుకులాలు మైనార్టీలకు కేసీఆర్ ఏర్పాటు చేశారని గుర్తుచేశారు.'ఎప్పుడూ ఏ తల్లి తండ్రి అయిన ఆడపిల్లను చదివించడానికి కులమతాలని చూడరు. మంచి వసతులు కల్పిస్తే చదివిస్తారని కేసీఆర్ అన్నారు. అన్నట్టుగా 24 మైనార్టీ గురుకుల పాఠశాలలను కేసీఆర్ నిర్మించారు. వాటిలో 100 మైనార్టీ గురుకులాలను ఆడబిడ్డల కోసం నిర్మించారు. రైతు కుమార్తె, జర్నలిస్టు కుమార్తె, ఆటో డ్రైవర్ కుమార్తె ఎంబీబీఎస్ సీట్లు సాధించి ఈరోజు గర్వంగా నిల్చున్నారు' అని మాజీ మంత్రి కేటీఆర్ గర్వంతో ప్రకటించారు.'ఎంబీబీఎస్ సీటు చదివించిన మీ అందరితో నా విన్నపం. ఒక దీపంతో మరో దీపాన్ని వెలిగించాలి. మీరు ఇంకా పేద విద్యార్థులకు సహాయం చేయండి. వారు కూడా ఉన్నత స్థాయికి వచ్చేలా కృషి చేయాలి' అని మాజీ మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. 'కేసీఆర్ ప్రభుత్వం, మీ తల్లిదండ్రులే ఈ స్థాయికి తెచ్చింది. హరీష్ రావు నేతృత్వంలో కేసీఆర్ గనాయకత్వంలో నాలుగు మెడికల్ కాలేజ్‌లను.. 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలుగా పెంచారు.

## రష్యా 'బురవెస్ట్నిక్' విజయవంతం

మొదటిపేజీ తరువాయి..

క్రూయిజ్ క్షిపణిని రష్యా విజయవంతంగా పరీక్షించినట్లు ఆదివారం వెల్లడించారు. ప్రపంచంలోని ఏ రక్షణ వ్యవస్థనైనా ఛేదించగల ఈ అస్త్రం త్వరలో సైనిక మోహరింపునకు సిద్ధమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ క్షిపణి పరీక్ష, గత వారం నిర్వహించిన అణు



విన్యాసాలు.. అమెరికా సహా పాశ్చాత్య దేశాలకు రష్యా పంపుతున్న బలమైన సంకేతంగా అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. రాయిటర్స్ కథనం ప్రకారం, అక్టోబర్ 21న ఈ క్షిపణిని పరీక్షించారు. సైనిక దుస్తుల్లో ఉన్న పుతిన్.. ఉక్రెయిన్ యుద్ధాన్ని పర్యవేక్షిస్తున్న జనరల్స్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రష్యా సైనిక దళాల చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్ వాలెరీ గెరాసిమోవ్ మాట్లాడుతూ.. ఈ క్షిపణి పరీక్ష సమయంలో అణుశక్తితో ఏకధాటిగా 15 గంటల పాటు గాల్లో ప్రయాణించిందని, మొత్తం 14,000 కిలోమీటర్ల దూరాన్ని చేరుకుందని పుతిన్‌కు వివరించారు. ఈ క్షిపణికి దాదాపు అపరిమితమైన పరిధి ఉందని, దాని ప్రయాణ మార్గాన్ని అంచనా వేయడం అసాధ్యమని ఆయన తెలిపారు. నాటో దేశాలు '%ూాజ-శ%-9 స్కైఫాల్' అని పిలుస్తున్న ఈ బురవెస్ట్నిక్ క్షిపణి గురించి పుతిన్ మాట్లాడుతూ, "ఇది ప్రపంచంలో మరెవరి దగ్గరా లేని ఒక ప్రత్యేకమైన ఆయుధం. ఒకప్పుడు ఇలాంటి క్షిపణి తయారీ అసాధ్యమని మా నిపుణులే చెప్పారు. కానీ ఇప్పుడు కీలకమైన పరీక్షలు పూర్తయ్యాయి" అని అన్నారు. ఈ ఆయుధాన్ని మోహరించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని ఆయన జనరల్ గెరాసిమోవ్‌ను ఆదేశించారు. 2001లో యాంటీ-బాలిస్టిక్ మిస్సైల్ ఒప్పందం నుంచి అమెరికా ఏకపక్షంగా వైదొలగడం, నాటో కూటమిని విస్తరించడం వంటి చర్యలకు ప్రతిస్పందనగా 2018లోనే పుతిన్ ఈ క్షిపణి గురించి తొలిసారి ప్రకటించారు. ఉక్రెయిన్‌కు అమెరికా అత్యాధునిక ఆయుధాలు, నిఘా సమాచారం అందిస్తున్న నేపథ్యంలో, రష్యాపై దాడి చేస్తే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని హెచ్చరించేందుకే ఈ పరీక్షను సరైన సమయంలో నిర్వహించినట్లు స్పష్టమవుతోంది.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై సీఎం నజర్!

మొదటిపేజీ తరువాయి..

దిగుతున్నారు. ఈ నియోజకవర్గం పరిధిలోని యూస్‌ఫగూడ పోలీసగ్రౌండ్స్‌లో ఈ నెల 28న తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్, 24 కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డికి అభినందన సభ జరగనుంది. ఆయనతో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావునూ సన్మానించనున్నారు. ఆ సభలో.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించనున్నట్లు సమాచారం. అలాగే ఈ నెల 30, 31 తేదీల్లోను మళ్లీ నవంబర్ 4, 5 తేదీల్లోనూ ఆయన రోడ్‌షోలు నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. వీటికి మధ్యలో బిహార్ ఎన్నికల ప్రచారానికీ ఆయన వెళ్లనున్నట్లు చెబుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వ 22 నెలల పాలనకు ఈ ఉప ఎన్నిక కొలమానంగా మారడం, ఇక్కడ గెలిస్తే దాని ప్రభావం జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా పడే అవకాశమున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు.

## నేడు మద్యం దుకాణాలకు లాటరీ

మొదటిపేజీ తరువాయి..

దుకాణాల లాటరీ కోసం పూర్తి ఏర్పాట్లు చేసింది. రాష్ట్రంలో 2,620 మద్యం షాపులకు 95,137 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా శంషాబాద్‌లో 100 మద్యం షాపులకు 8,536 దరఖాస్తులు, సరూర్‌నగర్‌లో 134 మద్యం షాపులకు 7,845 దరఖాస్తులు వచ్చాయి. మేడ్చల్‌లో 114 మద్యం షాపులకు 6,063 దరఖాస్తులు మల్కాజిగిరిలో 88 మద్యం షాపులకు 5,168 దరఖాస్తులు వచ్చాయి. అత్యల్పంగా కుమురంభీంలో 32 మద్యం షాపులకు 680 దరఖాస్తులు వచ్చాయి. అదిలాబాద్‌లో 40 మద్యం షాపులకు 771 దరఖాస్తులు, కోమురమ్ భీం అసిఫాబాద్‌లో 32 షాపులకు 680, మంచిర్యాలలో 73 షాపులకు 1712, దరఖాస్తులు వచ్చాయి

# దేవుడు లేనిదే జీవుడు లేడు

- మాధవ సేవగా సర్వ ప్రాణి సేవ చేద్దాం
- జీయర్ స్వామీజీ వెల్లడి ఘన స్వాగతం
- శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి కరకల ములచే
- ఖానాపూర్‌లో శ్రీ గోదా శ్రీకృష్ణ ఆలయ ప్రతిష్ట
- జై శ్రీమన్నారాయణనామ స్మరణతో మారుమోగిన ప్రాంగణం



**ఖానాపూర్ అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి) :** సృష్టికర్త దేవుడు లేనిదే జీవుడు లేడని మాధవ సేవగా సర్వప్రాణి సేవ చేసి తరించాలని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి అన్నారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్‌లో గల శ్రీ గోదా శ్రీకృష్ణ దేవాలయ ప్రతిష్ట కార్యక్రమానికి ఆదివారం విచ్చేశారు ఈ సందర్భంగా స్వామివారిని స్థానిక ఎన్టీ ఆర్ చౌక్ నుండి ఆలయ ప్రాంగణం వరకు ఖానాపూర్ నిర్మల్ మామడ పోన్కల్ వికాస తరంగిణి భక్తులు ఘనంగా మేళ తాళాలతో శ్రీమన్నారాయణ నామస్మరణతో స్వాగతించారు అనంతరం ఆలయ ప్రాంగణంలో జరిగిన హోమాలను సందర్శించి స్వామివారి కర కమలములచే గోదా శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్టను చేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంట్లో దీపం పెట్టి పూజలు నిర్వహిస్తే ఆ కుటుంబంలో దీప కాంతి వలె శాంతి సౌభాగ్యాలు కలిగినట్లే దేవాలయాలు నిర్మించి అందులో వాళ్లకు ఇష్టమైన ఆయా దేవత విగ్రహాలను దీపారాధన చేసి పూజిస్తే ఆ గ్రామాలకు పట్టణాలకు ప్రజల శాంతి సౌభాగ్యాలకు ఆ దేవాలయం నిలయంగా మారుతుందని సూచించారు మనిషికున్న చెడు అహం బావా మార్గాలన మలిచే శక్తి దైవభక్తి ఆధ్యాత్మిక చింతనకే ఉందని తెలిపారు ఆలయాలు నిర్మించడం సంతోషకరమని వద్దిపర్తి వెంకటరమణ సంకల్పాన్ని రూప రెడ్డి అనిత రెడ్డి రూపంలో ఆలయ నిర్మాణ సహకారాలు అందించి సఫలం చేశారని చిన్న జీయర్ స్వామి అన్నారు దినచర్యలో గాలి నీరు అగ్ని శ్వాస నిలుపుకోవడానికి ఎంత అవసరమో ఆ శ్వాసలో భగవత్ ఆరాధన ఎంత ఉంటే అంత ఆనందం తృప్తి జీవితానికి మిగిలిన మిగులుతుంది అన్న జ్ఞానాన్ని మనిషి తెలుసుకోవాలన్నారు. ఎంత సంపాదించినా ఎంత చేసినా చివరికి మిగిలేది మంచి జ్ఞాపకాలేనని అన్నారు శ్రీ గోదా శ్రీకృష్ణ ఆలయంలొ సంవత్సరాంతం నిత్య పూజ జరపాలని ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని పునీతులు కావాలన్నారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ప్రాంత ప్రముఖులు పైడిపల్లి రవీందర్రావు కల్వకుంట్ల నారాయణ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం హిందూ ఉత్సవ సమితి వ్యవస్థాపకులు అల్లాడి వెంకటేశ్వర్లు అధ్యక్షులు మంత్రరాజ్యం సురేష్ కొత్తపల్లి సురేష్ కుమార్ గంగారావు బిసి రాజన్న డాక్టర్ రాము మంత్రరాజ్యం దేవేందర్ వేలాదిమంది చిన్న జీయర్ స్వామి భక్తులు తో పాటు వేద పండితులు వికాస్ అత్తారింటికి సభ్యులు డాక్టర్ దాస్యం విజయ్ కుమార్ కొందుకూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కల నెరవేర్చిన చిన్న జీయర్ స్వామి

- సొంత ఇంటి స్థలంలో శ్రీ గోదా శ్రీకృష్ణ ఆలయ నిర్మాణంతో
- జన్మ ధన్యం వద్దిపర్తి వెంకటరమణాచార్య





**ఖానాపూర్ అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి) :** గత దశాబ్దాలుగా శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి కరకమలములచే శ్రీ గోదా శ్రీకృష్ణ ఆలయాన్ని ప్రతిష్టించాలన్న కల ఆయన ఆశీస్సులతో నెరవేరి తన జన్మ ధన్యమైందని ఖానాపూర్ నివాసులు వికాస తరంగణి సభ్యులు అక్కకొండా లక్ష్మీనరసింహస్వామి అనువంశిక అర్చకులు వద్దిపర్తి వెంకటరమణాచారి అన్నారు ఆదివారం చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో తన సొంత ఇంటిలో గల శ్రీ వాణి విద్యానికేతన్ పాఠశాలను మూసివేసిన అనంతరం ఎలాగైనా ఈ ప్రాంగణం దేవాలయ ప్రాంగణం కావాలని కోరుకున్న నన్నారు దీనికి మొదటి నుంచి చిన్న జీయర్ స్వామి వెన్నంటి ఉంటూ ఆయన పర్యవేక్షణలో నిర్మించిన ఇప్పటి జగిత్యాల జిల్లా మల్లాపూర్ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానంలో అర్చకులుగా చాలా కాలం పని చేసి ధనుర్మాస వ్రతంలో వెంకటేశ్వర శరణాగతి దీక్షలు స్వామివారి ఆదేశాలతో తీసుకొని ప్రతిరోజు ఉదయం సాయంకాలం విష్ణు సహస్రనామ పఠనం చేస్తూ అంచలంచెలుగా వికాస తరంగిణి నడిపమన్నారు ఆలయ నిర్మించేందుకు ఆర్థిక సహకారాలను కీర్తిశేషులు కడెం నారాయణరెడ్డి సంతతి అయిన రూపా రెడ్డి అనిత రెడ్డి గార్ల సహకారంతో నిర్మించిన ఆలయానికి స్వామి రావాలి ఆలయ కల నెరవేరాలి అన్న సంకల్పబలం నేడు తీరిందని ఆనందం వ్యక్తం చేశారు నేటి రోజు నుంచి 41 రోజుల వరకు స్వామివారిచే ప్రతిష్ట కాబడిన ఈ ఆలయంలో ప్రతిరోజు సాయంత్రం ఏడు గంటలకు విష్ణు సహస్రనామ పారాయణము ఉంటుందని దీనికి భక్తులంతా పాల్గొని గోదా రంగనాథుల కృష్ణుల కృపకు పాత్రులు కావాలని కోరారు.

# పత్తి రైతుకు కష్టకాలం.....

- తేమ శాతాన్ని పరిగణలోకి తీసుకో కుండా కొనుగోలు చేయాలి
- రైతు స్వరాజ్య వేదిక జిల్లా అ ధ్యక్షుడు సంగెపు బొర్రన్న





**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 26, (ప్రజాజ్యోతి) :** అధిక వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని రైతు కష్ట కాలంలో దృష్టిలో పెట్టుకొ ని తేమ శాతాన్ని పరిగణలోకి తీసుకోకుండా పత్తి కొనుగోలు చేయాలని రైతు స్వరాజ్య వేది క జిల్లా అధ్యక్షుడు సంగెపు బొ రన్న డిమాండ్ చేశారు. ఆది వారం ఇంద్రవెల్లి మండలం లో ని గౌరపూర్ గ్రామంలో సాగు చేస్తున్న పత్తి రైతుల దీనస్థితి, వర్షంతో దెబ్బ తింటున్న పంట లు, రాలుతున్న పూత, కుళ్ళి పోతున్న కాయలు వల్ల, పంట దిగుబడి పూర్తి గా తగ్గే అవకా శాలు ఉండడం, రైతులు ఆం దోళన చెందుతున్న దృశ్యాలు కోకొల్లాలుగా కనిపిస్తుందని రై తు స్వరాజ్య వేదిక జిల్లా అధ్య క్షుడు సంగెపు బొర్రన్న పేర్కొ న్నారు. గత కొన్ని రోజులగా ఎ డతెరిపి లేకుండా పడిన వాన లు పత్తి రైతులను నిండా ముం చుతున్న సందర్బం కనిపిస్తుం దని అన్నారు. దసరా పండుగ కి ముందు తొలివిడుత పత్తి పంట చేతికందే వేళ చేనులలో ఆకు పచ్చదనంతో కనిపిస్తున్న పూత రాలిపోతుండగా కాయ లేమొ రాలేపోతున్న పరిస్థితి ఉందని అన్నారు. గత ఆగస్టు, సెప్టెంబర్ నెలలో కురిసిన వ ర్షాలకి పత్తి పంట దెబ్బతినడంతో పాటు దిగుబడుల పై ప్రభా వం చూపుతుందని, రైతులు ఆందోళన చెందుతున్నారని, ఇప్పటికే నాలుగైదు సార్లు పు రుగుల మందు పిచికారీ చేసి న, మరొక పక్క యూరియా కొ రత కారణంగా రైతులకు దొర కలేని పరిస్థితి, ఉండేనని, అం తే కాకుండా ప్రస్తుతానికి ఒక ఎ క రాకి దాదాపుగా 20 వేల రూ పాయల నుండి 25 వేల రూపాయల వరకు పెట్టుబడులు అయ్యాయని. పురుగు,దోమ, తెగుళ్ళకి మందులు అధికంగా స్ప్రే కూడా చేశారని అన్నారు. ప్రస్తుతానికి ఒక ఎకరాకి 4 లే దా 5 క్వింటాల్లా వరకు పంట దిగుబడి వచ్చే పరిస్థితి కని పించడం లేదని రైతుల ద్వారా తీసుకున్న సమాచారం. ఆది లాబాద్ జిల్లాలో నల్లరేగడి భూ ములుండడం ద్వారా మొదటి సారి తీసిన పత్తికి తేమ శాతం అధికంగా ఉండడంతో, సీసీఐ అధికారులు రైతులు తీసు కొ చ్చిన పత్తని తేమ పేరిట నిబం ధనలను పరిగణలోకి తీసుకో కుండా కొనుగోలు చేపోయట్టా లని ఆయన అన్నారు.మరొక పక్క కేంద్ర ప్రభుత్వం తీసుకో చ్చిన కపాస్ – కిసాన్ యాప్ ని తీసుకొని రావడంతో రైతు లకి అవగాహనా లేకపోవడం, మారుమూల గ్రామీణ ప్రాంతం లో ఉన్నటువంటి రైతులకి స్మా ర్ట్ మొబైల్ లేకపోవడం, సిగ్న ల్స్ లేకపోవడం, వయస్సు పై బడినవారు, అనారోగ్యం పాలై న వారి పరిస్థితి ఎలా ఉంటుం దో వ్యవసాయ శాఖ వారి ఆ ధ్వర్యంలో గ్రామ గ్రామాన అవ గాహనా సదస్సులు నిర్వహిం చడ లేదని ఆయన అన్నారు. స్లాట్ బుకింగ్ చేసుకున్న తరు వాత ఒక వారం రోజులే ఉండ డంతో రైతుల పరిస్థితి అగమ్య గొచరంగా కనిపిస్తుందని అయ న అన్నారు. ఇందులో రైతులు దేవరావు,సంజీవ్, సంతోష్, భీంరావు, సుంగేష్, సైన్ రావ్, రాజు తదితరులు పాల్గొన్నా రు.

# రవీంద్రనగర్ నుండి బూరెపల్లి,వరకు బస్సు సౌకర్యం కల్పించండి..

## రౌతు రామన్న, గ్రామస్తులు..





**చింతలమానేపల్లి అక్టోబర్ 26, (ప్రజాజ్యోతి) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని బాబాపూర్ రౌతు రామన్న, లంబాడి హెటీ గ్రామస్తులు మాట్లాడుతూ రవీంద్ర నగర్ నుండి బూరెపల్లి వరకు గత సంవత్సరాలనుండి బస్సు సౌకర్యం అధికారులు కల్పించారు.గత నెలనుండి బస్సును బందు చేయడం వల్ల నానా ఇబ్బందులు పడుతున్నామని, బాబాపూర్, నందికొడ్, లంబాడి హెటీ, గువ్వగూడెం, జాజుల గూడెం, కార్ రెబ్బేన, రెన్వెళ్ళి, బూరెపల్లి ప్రజలు తెలిపారు. బస్సు సౌకర్యం ఉన్న కానీ ఇట్టి బస్సు ను గంగాపూర్, కోర్సిని మార్చినారు. అందువల్ల నిత్యావసర వస్తువులు, విద్యార్థులు పాఠశాలలకు, కాలేజికి వెళ్లాలన్న, ప్రయాణించాలన్న ఇబ్బందులు తప్పడం లేదని. ఆటోలు అధిక చార్జీల భారం అవుతుందని, మాకు గత సంవత్సరము బస్సు సౌకర్యం లేనందున సమస్యను, అధికారులకు విన్నవించగాసానుకూలంగా స్పందించి మాకు డిపో మేనేజర్ మాకు గత సంవత్సరము కల్పించారాని, ఇప్పుడు అదే బస్సును రూట్ మార్చినందున పలు గ్రామాల ప్రజలకు ఇబ్బందులు పడుతున్నమని రవీంద్రనగర్ నుండి బూరెపల్లి కి బస్సు సౌకర్యం కల్పించాలని వేడుకొంటున్నాము సంబంధిత అధికారులు స్పందించి మాకు బస్సు సౌకర్యం కల్పించి ఆదు కోవాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు.ఇట్టి విషయం పై చింతల మానేపల్లి మండలం, ప్రజాజ్యోతి రిపోర్టర్, కుమ్మరి లింగయ్య, కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాబస్ డిపో మేనేజర్ ను చరవాణి ద్వారా వివరణ కోరగా గతంలో రవీంద్ర నగర్ నుండి బూరెపల్లి వరకు సౌకర్యం కల్పించామని,ఇప్పుడు కోర్సి ని నుండి గంగాపూర్ మార్చమని అన్నారు. సందర్భాన్ని బట్టి పరిశీలన చెసి 10గ్రామాల ప్రజల ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా ప్రయత్నం చేస్తామన్నారు.ఏది ఏమైనా ప్రజల కు రవీంద్ర నగర్ నుండి బూరెపల్లి వరకు బస్సు సౌకర్యం కల్పించి, ఇబ్బందులు తొలగించి ఆదుకోవాలని, పలు గ్రామాల ప్రజలు వేడుకొంటున్నారు..

# మహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి





**సారంగాపూర్ అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి) :** మండలని చించోలి గ్రామంలో మహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని, ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా విడిసి సభ్యులు ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు కాల్వ నరేష్, తక్కల రమణ రెడ్డి, రాంశంకర్ రెడ్డి, గంగారెడ్డి, సాహెబ్ రావ్, గంగాధర్, వెంకటేష్, జమాల్, మైస శేఖర్, కార్తీక్, ముత్యం, లక్ష్మణ్, గంగాధర్, లింగారెడ్డి, విడిసి సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ విజేతలకు బహుమతి అందజేసిన చేసిన ఎమ్మెల్యే





**సారంగాపూర్ అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి) :** సారంగాపూర్ మండలం జాం గ్రామంలో సారంగాపూర్ ప్రీమియర్ లీగ్ విజేతలను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి బహుమతి ప్రధానం చేశారు. మొదటి విజేత రాంసింగ్ తండా, రన్నరప్ గా స్వర్ణ, గ్రామ జట్లకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం సమీపంలో గల దుర్గా దేవి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చంద్రప్రకాష్ గౌడ్, తక్కల రమణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కరిపే విలాస్, మండల అధ్యక్షులు నరేష్, నాయకులు రాంశంకర్ రెడ్డి, గంగారెడ్డి, సాహెబ్ రావ్, మండల ఉపాధ్యక్షులు తిరుమల చారి, చెన్న రాజేశ్వర్, రాజలింగం, లింగారెడ్డి తో పాటు మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీలో చేరికలు



**మంచిర్యాల, 26, అక్టోబర్, (ప్రజాజ్యోతి) :** బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ సమక్షంలో ఆదివారం మంచిర్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం కాసిపేట మండలం నుంచి పలువురు యువకులు బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి వారు కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలనకు ఆకర్షితులై దేశ ప్రయోజనాల కోసం మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ పార్టీలో అనేక మంది చేరుతున్నారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన గెలిచేది బీజేపీ పార్టీ మాత్రమే అని అన్నారు.

# క్రమశిక్షణను పాటిస్తూ లాటరీ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయడానికి సహకరించాలి

**– జిల్లా ఆబ్కారీ, మధ్య నిషేధశాఖ అధికారి నందగోపాల్**



**మంచిర్యాల, 26, అక్టోబర్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లాలో ఏ- 4 దుకాణాల మద్యం షాపుల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఏ- 4 దుకాణాల ఎంపిక కోసం నేడు(27న) ఉదయం 11 గంటలకు జరిగే ప్రకటించబడిన లాటరీ వేదిక వద్ద క్రమశిక్షణను పాటిస్తూ లాటరీ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయడానికి సహకరించాలి జిల్లా ఆబ్కారీ, మధ్య నిషేధశాఖ అధికారి నందగోపాల్ కోరారు .అసౌకర్యాన్ని నివారించడానికి దరఖాస్తుదారులు ఉదయం 9 గంటలలోపు వేదికకు చేరుకోవాలని, దయచేసి "రిసిప్ట్ కం ఎంట్రీ పాస్" అసలు ప్రతి మరియు చెల్లుబాటు అయ్యే గుర్తింపు రుజువును వెంట తీసుకురావాలని అలాగే మొబైల్ ఫోన్‌లను హాల్‌లోకి అనుమతించరని తెలిపారు. ఎంపికైన దరఖాస్తుదారులు అదే నేడు గానీ/ మరుసటి రోజు గానీ షాప్ ఎక్సైజ్ పన్ను (ఆర్ఎస్ఇటి) మొదటి వాయిదాను చెల్లించాలని, డిపిఇఓ నుంచి షాప్ కేటాయింపుకు నిర్ధారణ లేఖను తీసుకోవాలని జిల్లా ఆబ్కారీ, మధ్య నిషేధశాఖ అధికారి నందగోపాల్ తెలిపారు.

# సింగరేణి రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షిక సమావేశం









**మంచిర్యాల, 26, అక్టోబర్, (ప్రజాజ్యోతి) :** సింగరేణి రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షిక సమావేశాన్ని ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించారు . సీఎంపిఫ్ ప్రాంతీయ కొత్తగూడెం కమిషనర్ –%।% వంశీధర్ , అసిస్టెంట్ కమిషనర్ పి.చిరంజీవి ఈ సమావేశానికి హాజరై ప్రసంగించారు.వారిద్దరూ ఇద్దరూ చాలా అంశాలపై హైలైట్ చేసి తెలిపారు . భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు పెన్షనర్లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ గురించి అవగాహన కల్పించడానికి , ప్రచారం చేయడానికి సీఎంపిఎఫ్ సంస్థ స్పెషల్ ప్రోగ్రాం ద్వారా కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు . సింగరేణ రిటైర్డ్ అధికారులతో ప్రాంతీయ కమిషనర్ , అసిస్టెంట్ కమిషనర్ సింగరేణి మేనేజ్‌మెంట్‌తో ఒప్పందం కుదుర్చుకుని కోల్ బెల్ట్ ప్రాంతాలలో, హైదరాబాద్‌లో కూడా శిబిరాలను కలిగి ఉండటానికి ఒక కార్యక్రమాన్ని రూపొందించారన్నారు . "డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్" లను క్రియేట్ చేసే విధానాన్ని సభ్యులకు వివరంగా వివరించారు. స్వీయ పెన్షన్ లేదా వితంతు పెన్షన్‌ను కొనసాగించడానికి వారు జీవన్ ప్రమాణ్ యాప్ లేదా ఉమాంగ్ యాప్‌ను ఉపయోగించి లైఫ్ సర్టిఫికేట్‌ను రూపొందించవచ్చని కూడా అన్నారు . డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు, సవరించిన రివైజెడ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీలు మరియు వితంతు పెన్షన్ క్లెయిమ్‌ల పరిష్కారంపై సమావేశం లో సభ్యులు లేవనెత్తిన సందేహాలకు రీజినల్ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ లు సమాధానం ఇచారు . పదవీ విరమణ చేసిన ఉద్యోగుల ఫిర్యాదులను ఎప్పుడైనా పరిష్కరిస్తామని ,ఫోన్ ద్వారా లేదా వ్యక్తిగతంగా వారిని సంప్రదించాలని సూచించారు. అధ్యక్షుడు పి వాసుదేవరావు అధ్యక్షతన జరిగిన ఈ వార్షిక జనరల్ బాడీ సమావేశం లో ప్రధాన కార్యదర్శి జెవి దత్తాత్రేయులు , ఇతర ఆఫీస్ బేరర్లు , దాదాపు 200 మంది మాజీ అధికారులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భాగా సమావేశానికి హాజరైన సభ్యులందరూ సంతోషం వ్యక్తం చేశారు. పలు విషయాలు ,సూచనలు చేసిన సీఎంపిఎఫ్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో పాల్గొనాలి

## సింగరేణి పెన్షన్ దారులకు బిఎంఎస్ నాయకుల విజ్ఞప్తి

**మంచిర్యాల, 26, అక్టోబర్, (ప్రజాజ్యోతి) :** డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో పాల్గొనాలని , సింగరేణి పెన్షన్ దారులకు సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బి.ఎం.ఎస్ ప్రధాన కార్యదర్శి ఎం రమాకాంత్, గౌరవ సలహాదారు పులి రాజిరెడ్డి లు కోరారు. ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో పెన్షన్ పొందుతున్న సింగరేణి మాజీ విశ్రాంత కార్మికులు లైవ్ సర్టిఫికెట్ సమర్పిస్తేనే పెన్షన్ పొందుతారని, దేశంలో దాదాపు నాలుగు కోట్ల 50 లక్షల కార్మికులు ఈ సర్టిఫికెట్లు సమర్పించవలసి ఉంటుందని, చదువు లేని కార్మికులు సరియైన సమయంలో సరైన పద్ధతిలో ఈ సర్టిఫికెట్‌ను సమర్పించని కారణంగా పెన్షన్ పొందలేకుండా పోతున్నారని కేంద్ర ప్రభుత్వ పరశీలనలో తేలినట్లు వారు తెలిపారు.

పెన్షన్ పొందుతున్న కార్మికులందరికీ ప్రతి నెల పెన్షన్ లభించడం కోసం కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా సుమారు 2000 కేంద్రాలను ఏర్పాటు చేసి స్పెషల్ డ్రైవ్ తీసుకుంటున్నదని, ఇందులో భాగంగా సింగరేణిలో కూడా నవంబర్ 3 నుంచి నవంబర్ 28 వరకు ఏరియా లవారీగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు . ఈ స్పెషల్ డ్రైవ్ సీఎంపిఎఫ్ ,గోదావరిఖని రీజినల్ కమిషనర్ హరిపచౌరి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందన్నారు. రామగుండం ఒకటవ డివిజన్లో నవంబరు 3, 4 తేదీల్లో, అలాగే రామగుండం రెండవ డివిజన్లో నవంబర్ 6, 7 తేదీల్లో, నవంబరు మూడవ డివిజన్లో నవంబర్ 10, 11 తేదీల్లో, హైదరాబాదు అలాగే శ్రీరాంపూర్ ఏరియాలలో నవంబర్ 12, 13 తేదీల్లో మందమరిలో నవంబర్ 17 ,18 తేదీల్లో బెల్లంపల్లిలో నవంబర్ 19, 20 తేదీల్లో, భూపాలపల్లి లో నవంబరు 24, 25 తేదీల్లో, పకీలపల్లిలో నవంబర్ 26 అలాగే గోదావరిఖని సీఎం పీఎఫ్ కార్యాలయంలో నవంబర్ 3 నుంచి అదే నెల 28 వరకు ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తారని వివరించారు.

పెన్షన్ తీసుకుంటున్న రిటైర్డ్ కార్మికులు ఈ తేదీలలో ఎక్కడైనా ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని, డిజిటల్ లైవ్ సర్టిఫికెట్ సెల్ ఫోన్ లో పొందడం ఎలా అనే విషయాలను కూడా తెలియపరుస్తారని, ముందు ముందు పెన్షన్ ఎవరు, ఎవరి సహాయం లేకుండా తనకు తానే డీఎల్సి తీసుకునే వీలుగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కార్యకర్తలకు కూడా పిలుపునిచ్చారు. ఈ లైవ్ సర్టిఫికెట్ పొందడానికి వారి పిపిఓ కాగితము, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, అలాగే మొబైల్ ను వెంట తెచ్చుకోవాలని తెలిపారు.

**మెడికల్ కార్డు రెన్యూవల్‌ను కూడా చేయాలి ......**

డిజిటల్ లైవ్ సర్టిఫికెట్‌తో పాటు ఈ కార్యక్రమంలో మెడికల్ కార్డు రెన్యూవల్ ఉంది కనుక దానిని కూడా రెన్యువల్ చేయాలని సింగరేణి అధికారులకు బిఎంఎస్ యూనియన్ తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మాజీ విశ్రాంతి కార్మికులు డిజిటల్ లైవ్ సర్టిఫికెట్ ఒకసారి, మెడికల్ కార్డు రెన్యూవల్ మరొకసారి రెండు వేరు వేరు గా రెన్యువల్ చేయడం కష్టమవుతుందని కావున మెడికల్ కార్డు రెన్యువల్ ను కూడా చేయాలని వారు సింగరేణి యాజమాన్యానికి, సింగరేణి సంబంధిత అధికారులకు మరోసారి విజ్ఞప్తి చేశారు.

## దేశ ఔనత్యాన్ని చాటి చెప్పడమే మన్ కీ బాత్ ఉద్దేశం

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారి శాంతకుమార్



అడ్డాకుల. అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి ) దేశ ఔనత్యాన్ని చాటి చెప్పడమే మన్ కీ బాత్ ఉద్దేశమని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శాంతకుమార్ అన్నారు. 127 వ ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం అడ్డాకుల మండలం రాచాల గ్రామంలో బిజెపి నాయకులు పిల్లి సూర్యనారాయణ రావు ఇంట్లో మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మన్ కి బాత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు చూడాలని, దేశ అభివృద్ధి, దేశ సమగ్రత గురించి, దేశంలో మంచి వాతావరణం సృష్టించడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమమని తెలిపారు. మన దేశం, మన సమగ్రత, మన గ్రామానికి సంబంధించిన అన్ని విషయాలు ఈ కార్యక్రమంలో ఉంటాయని, ప్రతి ఒక్క భారతీయ పౌరుడుహా ప్రతి నెల చివరి ఆదివారంలో నిర్వహించేహా ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎగ్గని నరసింహులు, సుదర్శన్ రెడ్డి, మున్నూరు రమేష్, రాజేందర్ రెడ్డి, తిరుపతి నాయక్, రాఘవేందర్, శంకర్, ఆంజనేయులు, శ్రీనివాస రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## హనుమాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే బెల్ట్ ఎగ్జామ్

– కరాటే వ్యవస్థాపకుడు కోటకద్ర వెంకటేష్



మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) అక్టోబర్ 26. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ బేసిక్ హై స్కూల్ గ్రౌండ్ లో ఆదివారం నాడు హనుమాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకుడు కోటకద్ర వెంకటేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే బెల్ట్ ఎగ్జామ్స్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒలంపిక్స్ సంఘం ఆర్గనైజర్ సెక్రెటరీ సురేష్ చందర్ హాజరై విద్యార్థిని విద్యార్థులకు బెల్టులు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. హరీశ్ బ్రౌన్ బెడ్. బ్లాక్ క్యాబ్ ఈశ్వర నాథ్ బ్రౌన్ బెల్ట్ ప్రదీప్ బ్రౌన్ బెల్ట్. కీర్తి మెరూన్ బెల్ట్. నరేందర్ ఆరెంజ్ బెల్ట్. నక్షత్ర ఎల్లో బెల్ట్. రణధీర్ ఎల్లో బెల్ట్. మేఘన ఎల్లో బెల్ట్ సాధించారు. సంకీర్తన శివ కార్తీక్ ప్రవీణ్ హర్ష వీళ్ళందరూ బ్లూ బెల్ట్ సాధించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్. సంపత్. నరేందర్. దోమ లక్ష్మీనారాయణ కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను విడుదల చేయాలి

– 30 వేల మంది దళిత గిరిజన పిల్లలు రోడ్డులో పడ్డారు

– బీఆర్ఎస్వి జిల్లా నాయకుడు శేఖర్



కొల్లాపూర్ అక్టోబర్ 26 ప్రజా జ్యోతి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కీం నిబంధన ప్రకారం ఆరు నెలలకు ఒకసారి ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలకు బకాయిలు చెల్లింపు చేస్తే. దళిత గిరిజన విద్యార్థుల చదువులు కొనసాగిస్తారు. పట్టణ కేంద్రంలో ప్రైవేటు పాఠశాల యాజమాన్యం ప్రభుత్వానికి ఆవేదన తెలుపుతూ.బిఆర్ఎస్వి జిల్లా నాయకుడు డి శేఖర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బెస్ట్ అవైలబుల్ స్కీము సంబంధించిన నిధులు 180 కోట్ల రూపాయలను విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ప్రభుత్వం బకాయిలు చెల్లించేంతవరకు పాఠశాలల్లోకి పిల్లలను రానివ్వమని అక్టోబర్ 6 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగాయి. దీనితో గత వారం రోజులుగా పాఠశాలలకు వెళ్లలేక 30 వేల మంది దళిత, గిరిజన పిల్లలు రోడ్డున పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి 180 కోట్ల రూపాయలను విడుదల చేయాలని కోరుతున్నాము.ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన పేద విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ విద్యను అందించే దుకు గత 25 క్రితం బెస్ట్ అవైలబుల్ స్కీంను ప్రవేశపెట్టారు. ఇప్పుడు ఈ నిధులు పెండింగ్ పెట్టడం వల్లే ఏదైతే అట్టగారిన వర్గాలకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యం నెరవేరకపోగా ఈ స్కీం ఎత్తివేసేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఈ స్కీం నిబంధనల ప్రకారం ఆరు నెలలకు ఒక్కసారి బకాయిలు చెల్లింపు చేస్తే ఈ సమస్యలు ఉత్పన్నం కావు. బకాయిలు ఇవ్వాలని విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలు పాఠశాలలోకి అనుమతించకుండా తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు.కావున పేద విద్యార్థులు, ప్రధానంగా సామాజికంగా వెనుకబడిన దళిత, గిరిజన విద్యార్థుల చదువులు మధ్యలో నష్టపోకుండా నిధులు విడుదల చేయాలని కోరుతున్నాము.

## మెడికల్ విద్యార్థిని ప్రియా ఏంజెల్‌కు ఘన సన్మానం

– హరీశ్ రావు, కేటీఆర్ చేతుల మీదుగా ఆప్రాన్, స్తెతస్కోప్ బహుకరణ






మహబూబ్ నగర్ అక్టోబర్ 26 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) కేసీఆర్ ముందు చూపుతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పథంలో విద్యారంగం ముందంజలో సాగుతుందనే దానికి నిదర్శనంగా మహబూబ్ నగర్ జిల్లా వనపర్తి గవర్నమెంట్ మెడికల్ కాలేజీకి చెందిన ఎంబీబీఎస్ విద్యార్థిని ప్రియా ఏంజెల్ ఘన సన్మానం అందుకున్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ లో ఆది వారం జరిగిన "భారత రాష్ట్ర సమితి" పార్టీ అతిథ్య కార్యక్రమంలో మంత్రి టి.హరీశ్ రావు, కె.టి.రామారావు (కేటీఆర్) స్వయంగా ఆమెకు ఆప్రాన్ మరియు స్తెతస్కోప్ ను అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, "ప్రియా వంటి ప్రతిభావంతులైన యువత రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచిలా నిలుస్తారు. వైద్యరంగంలో ఆమె మరింత ఎత్తులకు ఎదగాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాం" అని అన్నారు.మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ, "కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వంలో ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజ్ లను ఏర్పాటు చేసి విద్యార్థులకు అందిస్తున్న వైద్య విద్యా అవకాశాలు నేడు మంచి ఫలితాన్నిస్తున్నాయి. ప్రజల సేవలో భాగమవ్వబోతున్న ప్రియా వంటి విద్యార్థులు రాష్ట్ర గౌరవం పెంచుతారు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థిని ప్రియా ఏంజెల్ సన్మాన వేడుకలో మాట్లాడుతూ "ఈ గుర్తింపు నా కుటుంబం, ఉపాధ్యాయులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహానికి ఫలితం" అని అభినందనలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ఆదివాసుల జంటల కళ్యాణం.. రమణీయం కమనీయం..

- గవర్నర్ జి ష్ణ దేవ్ వర్మ
- సామూహిక వివాహాలకు రావడం అదృష్టం
- జస్టిస్ మాధవి దేవి
- నూతన జంటలు.. ఆదర్శంగా జీవించాలి
- మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ
- వనవాసి కార్యకర్తగా పనిచేయడం అదృష్టంగా భావిస్తా
- రేఖా నాయక్
- ఘనంగా సామూహిక వివాహ వేడుకలు








నాగర్ కర్నూల్ అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో చెంచు ఆదివాసుల సామూహిక వివాహాలు కమనీయం రమణీయంగా సాగాయని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జి ష్ణ దేవ్ వర్మ అన్నారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలో చంద్రారెడ్డి గార్డెన్లో ఏర్పాటుచేసిన సామూహిక వివాహాల కార్యక్రమానికి, రాష్ట్ర గవర్నర్ ముఖ్యఅతిథిగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి, ప్రసంగించారు. ఈ సందర్భంగా గవర్నర్ జి ష్ణదేవ్ వర్మ మాట్లాడుతూ నా యొక్క ఆశీస్సులు అందరి నవ దంపతులపై ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఇంతటి మంచి కార్యక్రమానికి ఆహ్వానించిన వనవాసి కళ్యాణ పరిషత్ వారికి ధన్యవాదాలు తెలుపుతూ.. చాలా సంతోషంగా ఉందని గవర్నర్ వ్యాఖ్యానించారు. నేను కూడా గిరిజన జాతికి చెందిన బిడ్డ అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. ఈరోజు మూడుముళ్ల బంధం తో ఒకటైన దంపతులు కలిసిమెలిసి ఆదర్శవంతమైన జీవితాన్ని కొనసాగించాలని ఆయన కోరారు. అదేవిధంగా జస్టిస్ మాధవి దేవి మాట్లాడుతూ మంచి మనసు ఉన్న ప్రతి ఒక్కరు దేవత లనే అన్నారు. నేను ఈ ప్రాంత ఉడిమిళ్ల గ్రామానికి చెందిన హనుమంతు రెడ్డిని వివాహం చేసుకున్నానని ఆమె పేర్కొన్నారు. నా చేతుల మీదుగా సామూహిక వివాల్లో పాల్గొని నూతన జంటలను ఆశీర్వదించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. నాకు కుమార్తెలు లేరని సామూహిక వివాహాలు చేసుకున్న అందరూ నా కుమార్తె లు గా భావిస్తానన్నారు. పాలు నీళ్లు కలిసిపోయే విధంగా.. నూతన వధూవరులు జీవితం కొనసాగించాలని జస్టిస్ మాధవి సూచించారు. అదేవిధంగా మాజీ గవర్నర్ దత్తాత్రేయ మాట్లాడుతూ.. సాంప్రదాయబద్ధంగా వివాహాలు చేసుకుని తగాదాలు లేకుండా జీవనం కొనసాగించాలని ఆయన స్పష్టం చేశారు. చెంచుల సంఖ్య తక్కువగా ఉన్న సమాజంలో శక్తిగా ఎదిగి జీవించాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా జీవనశైలిలో మార్పు చెంది విద్యా వైద్యంతో పాటు సమాజంలో అందరి వలె ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వనవాసి కళ్యాణ పరిషత్ ప్రతినిధులు బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్, కట్ట సుధాకర్ రెడ్డి, నరేందర్ రావు, మండికారి బాలాజీ, అశోక్ రెడ్డి, హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు

## చిరు వ్యాపారులతో డబ్బులు వసూలు చేస్తూ కనీసం రసీదులు ఇవ్వడం లేదు

– తై బజారులో వసూల్ల దందా పట్టించుకోని మునిసిపల్ కమిషనర్



కొల్లాపూర్ అక్టోబర్ 26 ప్రజాజ్యోతి వివిధ ప్రాంతాల నుండి టౌన్ కు సీతాఫల పండ్లను గ్రామాల నుండి మహిళలు తీసుకువచ్చి. ఎన్టీఆర్ చౌరస్తా సెంటర్ దగ్గర పెట్టకొని అమ్ముతుంటారు. కుటుంబ జీవనాధారం కొరకు సీతాఫల పండ్లను అమ్ముకుంటున్న చిరు వ్యాపారులు వారి దగ్గర టాక్సీ రూపంలో సీతాఫల పండ్ల గంపకు 50 రూపాయలు చొప్పున మున్సిపల్ కు చెల్లించవలసినది. అయితే ఇక్కడ అదనంగా సీతాఫల గంపకు 200 రూపాయలు అదనంగా వసూలు చేసుకుంటున్నా తై బజార్. దొడ్డన్నగా వసులు చిరు వ్యాపారాల మహిళల దగ్గర వసూలు చేస్తున్నారని. చిరు వ్యాపారి మహిళలు అక్రమంగా చిరు వ్యాపారులపై పైసా వసూల్ చేస్తున్నారని, బిఆర్ఎస్ పార్టీ జిల్లా ఎస్సీ ఎల్.దండోరా అధ్యక్షులు డీకే మాదిగ దృష్టికి రావడం. మేము ప్రింట్ మీడియా సోదరులకు సమాచారం ఇవ్వడం వాళ్లు కూడా పేపర్లో రాయడం జరిగింది. అయినా తై బజార్ వాళ్ళ ఆగడాలు అగడం లేదు. కొల్లాపూర్ కమిషనర్ చర్యలు తీసుకోకపోవడం చాలా విడ్డూరంగా ఉంది. పూలు అమ్మేవాళ్ళతో, మరియు పండ్లు అమ్మే వాళ్ళతో, వాళ్ళ ఇష్టానుసారంగా పైసా వసూల్ చేస్తుంటే, పట్టించుకోని సంబంధిత అధికారులు. ఒకవక్క నగర పంచాయితీ సిబ్బంది మైక్ లో చిరు వ్యాపారులు డబ్బులు ఇచ్చినప్పుడు రసీదు కచ్చితంగా తీసుకోవాలని చెప్పినా కూడా, తై బజార్ వాళ్ళ అక్రమ వసూళ్లు ఆపడం లేదని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డీకే మాదిగ ఆరోపించారు.కాబట్టి కొల్లాపూర్ నగర పంచాయితీ కమిషనర్ వెంటనే ఈ విషయంపై స్పందించాలని, అక్రమంగా చిరు వ్యాపారులతో డబ్బులు వసూలు చేస్తూ కనీసం రసీదులు ఇవ్వకుండా చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,డికె మాదిగ %ం% ప్రజా వికాస్ స్వచ్ఛంద సేవ సంస్థ ఫౌండర్ కలమంద శేఖర్ ఒక ప్రకటనలో తెలుపుతూ. కొల్లాపూర్ నగర పంచాయితీ కమిషన్ కి విజ్ఞప్తిచేశారు.ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ స్పందించి చిరు వ్యాపారులకు న్యాయం చేయాలి.

### అంగరంగ వైభవంగా

## కురుమూర్తి రాయుని ఆభరణాల ఊరేగింపు

పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి







అడ్డాకుల. సెప్టెంబర్ 26 ( ప్రజా జ్యోతి ) పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం వేలాది మంది భక్తుల నడుమ అంగరంగ వైభవంగాహా స్వామివారి ఆభరణాల ఊరేగింపు కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాహామంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, అమ్మాపూర్ సంస్థానాదీశులు రాంభూపాల్‌తో పాల్గొన్నారు. ఆత్మకూరు ఎస్బిహెచ్ బ్యాంకు నుండి కురుమతి రాయుడి ఆభరణాలను డప్పు వాయిద్యాల నడుమ, ఊరేగింపుతో తీసుకువచ్చి అమ్మాపూర్ సంస్థానాధీశులు రాం భూపాల్ నివాసంలో స్వామి వారి ఆభరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆభరణాలు కురుమూర్తి గుట్టపై ఉన్నహా స్వామివారికి అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయం చైర్మన్‌హాగొవర్ధన్ రెడ్డి, స్వర్ణ సుధాకర్ రెడ్డి, జలంధర్ రెడ్డి, ప్రదీప్ కుమార్ గౌడ్, నాగరాజు గౌడ్, విజయ సారధి రెడ్డి , గోవర్ధన్ రెడ్డి, కత్తలప్ప, ఆయుబ్ ఖాన్, తులసి రాజ్, రహిమతుల్లా, శ్రీనివాస్ రెడ్డి, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

### ఓపెన్ స్కూల్ పదోతరగతి ఇంటర్ అడ్మిషన్లు చివరి అవకాశం

కొల్లాపూర్ అక్టోబర్ 26 ప్రజాజ్యోతి. చివరి అవకాశం. ఫైన్‌తో 31.10.2025 వరకు ఓపెన్ స్కూల్. పది,ఇంటర్ అడ్మిషన్లు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ.టి.ఓ.ఎస్.ఎస్ ద్వారా పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ చదువుకునే వారికి 2025– 2026 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ పెద్దలు ఫైన్తో 31.10–2025 వరకు.ఫైన్ తో 31.10.2025 వరకు.పదవ తరగతి అడ్మిషన్ కొరకు.ఇంతకు ముందు చదివిన తరగతి.టిసి.అదేవిధంగా టీసీ కనక లేనట్లయితే పుట్టిన తేదీ సర్టిఫికెట్ డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్. 2)ఆధార్ కార్డు 3) రెండు ఫోటోలు 4) కులం సర్టిఫికెట్ పైనవి రెండు సెట్ల జిరాక్స్. ఇంటర్మీడియట్ అడ్మిషన్ కొరకు.1) టెన్త్ క్లాస్ మెమో 2)కులం సర్టిఫికెట్ 3)ఆధార్ కార్డ్ 4) రెండు ఫోటోలు కొత్తగా ఇప్పుడు అప్లై చేస్తున్న వారు అన్ని రెండు సెట్ల జిరాక్స్ లు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పెంట్లవెల్లి స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ కి సబ్మిషన్ చేయాల్సి ఉంటుంది.మరిన్ని వివరాలకు%జ%. కురుమయ్య ఫోన్నెంబర్లు 9441457660 సంప్రదించండి.

### గవర్నర్కు స్వాగతం పలికిన కలెక్టర్, ఎస్పీ



నాగర్ కర్నూల్ అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట కేంద్రంలో ఏర్పాటుచేసిన సామూహిక వివాహాల్లో భాగంగా ఆదివారం ముఖ్యఅతిథిగా వచ్చేసిన గవర్నర్ జి ష్ణ దేవ్ వర్మ కి జిల్లా కలెక్టర్ భదా వత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో పోలీస్ సిబ్బంది అధికారులు తదితరులు ఉన్నారు.



# భగవద్గీత జ్ఞానం ప్రతి ఒక్కరికి అవసరం

• త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం
• ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యులు

**నడికూడ అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా నడి కూడ మండలం రాయపర్తి గ్రామంలో భగవద్గీత జ్ఞానం ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరికి అవసరమని త్రైత సిద్ధాంత ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు రావుల తిరుపతి అన్నారు. గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథ ప్రచారాన్ని ప్రచార వాహనం ద్వారా నిర్వహించి భగవద్గీత అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథముల జ్ఞాన ప్రచారము నిర్వహించడం జరిగింది. కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ, భగవద్గీత జ్ఞానము ప్రతి మనిషికి సంబంధించినది అని ఇప్పటికి 5000 సంవత్సరాల పూర్వము భగవద్గీత జ్ఞానం వెలువడినది అని అప్పట్లో అందరూ భూమి మీద ఒకే సమాజంగా ఉన్నారు అని. ఏ మతాలు లేవని అందువలన భగవద్గీత జ్ఞానం ప్రతి వ్యక్తికి సంబంధిం చినది అని తెలియజేయడం జరిగింది. సకల జీవరాశులకు భగవద్గీతను దేవాది దేవుడైన శ్రీకృష్ణ భగవానుడు బోధించడం జరిగిందని కాబట్టి ప్రతి ఒక్క మానవుడు తప్పక చదివి అందులోని శ్రీకృష్ణుడి నిజ భావాన్ని గ్రహించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు రావుల తిరుపతి, సభ్యులు రమేష్ చారి, గోపికృష్ణ, కుమారస్వామి, రాంబాబు, రవీందర్, రాహుల్ చారి, అభిరామ్ చారి, సిద్దార్థ్ చారి, జ్యోతి, సరిత, చంద్రమ్మ, రాధిక, సుమలత, ఆశ్రిత, శ్రీదేవి, నక్షత్ర, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మన్నా చర్చ్ ప్రక్కన రేకుల షెడ్డు నిర్మాణానికి 50 వేల విరాళం



ఎస్సార్ అర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి అక్టోబర్ 26 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లాలోని రాయపర్తి మండల కేంద్రంలో మన్న చర్చిలో రేకుల షెడ్ నిర్మాణనికి 50 వేల రూపాయలు విరాళంగా అంద చేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండల కేంద్రంలోనీ స్థానిక క్రిస్టియన్ సోదరులు, మన్న చర్చి నిర్వాహకుల వినతి మేరకు మన్న చర్చి ని ఆదివారం సందర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50,000 రూపాయలు విరాళం అందచేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు దీవెనలు మండల ప్రజలందరిపై ఉండాలని ఏసుక్రీస్తును ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్ రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, చర్చి ఫాస్టర్ నెల్సాన్,మండల పార్టీ నాయకులు ఎండీ అక్బర్, ఎనగందుల యాదగిరి, పోగులకొండ వేణు, కోలా సంపత్, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, చిలువేరు సాయి గౌడ్, జీవన్, మైస వెంకటేశం, చందు లక్ష్మన్, పిరని రవీందర్, ఎండీ యకూబ్, ఐత జంపి, గుండె రాకేష్ స్థానిక నాయకులు, క్రిస్టియన్ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# చెట్ల పొదలతో మూసుకుపోతున్న ప్రధాన రహదారి

- ఎదురుగా వస్తున్న వాహనాలు కనబడని పరిస్థితి – ప్రమాదం జరిగితే గాని పట్టించుకోని అధికారులు
- వాహనదారులకు తప్పని తిప్పలు
- జిల్లా స్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్న రహదారులు మారడం లేదు



**పలిమెల అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండల ప్రధాన రహదారి చెట్ల పొదలతో మూసుకుపోతున్ను మండల స్థాయి అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. మండలానికి ఎ అధికారి రావాలన్నా ఒకటే ప్రధాన రహదారి కావడం ఆ ప్రధాన రహదారి చెట్లపొదలతో రిండి రోడ్డు మూసుకొని పోయి ఎదురుగా వచ్చే వాహనం సమీపానికి వచ్చేంత వరకు కనబడకుండా రోడ్డు చేట్టపదలతో మూసుకొని పోవడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ముందే అటవీ మండలం అందులో చెట్ల పొదలతో రోడ్డు మూసుకొని పోయి ఉండడంతో వాహనదారులపై అడవి జంతువులు కూడా దాడి చేసే అవకాశం లేకపోలేదు ప్రయాణికులకు ప్రమాదం జరిగితే గాని పట్టించుకోని పరిస్థితులు నెలకొన్నాయని వాహనదారులు వాపోతున్నారు. ఇది ఇలా ఉంటే జిల్లా స్థాయి అధికారులు మండలానికి తరచుగా రాకపోకలు నిర్వహిస్తున్న రోడ్ల పరిస్థితి మాత్రం మారడం లేదని, రెండు రోజుల క్రితం కూడా మండలాన్ని అధనపు కలెక్టర్ తోపాటు సబ్ కలెక్టర్ కూడా మండలంలోని పలు గ్రామపంచాయతీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన రోడ్ల గురించి ప్రస్తావించకపోవడం గమనార్థం అని ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు చొరవ తీసుకొని రోడ్డుకి ఇరువైపులా ఉన్న చెట్లపోదలను తొలగించి ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# బిఆర్ఎస్ జెండా...రాష్ట్ర ప్రజలకు అండ

**వెంకటాపురం, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి) :** సాధ్యం కానీ హామీలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బిఆర్ఎస్ నాయకులు అన్నారు.మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలుపుమేరకు ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ఆదివారం జిల్లా సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహమూర్తి పార్టీ కార్యాలయం వద్ద గులాబీ జెండాను ఆయన చేతుల మీదుగా ఎగరవేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంప రాంబాబు మాట్లాడుతూ..స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో వాడవాడనా గులాబీ జెండా ఎగిరేలా ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త పార్టీ కోసం సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రజలను,రైతులను నట్టేట మోసం చేసిన పరిస్థితి తెలిసినదే నని అన్నారు. రైతన్నలకు యూరియా బస్తాలు అందించలేని అసమర్థత ప్రభుత్వం రైతులకు 15,000 రైతుబంధు ఇస్తానని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టు కోలేక కెసిఆర్ ఇచ్చిన 10,000 రూపాయలను ఇస్తున్నటువంటి పరిస్థితులు చూస్తూనే ఉన్నాం. మహిళలకు నెలకి 2,500 కళ్యాణలక్ష్మి తులం బంగారం,%చీ% మహిళలకు స్కూటీలు ఇలా చెప్పుకుంటూ పోతే ఆరు గ్యారెంటీలు అన్నాడు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు తప్ప ఈ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు.అధికారంలోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాలు కావస్తున్నా గ్రామపంచాయతీలో సర్పంచులు లేక పాలన కుంటపడిందని, వీధి లైట్లు లేవు పారిశుధ్యం లేదు గ్రామాల్లో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లుగా మనం చూస్తున్నామని అన్నారు. సంవత్సరాలు గడుస్తున్న గ్రామపంచాయతీ ఎన్నికలు పెట్టే దమ్ము లేని కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాయి ఆ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పే సమయం వస్తుంది కాబట్టి ప్రతి ఒక్క కార్యకర్త ఎంతో బాధ్యతగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముదుంబా శ్రీనివాస్,అధికార ప్రతినిధి దర్ర దామోదర్,ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్,యువ నాయకులు గడ్డం వివేక్,మాచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్,యూత్ అధ్యక్షులు కొండపర్తి నాని,మాజీ వార్డు సభ్యులు కిరణ్,రాజేష్,కన్నా రెడ్డి,మహిళా అధ్యక్షురాలు పెనుమత్స మాధురి,తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర శిక్షణలు వైద్యవృత్తికి సాంకేతికతను అందిస్తాయి

## – ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యులకు పునఃచరణ తరగతులు



**వరంగల్ సిటీ, అక్టోబర్ 26(ప్రజాజ్యోతి) :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలో ఉన్న వైద్యులకు సిపిడి నిరంతర వైద్య వృత్తి మీద పునఃచరణ తరగతులు నిర్వహించారు. జ్వరము, దీర్ఘకాలిక వ్యాధుల పైన జిల్లాలోని వైద్యులకు నిష్ణాతులైన, జ్వరము, వివిధ వ్యాధులకు సంబంధించిన నిష్ణాతులైన సీనియర్ వైద్యులచే హాజరైన వైద్యులకు నిరంతరంగా కొనసాగించే సిపిడి ని ఆదివారం నిర్వహించారు. జూనియర్ వైద్యులు తమకు ఉన్న సందేహాలను ఆయా ప్రత్యేకతలు గల సీనియర్ వైద్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. వైద్యంలో వస్తున్న సాంకేతిక నైపుణ్యత నూతన పద్ధతుల ద్వారా రోగులకు సేవలందించాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో ఐఎంఏ వరంగల్ జిల్లా అధ్యక్షుడు డా, కే నాగార్జున రెడ్డి, ప్రధాన కార్యదర్శి డా.అజిత్ మహమ్మద్, కోశాధికారి డా. శంకేశి శిరీష్ కుమార్, ఐఎంఏ సీనియర్ వైద్యులు డాక్టర్ కస్తూరి ప్రమీల, డాక్టర్ విజయ చందర్ రెడ్డి, డాక్టర్ నరేష్ కుమార్ మరియు జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన వైద్యులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి అక్టోబర్ 26 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మోరుపీరాల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకుని కుమారుడు వివాహం మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని అమూల్య గార్డెన్స్‌లో జరిగినటువంటి మొరిపిరాల వాస్తవ్యులు కనకంటి నారాయణ రెడ్డి కుమారుడి వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి కానుకలను అందించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా ఆయన వెంట బిఆర్ఎస్ గ్రామ ,మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారి వర్షితను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి అక్టోబర్ 26 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు బాధ రవి కూతురు బాధ వర్షిత నూతన వస్త్ర ఫలా పుష్పలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారినిఆశీర్వదించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల రంగా రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్, మండల పార్టీ నాయకులు పెరటి యాదవ రెడ్డి, గబ్బేట యాకయ్య, కోలా సంపత్, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, బాధ సుధాకర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# యాగ ఏర్పాట్లను పరిశీలించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి





**పరకాల, అక్టోబర్ 26, (ప్రజాజ్యోతి) :** ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని పశువుల మైదానంలో నవంబర్ 3వ తారీకు (సోమవారం) నాడు నిర్వహించనున్న కార్తిక మాస మహా రుద్ర యాగ ఏర్పాట్లను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు, నిర్వాహకులు, సేవా సంస్థల ప్రతినిధులతో ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం యాగ శాల, భక్తుల వసతి, పార్కింగ్, తాగునీటి వంటి సదుపాయాలను సక్రమంగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. యాగం ఘనంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు అవసరమైన సహకారాలు అందజేస్తానని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ మహారుద్రయాగ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అలాగే పరకాల పట్టణానికి చెందిన శ్రీ భవాని కుంకుమేశ్వరాలయానికి చెందిన భూమిపై గత కొన్ని సంవత్సరాలుగా సాగుతున్న ఆక్రమణ యత్నాలకు తాజాగా ముగింపు పలికింది అని అన్నారు. భూమి సర్వే నంబర్ 991 లోని 4.11 ఎకరాల భూమి దేవస్థానానికి చెందినదని ప్రభుత్వం అధికారంగా ప్రకటించింది అన్నారు.

# మహా రుద్రయాగానికి డా.పెసరు విజయ చందర్ రెడ్డి సహకారం



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26, (ప్రజాజ్యోతి) :** కార్తీక మాస మహా రుద్రయాగ మహోత్సవం సందర్భంగా పరకాల పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న యాగానికి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి తమ వంతు సహకారంగా ?25,000/- రూపాయలను ఆలయ చైర్మన్ రాజేశ్వర్ రావు, ఎర్రం లక్ష్మన్నకు తదితరులకు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ, కార్తీక మాసం భక్తి, శ్రద్ధలకు ప్రతీకగా నిలుస్తుందని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సత్సంకల్పాలను పెంపొందిస్తాయని అన్నారు. దేవస్థానం నిర్వాహకుల నిబద్ధతకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గం గడప గడపకు ఇనగాల



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26, (ప్రజా జ్యోతి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ లో వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, ఎమ్మెల్యేలు డా.ఆర్. భూపతి రెడ్డి, తుడి మేఘారెడ్డి, ఎమ్మెల్సీ దండే విఠల్ , చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి బూత్ ఇంచార్జి లతో నవీన్ యాదవ్ గెలుపు గురించి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి డివిజన్ నాయకులతో కలిసి ఇంటి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల బూత్ సభ్యులు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## – కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26, (ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారికి అర్థమయ్యే రీతిలో వివరించాలని కాంగ్రెస్ సేవాదళ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ పిలుపునిచ్చారు. ప్రతినెలా చివరి ఆదివారం రోజున ఆవిష్కరించే కాంగ్రెస్ సేవాదళ్ జెండా పండుగను హనుమకొండలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొచ్చు చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ముందుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల సోమయ్య, రాష్ట్ర సేవాదళ్ ఇన్‌స్పెక్టర్ పల్లపు యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు గోవిందు మహానామ, జిల్లెల్ల కృష్ణమూర్తి, జిల్లా జనరల్ సెక్రెటరీ తాటికొండ ప్రసాద్, పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షులు తాళ్లపల్లి రాజు, మేకల భరత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో గ్రామానికి కైలాస రథం



**శాయంపేట అక్టోబర్ 26 ప్రజాజ్యోతి :** మండలంలోని గట్ల కానిపర్తి గ్రామానికి కైలాస రథం మైకు డెడ్ బాడీ ఫ్రీజ్ బాక్స్ ను దాతలు బాల్య మిత్రులు గ్రామ పెద్దలు సంయుక్తంగా కలిసి గ్రామ కార్యదర్శి శ్రీకాంత్ కు ప్రజల సమక్షంలో అందించారు. ఈ సందర్భంగా ప్రజలు హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తోటి సుదర్శన్ బండారి రాజేశ్వరి ముప్పిడి కృష్ణార్జున రెడ్డి మార్త బిక్షపతి అనంతుల సారంగపాణి బుద్దే సదానందం బొమ్మకంటి సాంబయ్య గుర్రం అశోక్ బత్తిని సత్యనారాయణ బొమ్మ కంటి ముత్యాలు నాగరాజు సముద్రాల లింగమూర్తి రాజేందర్ శ్రీకాంత్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం షాపుల లాటరీ డ్రా

## జిల్లా మద్యపాన నిషేధ, అబ్కారి శాఖ

**హనుమకొండ 26 అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** వారంగల్ అర్బన్ ఎక్సైజ్ జిల్లా నుండి తెలియజేయునది ఏమనగా 2025%--%27 సంవత్సరానికి (67) మద్యం దుకాణాల నోటిఫికేషన్‌కు సంబంధించి దరఖాస్తులు సమర్పించిన అభ్యర్థుల కోసం మద్యం షాపుల లాటరీ డ్రా 27-10-2025 తేదీ ఉదయం 11.00 గంటలకు, గోకులనగర్, హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో, కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా తమ ఎంట్రీ పాస్‌ను వెంట తీసుకురావలసిందిగా విజ్ఞప్తి చేయబడుచున్నది.

# తెట్టే కుంట తండా ప్రజలకు డీజే బాక్స్ పంపిణి

## – ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి అక్టోబర్ 26 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని తేట్టేకుంట తండా వాసులు,యువజన సంఘ సభ్యుల కోరిక మేరకు ఆదివారం డిజే బాక్స్ సెట్ అందించినట్టు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తెట్టే కుంట తండా గ్రామంలో స్థానిక యూత్ నాయకులు, మహిళల వినతి మేరకు తండాలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీజే బాక్స్ సెట్ ను పంపిణి చేసినారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ గజావెల్లి ప్రసాద్, మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మధుకర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు వశపాక కుమారస్వామి, మైబు రెడ్డి, కోలా సంపత్, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, ఉబ్బని సింహాద్రి, చిలువేరు సాయి గౌడ్, గజావెల్లి రాజు, చందు లక్ష్మన్, ఎండీ యకూబ్, వశపాక విజయ్ స్థానిక నాయకులు అయిన తండా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి అక్టోబర్ 26 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ పార్టీ మహిళా నాయకులు మంజుల కుమారుడు సందీప్ రెడ్డి దివ్య రెడ్డి వివాహం నెల్లికుదురు అమూల్య ఫంక్షన్ హాల్లో ఆదివారం జరుగగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఈ వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల రంగా రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్, మండల పార్టీ నాయకులు అనిరెడ్డి యకూబ్ రెడ్డి, గాదె రవీందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, చేగురి మల్లేష్, కోలా సంపత్, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, ఉబ్బని సింహాద్రి, చిలువేరు సాయి గౌడ్, జీవన్ చందు లక్ష్మన్,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ గేయ రచయితగా డాక్టర్ ఎర్ర హరికిషన్ ఎంపిక

తుంగతుర్తి, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి):
ఉత్తమ గేయ రచయితగా తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ ఎర్ర హరికిషన్ ఎంపికయ్యారు. ఈయన రచించిన, అమ్మా ఓ భారతమ్మ, గేయానికి సంస్కృతి విలువలు అందించే సంచార జాతుల కళా ప్రదర్శన విభాగం ఉత్తమ గేయంగా ఎంపిక చేసింది, దీంతో వీరు గజ్వేల్ లో ఆదివారం జరిగిన సంచార జాతుల సమరసత ఉత్సవంలో భాగంగా





మీరు రచించిన గేయానికి ప్రథమ బహుమతిగా ప్రకటించి అఖిలభారత సంచార జాతుల సంచాలకులు అప్పల ప్రసాద్ చేతుల మీదుగా ఘనంగా జ్ఞాపిక అందించి నగదు తో పాటు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన జానపద కళాకారులు, సంచార జాతుల సమన్వయకర్త మంగళంపల్లి శ్రీహరి, బండి రాజుల శంకర్, రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ తోపాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన జానపద కళాకారులు పాల్గొన్నారు.

# వైశ్య ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా యర్రా శ్రీనివాసరావు నియామకం

కోదాడ టౌన్,అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణానికి చెందిన యర్రా శ్రీనివాసరావు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా నియామకం అయ్యారు. ఆదివారం హైదరాబాదులో రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన సంఘ





ప్రతినిధులతో జరిగిన ఆ సంఘ జాతీయ సదస్సులో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అఖిల భారత వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా చేతుల మీదగా యర్రా శ్రీనివాసరావు జిల్లా వైశ్య ఫెడరేషన్ అధ్యక్షుడిగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వైశ్య ఫెడరేషన్ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తూ సంఘ పరంగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతూ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చేందుకు శక్తి వంచనా లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తాకు రాష్ట్ర జనరల్ సెక్రటరీ పబ్బా చంద్రశేఖర్ గుప్తా, కోటగిరి దైవ దేనం, కట్టా రవి సంఘ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కబ్జా వలలో నర్సింగ్ భట్ల గంగాదేవి చెరువు అండ్ కొత్తచెరువు

- అంబటి అంజయ్య రెండు ఎకరాలు చెరువు భూమి కబ్జా
- సొసైటీ సభ్యులను బెదిరిస్తూ, దురుసుగా మాట్లాడుతూ
- మత్స్య సహకార సంఘానికి విరుద్ధంగా ప్రవర్తిస్తూన్నాడు
- తక్షణమే చెరువు భూమిని వదిలి వెళ్లాలి
- నర్సింగ్ బట్ల మత్స్య శాఖ సహకార సొసైటీ

నల్గొండ అక్టోబర్ 26(ప్రజా జ్యోతి):
మత్స సహకార సంఘం నర్సింగ్ భట్ల ఆధీనంలో ఉన్న గంగాదేవి చెరువును సొసైటీ సభ్యుడైన అంబటి అంజయ్య రెండు ఎకరాలు మేర



కబ్జా చేసుకొని, ప్రైవేట్ చేపల చెరువును ఏర్పాటు చేసుకొని సొసైటీ సభ్యులను భయభ్రాంతులకు గురి చేసుకుంటూ అడిగిన వారిపై దురుసుగా ప్రవర్తిస్తూ మత్స్య సహకార సంఘానికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నాడు. దీనికి ప్రధాన కారణం ప్రస్తుతం ఎలక్టెడ్ బాడీ లేకపోవడంతో అదును చూసుకొని చెరువులు కబ్జా చేయడం జరిగింది. అధికారులు అతనిపై చట్ట రీత్యా చర్యలు తీసుకొని చెరువును ఆక్రమించుకున్న వారి నుండి విముక్తి కలిగిస్తారని,అదేవిధంగా315 ఎకరాల 4 గుంటలు గల గంగాదేవి చెరువును,కొత్త చెరువు 225 ఎకరాల 28 గుంటలు సొసైటీ పరిధిలో ఉన్న చెరువులను ఆక్రమించుకున్న వారు తక్షణమే చెరువు భూమిని వదిలి వెళ్లాలని లేకపోతే చట్టరీత్యా వారిపై చర్యలు తీసుకోవడానికి మత్స్య శాఖ సహకార సొసైటీ ముందుంటుందని మాజీ అధ్యక్షుడు గుండు వెంకటేశం, మాజీ సెక్రటరీ గుండు శ్రీను,గుండు సాయిలు, సభ్యులు గుండు ఆంజనేయులు,అంబటి వెంకటేశం, బొమ్మరబోయిన సత్యనారాయణ,అంబటి సత్తయ్య మరియు సభ్యులు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాము.

# కోదాడలో సెప్టిక్ ట్యాంక్‌ల నయాదందా



- కంపు కొడుతున్న సెప్టిక్ ట్యాంక్ ల యజమానుల వ్యాపారం
- బయటకు చెప్పుకోలేని కోదాడ ప్రజలు
- ఇదే అదునుగా చూసుకొని బ్లాక్ మెయిలింగ్ వ్యాపారం

కోదాడ టౌన్,అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి):
మీ సెప్టిక్ ట్యాంక్ నిండినద అయితే మా నెంబర్ కు ఫోన్ చేయండి అంటూ.. గోడలపై వాల్ రైటింగ్ వ్రాస్తూ ప్రచారం చేస్తూ ఉంటారు, కోదాడ పట్టణంలో సెప్టిక్ ట్యాంక్ నిండిందని మీరు ఎన్ని నంబర్లకు ఫోన్ చేసిన ఒక వ్యక్తి మాత్రమే లీడ్ చేస్తాడు. అతనే తనకు నచ్చిన రేటు ఫిక్స్ చేస్తాడు. ఈ నేపథ్యంలో... ముందుగా మీరు ఫోన్ చేసిన సెప్టిక్ ట్యాంకు యజమాని వచ్చి చూసుకుంటాడు. అనంతరం తనకు ఇష్టం వచ్చిన రేటు 5000 రూపాయలుగా ఫిక్స్ చేసి వెళ్తాడు. అదేంటి గత సంవత్సరం 1500 మాత్రమే ఉంటే మీరు 5000 చెప్తున్నారు ఏంటి అని ఇంటి యజమాని ప్రశ్నించగా, ఈ పని ఎవరు చేయడం లేదంటూ.. మీకు ఇష్టమైతే క్లిన్ చేస్తాం, లేకుంటే మీరే కంపు కొట్టి మీరే చావండి అంటూ సెప్టిక్ ట్యాంక్ యజమాని చెప్పి వెళ్ళిపోతారు. ఈ క్రమంలో వేరే సెప్టిక్ ట్యాంక్ యజమానిని ఫోన్ ద్వారా సంప్రదించగా అతను 6000 రూపాయలు చెప్తాడు. కంగుతున్న ఇంటి యజమాని ఇదేంటి అని ప్రశ్నించగా మీ దగ్గరకు ఎవరైనా వచ్చారా అయితే వారితోనే క్లిన్ చేయించుకోండి, మేము ఎవరము అక్కడికి వచ్చేది లేదు అని చెప్పేస్తారు. అప్పటికే ఇంటి యజమాని పేరు ఫోన్ నెంబరు మరియు వీధితో సహా అడ్రస్ వారి వ్యక్తిగత సెప్టిక్ ట్యాంకు సిండికేటు గ్రూపులలో హల్చల్ అయితది. ఇక ఆ ఇంటి యజమాని వైపు ఎవరు వెళ్లకుండా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయడం కోసం రేటు ఇంకా పెంచుకుంటూ బ్లాక్ మెయిలింగ్ చేస్తూ ఉంటారు. ఇలా ప్రజలను మోసం చేస్తున్న సెప్టిక్ ట్యాంకు యజమానులపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోదాడ నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు.

# రోడ్లకు మరమ్మతులు కరువు!!

- అడుగుకో గొయ్యి.. గజానికో గుంత
- రోడ్లు కావు మృత్యు మార్గాలు...
- మండలంలో అధ్వాన్నంగా రోడ్లు
- ఈ ప్రభుత్వంలోనైనా మోక్షం కలిగేనా?
- మా రోడ్లను పట్టించుకోండి సారు..
- అధికారులకు వాహనదారుల వేడుకోలు



గుండాల అక్టోబర్ 26(ప్రజా జ్యోతి):
అధ్వానంగా మారిన రోడ్లపై ఒక్క కిలోమీటర్ దూరం ప్రయాణిస్తే చాలు ఒళ్లు హూనమవ్వడం ఖాయం.అంతేనా, వర్షాకాలం వచ్చిందంటే చెరువులను తలపించే రోడ్లతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి కావాల్సిందే. అప్పుడు గుంత ఎక్కడుందో దారి ఎక్కడుందో కనుక్కోవాల్సిన పరిస్థితి.

**అడుగుకో గొయ్యి గజానికో గుంత.. కనుచూపు మేర కంకరతేలిన దారి.. దుమ్ము, ధూళితో కన్పించని రోడ్లు.. ఇదీ గుండాల మండలంలోని రహదారుల దుస్థితి .**





### రోడ్ల దుస్థితి ఎలా ఉందో? ఇప్పుడు చూద్దాం.

కొత్త రోడ్ల సంగతి దేవుడెరుగు. కనీసం పాడైపోయిన రోడ్లను మరమ్మత్తులు చేయాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుంటే ఇక ప్రజల ప్రాణాలకు దిక్కెవరు. తాము పన్నుల రూపంలో చెల్లించిన డబ్బులతోనైనా కనీసం రెండేళ్ల కొసారైనా మరమ్మతులు, కొత్త రోడ్లు వేస్తే బాగుండని ప్రజలు అంటున్నారు.పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా తయారైంది గుండాల మండలంలోని రోడ్ల పరిస్థితి అద్వానంగా మరి వాహనదారులకు నరకం చూపుతున్నాయి దశాబ్దాల క్రితం వేసిన రోడ్లు మరమ్మత్తులకు నోచుకోక గుంతల మయంగా మారి దర్శనమిస్తున్నాయి గుండాల,గంగాపురం, సీతారాంపురం, మరిపడిగా,వెల్మజాల గ్రామాల మధ్య అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు మండలంలోని వివిధ గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా ఉ ండడంతో ప్రజలకు ప్రయాణం నరకంగా మారింది. మండలంలోని 20గ్రామపంచాయతీలకు గాను ఏ ఒక్క రోడ్డు కూడా సరిగా లేకపోవడంతో రోడ్ల మీద ప్రయాణం చేయాలంటేనే భయంకర పరిస్థితుల్లో ప్రయాణం చేయాల్సి వస్తుంది. ఒక్కోసారి పెద్ద వాహనాలు వచ్చినప్పుడు టైరు ఎక్కినప్పుడు కంకర రాళ్లు లేచి వాహనాదారులకు తగిలి గాయాలపాలవుతున్నారు. వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి వెళ్లాలన్నా వెళ్లలేని పరిస్థితి ఎదురవుతోంది.

### ఏ రోడ్డు చూసినా అదే పరిస్థితి ..

ప్రయాణం కష్టం గుంతలు, కంకర తేలడంతో పాటు వర్షపు నీరు నిలిచి రోడ్లు చెరువుల్లా మారడం వల్ల ప్రయాణం నరకంగా మారింది.మండలంలోని వివిధ గ్రామాలలో రోడ్లపై ఫీటు లోతు గుంతలు పడడమే కాకుండా రోడ్డు పొడవునా కంకర తేలింది.

గంగాపురం వెల్మజాల గ్రామాల వద్ద రోడ్లు చాలా వరకు దెబ్బ తిన్నాయి ఇక్కడ తరచూ ఆక్సిడెంట్లు జరుగుతున్నాయి రాత్రి వేళలో గుంతలు ఏర్పడక బండ్లు కింద పడుతున్నాయి యాక్సిడెంట్ల కారణంగా వాహనదారులు గాయాలపాలవుతున్నారు. పాలకుల నిర్లక్ష్యంతో రోడ్లన్నీ అధ్వానంగా మారాయని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు పింగళి విజయభాస్కర్ రెడ్డి ఆరోపించారు. గుండాల నుంచి గంగాపురం, రామారం నుంచి వెల్మజాలకు వెళ్లే రోడ్లు గుంతలమయం అవ్వడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# దేవరకొండ ఆగ్రో ఎంప్లాయిస్ నూతన కార్యాల ప్రారంభోత్సవం

## కార్యాలయాన్ని ప్రారంభించిన అధ్యక్షుడు జావిద్

దేవరకొండ, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి)
దేవరకొండ ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని డిండి రోడ్డు మీనాక్షి ప్లాజాలో అధ్యక్షుడు షేక్ జావిద్



కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం గౌరవాధ్యక్షులు రాజారాం, జాఫర్, మరియు అసోసియేషన్ ముఖ్య సలహాదారులు ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్ అఖిల్, మోహన్ రెడ్డి, నాగరాజు, ఏడ




వెంకన్న, కోశాధికారి రాము, ప్రధాన సలహాదారుడు ఏక స్వామి, మరియు వెంకట్ కొబ్బరికాయలు కొట్టి నూతన కార్యాలయంలోకి ఆహ్వానించారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ జావిద్ మాట్లాడుతూ అంచలంచలుగా అభివృద్ధి చెందుతున్న దేవరకొండ ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అలాగే ఇకముందు కూడా సంస్థ అభివృద్ధి కోసం ప్రతి ఒక్క సభ్యుడు సహకరించాలని వారు పిలుపునిచ్చారు. గౌరవ అధ్యక్షులు రాజారాం, జాఫర్ మాట్లాడుతూ అసోసియేషన్ సంబంధించిన కొంత స్థలాన్ని కేటాయించి నూతన భవన నిర్మాణానికి సభ్యులందరూ సహకరించాలని అలాగే నూతన భవన నిర్మాణం ఏర్పాటు చేసుకోవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం మాజీ ఉపాధ్యక్షులు ఎర్ర విజయ్ మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని నూతన భవన ఏర్పాటు కోసం తన వంతు కృషి చేస్తానని సభాముఖంగా తెలియజేశారు. అలాగే అసోసియేషన్ సంబంధించిన సభ్యులు మరియు ఇతరులు సంస్థ గురించి మాట్లాడారు కార్యక్రమానంతరం స్వీట్లు పంచుకుంటూ అసోసియేషన్ సభ్యులందరూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రజా జ్యోతి రిపోర్టర్ శంకర్, పాషా, బ్రహ్మారెడ్డి జెల్ల వెంకట్ , కొండల్, నరేష్, మరియు అసోసియేషన్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు..

# రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి..

**మీ రక్త దానంతో ఎంతోమంది ప్రాణాలకు ఊపిరి పోస్తుంది**

**యువత సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలలో చైతన్యం తీసుకురావాలి**

**నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి**

**యువశక్తి యువజన సంఘం నిత్యం సేవా భావంతో ముందుకు సాగుతుంది**

**రక్తం దానం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు**

**యువశక్తి యువజన సంఘం అధ్యక్షుడు ఐలాపురం నరేష్**







చిట్యాల అక్టోబర్ 26(ప్రజా జ్యోతి ప్రతినిధి):
నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో ఆదివారం యువశక్తి యువజన సంఘం అధ్యక్షుడు ఐలాపురం నరేష్ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు కీ.శే సిలివేరు చంద్రశేఖర్, కీ.శే కంబాలపల్లి నరేష్ జ్ఞాపకార్థం రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరాన్ని నల్లగొండ డిఎస్పి కొలను శివరాం రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించడం జరిగింది. రక్తదానం చేసిన యువకులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అన్నారు. ప్రమాద సమయాల్లో ఎంతో మందికి రక్తం అవసరం ఉంటుందని, ఇలాంటి కార్యక్రమాలు ద్వారా అలాంటి వారికి సహాయపడుతుందని అన్నారు. యువత సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలలో చైతన్యం తీసుకురావాలి అని అన్నారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యువశక్తి యువజన సంఘం కి అభినందనలు తెలిపారు. సంఘం అధ్యక్షులు ఐలపురం నరేష్ మాట్లాడుతూ మా సంఘం సభ్యుల జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందనీ, మున్ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. కాగా నల్లగొండ అపర్ణ హాస్పిటల్ వారి సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరంలో దాదాపు 40 మంది రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం ఉ పాధ్యక్షులు ఎస్కే ఇబ్రహీం, ప్రధాన కార్యదర్శి మద్దిమధు, కార్యనిర్వాహక అధ్యక్షులు గుండ్లపల్లి వెంకన్న, కార్యదర్శి చింతపల్లి ప్రవీణ్, కోశాధికారులు సిలివేరు పరమేష్, బొడ్డుపల్లి శ్రీను, బొడ్డుపల్లి ఉపేందర్, సభ్యులు ఆవుల మహేష్, నిమ్మనగోటి శ్రీనివాసు, ఎరుకొండ వెంకటేష్, సిలివేరు రిశ్వంత్, యాదాసు రామ్,బోడిగే శ్రవణ్, కంబాలపల్లి ప్రవీణ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బిడ్డ: తాండా నుండి అమెరికా వరకు









**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 26. (ప్రజాజ్యోతి)** ఎవరైనా కష్టపడే చదివి డబ్బు సంపాదించి తన కుటుంబం తరతరాలు తిన్న తరగని ఆస్తిని సంపాదించడమే ధ్యేయంగా పెట్టుకునే ఈ రోజుల్లో తన సంపాదించే దాంట్లో సైతం నలుగురికి సహాయం చేయాలని ఉద్దేశంతో శంకర్ తన ప్రయాణాన్ని ప్రారంభించారు. విద్య, కృషి, పట్టుదల ఒక జీవితాన్ని మాత్రమే కాకుండా సమాజంలోని ఇతరుల జీవితాన్ని కూడా ఎలా మార్చగలదో శంకర్ సలావత్ కథ ఒక ఉదాహరణగా నిలుస్తుంది. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని రెడ్డిపేట తాండాలో ఒక సాధారణ చిన్న వ్యవసాయ కుటుంబంలో జన్మించిన శంకర్ తన తొలినాళ్ళలో గేదెలను మేపుతూ గడిపాడు, నేడు అతను అమెరికా లో సాఫ్టువేర్ ఇంజినీర్, ప్రపంచ కమ్యూనిటీ నాయకుడిగా సేవలందిస్తూ పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నాడు అంటే ఎవరు నమ్మరు. గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంతో పాటు విదేశాలలో విద్య, ఆరోగ్య సంరక్షణ, సంస్కృతి, సంక్షేమానికి లక్షలలో విరాళం ఇచ్చాడు. రెడ్డిపేట తండాకు చెందిన నిరుపేద రైతు దంపతులైన కిషన్ నాయక్, పంగి బాయి సలావత్ల ఏడుగురు సంతానంలో శంకర్ ఐదవవాడు, కష్టపడి పనిచేసే తండ్రి పశువులు, వ్యవసాయ పనులు చేసుకొనేవారు, అతని తల్లి సీజన్లో తలపై కూరగాయల బుట్టతో ప్రతిరోజూ దాదాపు 3 కిలోమీటర్లు నడిచేది, వారానికి కేవలం 200 నుండి 300 రూపాయలు సంపాదించేవారు. తన కొడుకు శంకర్ పశువులు, వ్యవసాయ పనులకు పనికి రాడు అని నమ్మి అతని తల్లి వారి జీవితాన్ని మార్చే నిర్ణయం తీసుకుంది. పొలాల్లోకి వెళ్లడానికి బదులుగా అతన్ని పాఠశాలకు పంపాలనే సంకల్పంతో అతడిని చదువుకు పరిచయం చేశారు. ఆ ఒక్క దార్శనికత శంకర్ జీవితాన్నే మార్చివేసింది, అది ఈ రోజు చాలా మందికి స్ఫూర్తినిస్తుంది. విద్యా విలువలను అర్థం చేసుకున్న శంకర్ విద్య విలువను అర్థం చేసుకున్న శంకర్, తన తమ్ముడు శ్రీనుకు మార్గనిర్దేశం చేశాడు. అతను 12 సంవత్సరాల వయస్సులో 4 వ తరగతి నుండి ఆలస్యంగా పాఠశాలకు వెళ్లాడు, ఆలస్యం అయినప్పటికీ, శ్రీను కష్టపడి చదివి విద్యలో మెరిశాడు, ఏపీ ఆర్ ఎస్ పోచంపాడ్ ప్రవేశ పరీక్షలో టాప్ -10 ర్యాంక్ను సాధించాడు. 2005 లో, పదవ తరగతిలో లో 600 కు 542 మార్కులు సాధించాడు. తరువాత అతను హైదరాబాద్ లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ కోర్సులో చేరాడు.

**గివింగ్ బ్యాక్ టు సొసైటీ: దాతృత్వంలో 25 లక్షలకు పైగా విరాళాలు**

శంకర్ ఆయన మూలాలను విలువలను మరచిపోలేదు, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, ఇతర ప్రాంతాల్లో ఆయన అందించిన విరాళాలు ఆయన సేవా హృదయాన్ని సూచిస్తున్నాయి.

**దేవాలయ నిర్మాణం, పునరుద్ధరణ కు 2.25 లక్షలు:**

రెడ్డిపేటలోని హనుమాన్, జగదాంబ, సేవాలాల్ దేవాలయాల నిర్మాణం పునరుద్ధరణ.సబ్లిపూర్, కామారెడ్డి, బార్వాద్ తాండా (వికారాబాద్) గ్రామంలోని దేవాలయ నిర్మాణాలకు సైతం విరాళాలు ఇచ్చారు.

**విద్యా ఫీజులు, స్థానిక పాఠశాలకు మద్దతు 3.4 లక్షలు:**

రెడ్డిపెట్ తండా, తెలంగాణ లోని ఇతర ప్రాంతాల్లో స్కూల్ ప్రొజెక్టర్లు, ప్రింటర్లు, వాటర్ ఫిల్టర్లు ఇవ్వడంబీ గ్రామీణ పాఠశాలలకు ఆట సామగ్రి, యాక్టివిటీ టూల్స్, ఆకాంక్ష కలిగిన అథ్లెట్లకు మద్దతు, పేద మెడికల్ విద్యార్థులకు సహాయం, ఇంజనీర్ విద్యార్థుల ఫీజులు, మెంటారింగ్, కమ్యూనిటీ నాన్ ప్రాఫిట్ సంస్థలకు సపోర్ట్ మొదలైన వాటికి సహాయ సహకారాలను అందిస్తున్నారు.

**మార్గదర్శకత్వం, విద్య దృష్టి పెట్టడానికి ఉపాధ్యాయులు, అటవీ శాఖ అధికారి కారణం.**

చిన్నప్పటి నుంచీ, శంకర్ సలావత్ తన గ్రామంలో తన చుట్టూ ఉన్న ప్రజల నుండి ప్రేరణ పొందాడు. తనకు ఆదర్శంగా నిలిచిన వారిలో శివన్న ఒకరు, ఆయనను వారి తండాలో బీటెక్ సేవ్యా అని ఆప్యాయంగా పిలిచేవారు. ఆయన వారి తాండా నుండి వచ్చిన మొదటి ఇంజనీర్, హాస్టల్ విరామ సమయంలో శంకర్ అతనితో గడిపేవాడు, అతని భవిష్యత్తును రూపొందించడంలో సహాయపడే విలువైన మార్గదర్శకత్వం ప్రేరణను ఆయననుండి పొందాడు.మరొకరీ ప్రభావం అతని కజిన్ సోదరుడు, మోతిరామ్, ( డీలర్ మోతిరామ్ ) అని ప్రసిద్ధి చెందాడు, అతను స్థానిక రాజకీయాల్లో చురుకుగా ఉండేవాడు, తరచుగా గ్రామం అభివృద్ధి కొరకు మాట్లాడేవాడు. ఈ ప్రారంభ సంబంధాలు శంకర్ లో విద్య, బీద ప్రజలకు సేవ, సమాజ సామాజిక సాధికారతకు అంకితమైన జీవితానికి బీజాలు వేసాయి. తన విద్యా ప్రయాణంలో, శంకర్ స్ఫూర్తిదాయకమైన మార్గదర్శకులు, నమ్మకమైన స్నేహితులచే మార్గనిర్దేశం చేయబడ్డాడు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ప్రభాకర్ రావు రెడ్డిపేట , తాండా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా చేస్తూ శంకరను ప్రోత్సహించేవాడు. ఉన్నత విద్యభ్యాసం: సోషల్ వెల్ఫేర్ హాస్టల్, రామాయంపేట, మెదక్ లలో కొనసాగించాడు. ఏపీ ఎస్ డబ్ల్యు ఆర్ ఎస్ ఆర్మూర్, నిజామాబాద్ చదువుకుంటున్న సమయంలో అక్కడ గణిత అధ్యాపకుడి ప్రేరణ నరేంధర్ రెడ్డి, సన్నిహితులు హుల్యా (ఉపాధ్యాయుడు), అంబర్సింగ్ మద్దతు (ఫారెస్ట్ ఆఫీసర్), హైదరాబాదులోని తుకారం అనే స్నేహితుడు, ఎస్ సి ఎన్ ఐ ఎస్ టి, జేఎన్టీయూ, ( ఎన్నారై, యు ఎస్ ఏ ) ( హెచ్ ఆర్ ఐ ఓ సి ఎల్ ) ( ఎన్నారై, యుఎస్ఏ ) గ్రూప్ అధ్యయనాలు ద్వారా బలమైన స్నేహాలను ఏర్పరచుకున్నారు. ఆయన 2004 లో హైదరాబాద్లోని ఈసీఐఎల్ లో ఇంజనీరింగ్ ఆఫీసర్గా తన కెరీర్ను ప్రారంభించారు. ఆయన గురువు, కుటుంబ స్నేహితుడు అయిన మోహన్సింగ్ చావన్ ( సీనియర్ డిజిఎం, ఈసీఐఎల్ ) మార్గదర్శకత్వం, ఆయన బావమరిది పూల్సింగ్ భూక్య ( ఎన్నారై, యుఎస్ఏ ) మద్దతుతో, తరువాత మెరుగైన అవకాశాలు ప్రపంచవ్యాప్త గుర్తింపు కోసం అమెరికాకు వెళ్లాడు శంకర్.

**యువతకు శంకర్ సందేశం:**

విద్య అసాధ్యాలను సుసాధ్యం చేస్తుంది. మీ స్వంత జీవన నాణ్యతను మెరుగుపరచుకోవడానికి మాత్రమే కాకుండా, సమాజానికి సహాయం చేయడానికి కూడా ఉపయోగించండి, మనలో ప్రతి ఒక్కరికీ మెరుగైన భవిష్యత్తును సృష్టించే శక్తి ఉంది. భారతదేశం వంటి దేశంలో జన్మించడం మన అదృష్టం, ఇక్కడ విద్య ఎల్లప్పుడూ విలువలు, గౌరవం, 'సంస్కారం'తో ముడిపడి ఉంటుంది. మన మాతృభూమి కంటే మరే ఇతర భూమి గొప్పది కాదు, దాని ప్రతిరూపాన్ని మనం రక్షించుకోవాలి. విలువలు, వినయంతో పాతుకుపోయిన స్థిర జీవితాన్ని గడపండి, ధర్మాన్ని అనుసరించడంలో, మీ విధిని నిజాయితీగా నిర్వర్తించి జీవితంలో నమ్మకం ఉంచాలని శంకర్ పేర్కొన్నారు.

## చెరువులో దూకి యువకుడి ఆత్మహత్య



**భిక్కనూరు అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి)** భిక్కనూరు మండలం రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన మల్లాని రమేష్ అదే గ్రామానికి చెందిన అనితను ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ముగ్గురు సంతానం, గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య జరుగుతున్న గొడవలతో విసిగిపోయి మనస్థాపానికి గురై, ఈనెల 23న రామేశ్వర్ పల్లి చెరువులో దూకగా ఆదివారం ఉదయం చెరువులో మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



## కోటి లింగేశ్వర ఆలయంలో కుంకుమార్చన చండీయాగం




**కమ్మర్పల్లి, అక్టోబర్ 26 ప్రజా జ్యోతి.** కమ్మర్పల్లి మండలం చౌట్పల్లి గ్రామ శివారులోని కొండపై వెలసిన శ్రీ కోటిలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తి శ్రద్ధల మధ్య ఆదివారం రోజున గ్రామ పురోహితులు గంగా ప్రసాద్ భువన దీక్షితులు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించరు. ఉదయం మొదలుకొని చండీ యాగం,రుద్ర హోమం,రుద్రాభిషేకం,కుంకుమ అర్చన, దీపోచవం, నామకరణం, తెప్పోత్సవం,డోలో ఉత్సవం తదితర కార్యక్రమాలు భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించరు. ఆలయ పరిసరాలు దీపాలతో,పూలతో అలంకరించారు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పురోహితులు గంగా ప్రసాద్ మాట్లాడుతూ, భక్తులు పెద్ద ఎత్తున హాజరై శ్రీ కోటిలింగేశ్వర స్వామి ఆశీర్వాదాలు పొందాలని కోరారు.ఉత్సవాల అనంతరం తీర్థ ప్రసాదం భక్తులకు పంపిణీ చేశారు. గ్రామస్థులు,భక్తులు సమిష్టిగా ఏర్పాట్లలో నిమగ్నమై ఉండగా, ఆలయ ప్రాంగణం పల్లకీ, తెప్పోత్సవ ఏర్పాట్లతో క్షేత్రోత్సవ వాతావరణం నెలకొంది. ప్రాన్వేశ్వరి, రాజేశ్వరి, భువనేశ్వరి, జ్ఞానేశ్వరి, రాజ గౌతమ్, సతీష్ శర్మ, సాయి శ్రీ వాణి, కొంచ గంటి సతీష్, శివ భక్తులు పాల్గొన్నారు.




## అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్




**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 26. (ప్రజాజ్యోతి)** అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తడిసి ముద్దయి రైతుల కష్టార్జిత పంట నష్టపోతున్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులు తమ రక్తం చెమటతో పండించిన వరి పంటను ఐకెపి కేంద్రాలకు తరలించి రాసులుగా వేసారని, పట్టాలు కప్పినప్పటికీ భారీ వర్షాలతో గాలులు వీచి పట్టాలు ఎగిరిపోవడంతో ధాన్యం తడిసి ముద్దయిందని తెలిపారు. ఐకెపి కేంద్రాలలో సరైన వసతులు, భూమి సదుపాయాలు లేక రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తిరస్కరించడం అన్యాయం. రైతుల పక్షాన ప్రభుత్వం నిలబడి వెంటనే ఆ ధాన్యాన్ని కొనుగోలు చేయాలి. మెచ్యూర్ పేరుతో వారాల తరబడి రైతులను కేంద్రాల్లో వేధించడం సరికాదు," అని అన్నారు.తేమ శాతాన్ని పెంచి తడిసిన ధాన్యాన్ని సడలింపుతో కొనుగోలు చేయాలని, రైతులకు కనీసం పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. "రైతులు తమ జీవితాధారం అయిన పంటను రక్షించుకోలేని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం తక్షణమే ముందుకు వచ్చి నష్టపోయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి. లేనిపక్షంలో రైతులు నిరసనలకు దిగే పరిస్థితి వస్తుంది," అని చంద్రశేఖర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వారికి సభ్యులు వెంకట్ గౌడ్ మోతి రామ్ నాయక్ కొత్త నరసింహులు ముధం అరుణ్ కుమార్ దొడ్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధారిలో విద్యా సాంకేతిక అభివృద్ధికి ఎమ్మెల్యే మదన్ మోహన్ ముందడుగు

**గాంధారి, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలో ఆదివారం రోజు ఎమ్మెల్యే మదన్ మోహన్ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. మొదటగా ఆయన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ప్రారంభించి, ఆపై జెడ్పీహెచ్ఎస్ గాంధారి పాఠశాలలో విద్యార్థుల కోసం నిర్మించిన కొత్త మరుగుదొడ్లను ప్రారంభించారు. ఈ మరుగుదొడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే తమ సొంత నిధులతో రూ.9 లక్షలు కేటాయించారు.అదే పాఠశాలలో ఆగ్మెంటెడ్ మరియు వర్చువల్ రియాలిటీ ల్యాబ్ అలాగే కొత్త కంప్యూటర్ ల్యాబ్ ను కూడా ప్రారంభించారు. ఈ ల్యాబ్ల ద్వారా విద్యార్థులకు సాంకేతిక విద్యలో మరింత అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు.తరువాత ఆయన రూ.12 లక్షల వ్యయంతో నిర్మాణంలో ఉన్న అంగన్వాడీ భవనానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకాంగ్రెస్ మరియు మహిళా కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ %"విద్య, ఆరోగ్యం, మౌలిక వసతుల అభివృద్ధి పట్ల మన ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. గాంధారి ప్రాంత అభివృద్ధి కోసం మరిన్ని కార్యక్రమాలు త్వరలో చేపడతాము" అని తెలిపారు.

## గాంధారిలో రైతు సంఘం రెండవ మహాసభ నూతన మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



**గాంధారి, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలో ఆదివారం రోజు తెలంగాణ రైతు సంఘం రెండవ మహాసభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా ఉప్పల సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా గైని సాయిలు, ఉపాధ్యక్షులుగా దుర్గం సాయిలు, సహ కార్యదర్శిగా బలరాం నాయక్, కమిటీ సభ్యులుగా లక్ష్మణ్ నాయక్, వినోద్, సాబురాం, రోజా, లక్ష్మి, వసంతరావు లను ఎన్నుకున్నారు.ఈ సభను ఉద్దేశించి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోతి రామ్ నాయక్ మాట్లాడుతూ ా రైతు సంఘం ఆధ్వర్యంలో సాగు భూములు, పోడు భూముల కోసం అనేక పోరాటాలు నిర్వహించామని, వాటి ఫలితంగా రైతులకు న్యాయం జరిగిందని తెలిపారు. మతుసంగం భూ పోరాటం మూడు సంవత్సరాలుగా కొనసాగుతోందని, విజయం సమీపంలో ఉందని పేర్కొన్నారు.అలాగే మండలంలో సాగునీరు, తాగునీరు, అధిక ధరలు వంటి సమస్యలపై పోరాటాలు సాగించామని, రైతులకు గిట్టుబాటు ధరలు రావాలని, రైస్ మిల్లర్ల దోపిడీ అరికట్టాలని కృషి చేశామని అన్నారు. దళారుల దోపిడీని అడ్డుకునే దిశగా సంఘం సమర్థంగా పోరాడిందని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో రైతుల హక్కుల సాధన కోసం మరిన్ని ఉద్యమాలు చేపడతామని మోతి రామ్ నాయక్ తెలిపారు. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు నిబద్ధతతో రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

## క్రీడాకారులకు చేయూత



**భిక్కనూరు అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి)** భిక్కనూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్నటువంటి క్రీడా మైదానం గడ్డితో ఉండడంవల్ల, క్రీడాకారులు ప్రాక్టీస్ కి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గమనించిన శ్రీరామ్ వెంకటేష్ క్రీడా మైదానం శుభ్రం చేయడానికి సహకరించి ఆదివారం రోజు మైదానాన్ని శుభ్రం చేయించి చదును చేయించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు శ్రీరామ్ వెంకటేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఇస్రో ఎంపిక విద్యార్థికి సన్మానం



**రామారెడ్డి అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి)** జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇస్రో సందర్శన ఎంపిక పోటీల్లో జిల్లా పరిషత్ గిద్ద ఉన్నత పాఠశాల విద్యార్థిని నిహారిక సందర్శనకు వెళ్తున్న విద్యార్థి నిహారికకు రామారెడ్డి మండల మాజీ జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి శాలువాతో సన్మానించి,ఆర్థిక సాయం అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో గిద్ద గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెగిన రోడ్డుకు మొరం పోసి మరమ్మత్తులు చేసిన వీడిసి కమిటీ




**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 26 (ప్రజా జ్యోతి)** నిజామాబాదు రూరల్ సిరికొండ మండలంలోని కొండాపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రోడ్డుకు మొరం పోసి తాత్కాలిక మరమ్మతులు చేశారు రెండు నెలల క్రితం భారీ వర్షాలకు కొండాపూర్ రోడ్డు మధ్యలో తెగిపోయి కామారెడ్డి భీంగల్ వెళ్లే ఈ మార్గం ఇరుకుగా మారడంతో వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీంతో గ్రామ అభివృద్ధి కమిటీ చొరవ తీసుకొని తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టింది. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రజలు యువకులు శ్రీధర్ జగన్ బుచ్చన్న ప్రభు మోహన్ సామెల్ ఆకుల శ్రీను తదితరులు మరమ్మత్తులు చేపట్టారు.

# అమరుడు పెంటయ్యకు నివాళులు

– జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్




**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 26 :** పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా అమరవీరుడు హెడ్ కానిస్టేబుల్ పెంటయ్య కుటుంబాన్ని పరామర్శించిన అదనపు ఎస్పీ సి.ఎస్. మహేందర్ పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా, జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఆదివారం మెదక్ టౌన్‌లో పోలీస్ అమరవీరుడు ఎస్బి హెడ్ కానిస్టేబుల్ పెంటయ్య కుటుంబాన్ని జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా మహేందర్ ముందుగా అమరవీరుడు పెంటయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి వారి ఆరోగ్యం, జీవన పరిస్థితులను తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పోలీసులు ఎల్లప్పుడూ అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. 1997 నవంబర్ 17వ తేదీన నక్సలైట్ల కదలికలపై సమాచారం అందుకొని విధి నిర్వహణలో బయలుదేరిన సందర్భంలో, శివంపేట్ మండలంలోని పిలుట్ల వద్ద జరిగిన బాంబు దాడిలో ( 6 గురు ) అప్పటి తూప్రాన్ డియస్పి . యం. బాల సుబ్రహ్మణ్యం , తూప్రాన్ సీఐ .వై. వెంకటస్వామి , ఎస్బి హెడ్ కానిస్టేబుల్ పెంటయ్య, శివంపేట్ కానిస్టేబుల్ లు . లక్ష్మ నాయక్, శ్రీ. శ్రీనివాస్ రావు, శ్రీ.సుజాయత్ అలీ, ఆ దాడిలో విరమరణం పొందారు. విధి పట్ల కట్టుబాటుతో ప్రాణత్యాగం చేసిన వారి సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని అదనపు ఎస్పీ పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాన్ని స్మరించుకుంటూ, జిల్లా పోలీసులు ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా అమరవీరుల కుటుంబాలను పరామర్శించడం ద్వారా వారి సేవలను గుర్తుచేసు కుంటారని తెలిపారు. మీరు కూడా మా పోలీస్ కుటుంబంలో భాగమే. ఎలాంటి సమస్యలైనా నిరభ్యంతరంగా పోలీస్ అధికారులను సంప్రదించాలని వారి కుటుంబ సభ్యులను తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ డియస్పి డి. ప్రసన్న కుమార్ మరియు మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్ , సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ముందుండి సహాయ సహకారాలు అందిస్తుంది

– కాంగ్రెస్ యువ నాయకుడు మల్డోడి తుకారాం



**కల్హే ర్ 26. అక్టోబర్ ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గం లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇళ్లకు ప్రభుత్వం లబ్ధిదారులకు ప్రభుత్వ అధికారులతో నాయకుల ద్వారా సరైన సమయంలో వారికి ఆర్థిక సాయం అందించడంలో ముందుండి అండగా నిలుస్తుందని కల్హేర్ సీనియర్ నాయకులు మల్డొడ్డి తుకారం తెలిపారు . మల్డొడ్డి తుకారాం మరియు కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి ఆదివారం కుమ్మరి సాయవ్వ ఇందిరమ్మ ఇల్లుకి ముగ్గు పోసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల ప్రక్షాళన అనేక పథకాలు తెచ్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో మల్డొడ్డి విట్టల్, బైరు రవీందర్, పెద్ద డే బాలరాజ్, నారాయణ, కుమ్మరి సంగమేష్, కరుణాకర్, కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయికి ఎంపికైన నవనీత




**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్26** కౌడిపల్లి మండలంలోని కొట్టాల పంచాయతీ కొట్టాల తండాకు చెందిన బానోత్ నవనీత నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన అస్మిత ఖేలో ఇండియా రాష్ట్ర స్థాయి ఉషూ క్రీడా పోటీల్లో పాల్గొని బంగారు పతకాన్ని సాధించింది. అండర్ 18 విభాగంలో పాల్గొని పలు జిల్లాల క్రీడాకారులతో పోటీపడి ఫైనల్లో సంగారెడ్డి జిల్లా క్రీడాకారిణి పై విజయం సాధించింది. జనవరి నెలలో ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉషూ మెదక్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి పోచయ్య నవనీత ను అభినందించారు.

# మల్లన్న ఆలయానికి భక్తుల విరాళం




**కొమురవెల్లి, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి):** శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిత్య అన్నప్రసాద వితరణకు విరాళంగా యాదాద్రి భువనగిరి జిల్లా వాలిగొండ వాస్తవ్యులు బొడిగా రమాదేవి%-%రాజు గౌడ్ దంపతులు రూ. 50,116 విరాళం సమర్పించారు. ఈ విరాళాన్ని ఏఈఓ బొద్ధి శ్రీనివాస్ చేతుల మీదుగా దేవస్థానానికి అందజేసి, స్వామివారి సభ్యత్వ రసీదును పొందారు. అనంతరం దేవాలయ అర్చకులు వీరికి స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన లైసెన్సుడ్ సర్వేయర్ స్పెల్-2 పరీక్షలు

– కలెక్టర్ పర్యవేక్షణలో సమర్థవంతంగా నిర్వహణ



**సిద్దిపేట, అక్టోబర్ 26,(ప్రజాజ్యోతి) :** జిల్లాలో లైసెన్సుడ్ సర్వేయర్ స్పెల్-2 పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. సర్వేయర్‌గా శిక్షణ పొందిన అభ్యర్థుల కోసం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ పరీక్షలు నిర్వహించగా, కలెక్టర్ హైమావతి స్వయంగా పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్షా నిర్వహణ తీరును పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించామన్నారు. ఎటువంటి అంతరాయం లేకుండా పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండో సెషన్‌గా పరీక్షలు జరిగాయి. మొత్తం 153 మంది దరఖాస్తు చేసుకోగా, 130 మంది హాజరయ్యారు. 23 మంది గైర్హాజరు అయ్యారని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఏడి సర్వే %డ% ల్యాండ్ వినయ్ కుమార్, డిగ్రీ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బారిన తెల్ల బంగారం...

- తెల్లభంగారాన్ని నమ్ముకున్న రైతులకు కష్టాలు
- నిండా ముంచేతినా వానలు



**అల్లాదుర్గం అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి )** అరుగలం కష్టించి భూమిని నమ్ముకుని పత్తి పంట వేసిన రైతులు నిండా మునిగాము అని విత్తు వేసిన నుండి వర్షాలు లేక దిగాలు చెందిన రైతులు అడపా దాడప కురసిన వర్షాలకు మొలకలు ఎత్తాయి. వాటిని కష్టించి పంట చేతికొచ్చేలా చేసారు. కానీ పూత కాయదాషకు వచ్చే సమయం నుండి ఏడాతేరిపి లేకుండా కూరుస్తున్న వర్షాలకు పెట్టుకున్న ఆశలన్నీ అవిరైపోయాయి. అధిక వర్షాలతో పత్తి పంట పూర్తిగా దెబ్బతిందని, పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని అల్లాదుర్గం మండలంలోని రైతులు వాపోతున్నారు.రైతులు దిగుబడి రాక ఇబ్బందులు పడుతుంటే ప్రకృతి రైతుపై కక్ష కట్టినట్లు పంట చేతికొచ్చే దశలో అధిక వర్షాలు పడటంతో పంట మొత్తం దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.అధిక వర్షాలతో కాయలు కుళ్ళిపోయ్ దిగుబడి సగానికి సగం పడిపోయింది.పెట్టుబడి పెరిగి దిగుబడి తగ్గడంతో అప్పుల పాలయ్యే పరిస్థితి వచ్చిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. పత్తి ఏరే సమయంలో మంచి ఎండ ఉండాలి. కానీ ఇప్పటికి గత మూడు నాలుగు రోజులుగా వానలు పడుతుందడం, మబ్బులు పట్టడంతో పత్తి తడిసి ముద్దవుతుంది. కొన్ని చోట్ల పత్తి కాయలు చెట్ల మీదనే కుళ్ళి పోయి రాలిపోతున్నాయి.పత్తి మొక్కలు వాడిపోయి ఎర్రబారుతున్నాయి. పత్తికయాల్లో తేమ శాతం పెరిగి నాల్లబరి మొక్కలు వస్తున్నాయి.దీంతో దిగుబడి తగ్గడమే కాకుండా పత్తి నాణ్యత కూడ దెబ్బతింటుంది.ఎకరానికి పది నుండి పన్నెండు క్వింటాళ్లు దిగుబడి రావాల్సిన పత్తి మూడు నాలుగు క్వింటాళ్ల పత్తి కూడా వచ్చే పరిస్థితి కూడా లేదు. పత్తి సాగు కోసం రైతులు ఎకరానికి యాభై వెయుల వరకు పెట్టుబడి పెడితే, దిగుబడి తగ్గి పెట్టుబడి కూడా వస్తుందా అన్న గ్యారంటీ లేదని, పత్తి ఏరెందుకు కూడా అప్పులు చేయాల్సివస్తోందని రైతులు ఆవేదన చెందుతున్నారు. పత్తి చేన్లల్లో వరద నీరు, బురద వల్ల పత్తి తీసేందుకు కూలీలు రావడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఎకరాకు 50 వేల రూపాయలు పెట్టుబడి పెడితే కనీసం 20 వేల రూపాయల పంట కూడా చేతికి రాలేదన్నారు. ఎకరానికి పది నుండి పన్నెండు క్వింటాళ్లు దిగుబడి రావాల్సిన పత్తి రెండు, మూడు క్వింటాళ్ల పత్తి వచ్చే పరిస్థితి కూడా లేదు. పత్తి సాగు కోసం రైతులు ఎకరానికి యాభై వెయుల వరకు పెట్టుబడి పెడితే, దిగుబడి తగ్గి పెట్టుబడి కూడా వస్తుందా అన్న గ్యారంటీ లేదని, పత్తి ఏరెందుకు కూడా అప్పులు చేయాల్సివస్తోందని రైతులు ఆవేదన చెందుతున్నారు. పత్తి చేన్లల్లో వరద నీరు, బురద వల్ల పత్తి తీసేందుకు కూలీలు రావడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.

### పంటను నమ్ముకున్న రైతుల గోగ్గోలు



పది ఎకరాల భూమి కావులుకు తీసుకుని పత్తి పంట సాగు చేసిన, ఎకరానికి దాదాపు రూ. 50 వేల వరకు పెట్టుబడి పెట్టిన. అధిక వర్షాలకు పత్తి ఎకరానికి రెండు మూడు క్వింటల్లు కూడా రావడం లేదు. వర్షాలతో పంట దెబ్బతిని పెట్టుబడి కూడా రావడం లేదు.ప్రభుత్వం ఆదుకోవాలి.

ముక్కెర శ్రీనివాస్ రెడ్డి. రైతు. చిల్వర్

### వానలే నిండా ముంచాయి



నాకున్న ఐదు ఎకరాల్లో పత్తి పంట సాగుచేశాను. ఈ సారి మంచి ధర పలుకుతూందని ఆశపడ్డా. కానీ వానలా వల్ల పత్తి కాయలు పూర్తిగా పగలడం లేదు. సగం సగం పగిలినా పత్తి తీస్తే కూలి డబ్బులు కూడా గిట్టుబాటు అయ్యే పరిస్థితి కనబడడం లేదు వానలా వల్ల కాయలు కుళ్ళి పోయి పత్తి రంగు మారుతుంది. అధికారులు పార్సిలించి ఆదుకోవాలి.

బిసా నాగయ్య రైతు చిల్వర్

# మట్టి దందాకు అనుమతి ఉంటే అధికారుల క్రమశిక్షణ ఏమైతుంది

# ఇష్టారాజ్యంగా ఆదివారం రోజు కూడా యధావిధిగా మట్టిదంద





మైనింగ్ అధికారుల నిబంధనలు తుంగలో తొక్కుతున్న మట్టి మాఫియా
- మట్టి దందాకు అను మైతే ఇచ్చాము మీ ఇష్ట రాజ్యం రాత్రి పగలు అంతా మీదే అంటున్న మైనింగ్ అధికారులు
- కొండాపూర్ టిజిఐఐసి పారిశ్రామిక వాడలో ఆదివారం కూడా యధావిధిగా మట్టి దందా

**మనోహరాబాద్, అక్టోబర్ 26 ( ప్రజా జ్యోతి )** మనోహరాబాద్ మండలంలోని మైనింగ్ అధికారులు అనుమతి ఇచ్చిన వారి నిబంధనలు తుంగలో తొక్కుతూ ఆదివారం, వర్కింగ్ డే లేకున్నా మట్టి మాఫియా దందా దారులు అధికారులు మా చేతిలోనే ఉన్నారని ఇష్ట రాజ్యంగా మట్టి దందా కొనసాగిస్తున్న మనోహరాబాద్ మండల వ్యాప్తంగా 18 శాఖల అధికారులు కళ్ళు మూసుకొని అందరి శాకాహారులే అన్న విధంగా కన్ను గుడ్లు అప్పగించి చూస్తున్నారు. ప్రజా జ్యోతి, మైనింగ్ అధికారులకు ఫోన్ చేస్తే జిల్లా కలెక్టర్ సర్వే నిర్వహించమని చెప్పారని హితో పలుకుతున్నారు. ఇది గమనించిన ప్రజలు తాసిల్దార్ కార్యాలయంలో ఓ పట్టా భూమి తమ పేరు మీద చేయమని పోతే చెప్పుల అరికేదాకా తిప్పుతారే తప్ప రైతులకు మాత్రం మేలు చేయని వారు అధికారులు చోటుపోటు వేసుకొని సూట్ కేసు తీసుకొని మట్టి దందా దారులకు అనుమతులు ఎలా ఇస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. మట్టి మాఫియా బందా దారులకు అన్నమాత అయితే ఇచ్చాము మీ ఇష్టారాజ్యం అన్నట్లుగా అధికారులు మాత్రం ఏ ఒక్క రోజు పరిశీలించిన దాఖలాలు లేవు. పగలు రాత్రి మట్టి మాఫియా వారే రాజులు మంత్రులు కొండాపూర్ టి జి ఐ ఐ సి పారిశ్రామిక వాడలోకి మైనింగ్ అధికారుల ఆదేశాలు తుంగల తొక్కి ఆదివారం కూడా యధావిధిగా మట్టి తరలింపు చర్యలు జరుగుతున్నాయని తెలిసిన అధికారులు పట్టించుకోకపోవడం సూచనీయమని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# యాటెల్లి నర్సయ్య మరణం విచారకరం

– మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



**తొగుట అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి):** తొగుట్ట మండలంలోని ఘనపూర్ గ్రామానికి చెందిన యాటెల్లి నర్సయ్య (75) మరణం విచారకరమని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఘనపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు యాటెల్లి రాజు తండ్రి నర్సయ్య గత కొద్ది రోజులుగా అనారోగ్యం తో బాధపడుతూ ఆదివారం వేకువ జామున మరణించగా విషయం తెలుసుకున్న మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి ఘనపూర్ లో అయన భౌతిక కాయనికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన మరణం పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు. పరామర్శించిన వారిలో మాజీ రైతు బంధు అధ్యక్షులు బోధనం కనకయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, మాజీ ఎంపీటీసీ సభ్యులు కొమ్ము శరత్, నాయకులు రాజిరెడ్డి, బాలరాజు గౌడ్, రాజశేఖర్, ప్రశాంత్, గణేష్ తదితరులు ఉన్నారు.

# గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**సిద్దిపేట, అక్టోబర్ 26, (ప్రజాజ్యోతి) :** సిద్దిపేట అర్బన్ మండలం కెసిఆర్ నగర్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ బాలుర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేసి, భోజనం రుచి, పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని రిజిస్టర్లు పరిశీలించిన కలెక్టర్, పాఠశాల సిబ్బందికి కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. వంట సిబ్బందిని ఉద్దేశించి, విద్యార్థులకు పోషక విలువలతో కూడిన, రుచికరమైన భోజనం అందించాలి. వంటగది, స్టోర్‌రూమ్ ఎల్లప్పుడూ శుభ్రంగా, పొడిగా ఉంచాలని ఆదేశించారు. కలెక్టర్ స్టోర్‌రూమ్‌లోని కూరగాయలు, సరుకులు, వంట సామగ్రి నిల్వలను కూడా పరిశీలించారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, పరిశుభ్రతపై ఎల్లప్పుడూ దృష్టి పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు.

# రేపటి నుండి విజయదుర్గా దేవాలయ వార్షికోత్సవాలు



**కొండపాక అక్టోబర్ 27: (ప్రజా జ్యోతి** మర్పడగా లోని శ్రీ విజయదుర్గా దేవాలయంలో వార్షికోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభమవుతున్నాయి. ఉత్సవాల ప్రారంభం సందర్భంగా అమ్మవారికి అష్టోత్తర శత కలశాభిషేకం, స్వర్ణ కిరీటానికి ప్రత్యేక పూజలు, అధివాసాలు, అధివాసాంగ హెూమాలు, నవావరణ యాగం, మూలమంత్ర హవనం వంటి పూజా కార్య క్రమాలు నిర్వహించనున్నారు. బుధవారం ఉదయం పదిన్నర గంటలకు కాంచి కామకోటి మూలామ్నాయ సర్వజ్ఞ పీఠాధిపతి జగద్గురు శంకరాచార్య శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి పాల్గొననున్నారు. స్వామి వారికి ఘన స్వాగత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా స్వర్ణ కిరీట సమర్పణ అనంతరం స్వామివారి భిక్షావందనం, మధ్యాహ్నం స్వామివారి అనుగ్రహ భాషణం జరుగనుంది. ఈ కార్యక్రమాలకు రంగంపేట పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతీ స్వామి, వర్గల్ సరస్వతీ దేవాలయం చైర్మన్ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి, పలువురు ఆధ్యాత్మిక వేత్తలు హాజరుకానున్నారు.



# ఓపెన్ స్కూల్ తరగతుల పర్యవేక్షించిన రాష్ట్ర టిఓఎస్ ఎస్(టాస్) ఓపెన్ స్కూల్ తరగతుల కోఆర్డినేటర్ అరుణశ్రీ



**పరిగి, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాల నంబర్.1 పరిగి అలాగే ఉన్నత పాఠశాల నంబర్ .2, పరిగి పాఠశాలలను రాష్ట్ర టి ఓ ఎస్ ఎస్ స్కూల్ పాఠశాలల రాష్ట్ర కోఆర్డినేటర్, వికారాబాద్ జిల్లా తరగతుల పరిశీలకులు అరుణశ్రీ ఆదివారం పర్యవేక్షించారు.

ఇందులో భాగంగా ఓపెన్ స్కూల్ శాలల తరగతులు ఉద్దేశించి మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ తరగతులను అభ్యసిస్తున్న టువంటి విద్యార్థులకు ఫ్యాకల్టీ సాంకేతిక పరిజ్ఞాన బోధనతో కూడినటువంటి విద్య బోధన చేయాలని సూచించారు. ఓపెన్ స్కూల్ తరగతులు విద్యార్థులను సమయం వృధా చేయకుండా ప్రతిరోజు ఇంటిదగ్గర ఒక గంట సమయం కేటాయించి చదువుకోవాలని, అలాగే ఎవరైతే ఓపెన్ స్కూల్ తరగతుల చేస్తున్నటువంటి ఫ్యాకల్టీ విద్యా బోధన విధానం విద్యార్థులకు మంచి సాంకేతిక పరిజ్ఞానా తో కూడినటువంటి విద్యా బోధన చేయాలని తెలిపారు. అలాగే ఓపెన్ స్కూల్ చదువుతున్న విద్యార్థులు మరియు ఫ్యాకల్టీ టి ఓ ఎస్ ఎస్ ఎగ్జామ్స్ సెంటర్స్ దూరంగా ఉన్నందువల్ల చాలా మంది విద్యార్థులు పరీక్ష రాయలేకపోతున్నారని మండల విద్యాధికారి ఎం గోపాల్ తెలియజేశారు. కనీసం నియోజకవర్గం స్థాయిలో అయినా ఒక ఎగ్జాం సెంటర్ ఉంచినట్లయితే ఓపెన్ స్కూల్ చదువుతున్నటువంటి విద్యార్థులు అందరూ కూడా పరీక్ష రాసేందుకు వీలుగా ఉంటుందని రాష్ట్ర ఓపెన్ స్కూల్ తరగతుల పరిశీలకులు, వికారాబాద్ జిల్లా స్కూల్ తరగతుల పరిశీలకులు అరుణశ్రీ ను కోరడం జరిగింది. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నెంబర్ 1,నంబర్ 2 పాఠశాలల ఓపెన్ స్కూల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఓపెన్ స్కూల్ తరగతుల విద్యా బోధన చేస్తున్నవట్టి ఫ్యాకల్టీ, ఓపెన్ స్కూల్ తరగతులు చదువుతున్నటువంటి విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాలు అభివృద్ధి జరగాలంటే బిజెపి అభ్యర్థులను గెలిపించాలి

## బిజెపి నాయకులు వడ్ల వెంకటేశం చారి



**ధారూర్ అక్టోబర్ 26(ప్రజా జ్యోతి) :** తెలంగాణలో రబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్,ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మండల పరిదిలోని మోమిన్ కాలాన్ బీజేపీ నాయకులు వడ్ల వెంకటేశం చారి,ఓ ప్రకటనలో ప్రజలను కోరారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఆరు గ్యారంటీలలో ఏ ఒక్కటి కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వానికి రాభోవు ఎన్నికలలో ఓటర్లు తగిన బుద్ధి చేపలని ప్రజలను కోరారు,గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే బీజేపీ ప్రభుత్వం రావాలని బిజెపి బలపరిచే అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామాలు అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతాయని శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో ఉచిత రేషన్ బియ్యం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉపాది కూలిలాకు 250.రూపాయల ఒక్క రోజుకు వస్తున్నాయని ప్రతి రైతుకి ఎకరాకు 2000, చొప్పున సంవత్సరానికి రెండు దఫాలుగా చేలిస్తునారని ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మాణం,ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. గ్రామలలో బీజేపీ అభ్యర్థులు సర్పంచ్‌గా, ఎంపిటిసిలుగా, జడ్పీటీసీలుగా గెలిపించుకోవాలని తెలంగాణలో ఒక్కసారి బిజెపి కి అవకాశం ఇవ్వాలని వచ్చే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేయమని అడిగే అరత లేదని అన్నారు.స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకొని కాషాయపు జెండా ఎగరవేస్తామని అన్నారు,

# హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్లే ఫర్ పింక్




- వినూత్నంగా బ్యాడ్మింటన్ టోర్నమెంట్
- ఇప్పటికి 2000 మంది మహిళలకు రొమ్ము క్యాన్సర్ పరీక్షలు
- మొత్తం 10వేల మందికి పరీక్షలు చేయాలని నిర్ణయం
- క్యాన్సర్ రోగుల కోసం హీలింగ్ ఆర్బిట్ అనే వర్చువల్ కమ్యూనిటీ ప్రారంభం



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి):** నగరంలోని పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం కొండాపూర్‌లోని ఎ జోన్‌లో ప్లే ఫర్ పింక్ అనే పేరుతో వినూత్నమైన బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహించారు.ఆస్పత్రి ఆధ్వర్యంలో మొత్తం 10వేల మందికి క్యాన్సర్ పరీక్షలు చేయాలని ఈ ఏడాది ఆరంభంలో నిర్ణయించుకోగా, ఇప్పటికి 2వేల పరీక్షలు పూర్తయ్యాయి. ఇందులో ప్రధానంగా మహిళలకు రొమ్ముక్యాన్సర్ పరీక్షలు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, క్యాన్సర్‌పై అవగాహన పెంచేందుకు ప్లే ఫర్ పింక్ అనే పేరుతో ఈ బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహించారు. దీంతోపాటు.. క్యాన్సర్ రోగులు,వారి బంధువుల కోసం హీలింగ్ ఆర్బిట్ అనే వర్చువల్ కమ్యూనిటీని కూడా ప్రారంభించారు.క్యాన్సర్ రోగులకు తగిన మద్దతు లభించడం లేదు. వారికి చికిత్స గురించిన అనుమానాలున్నా,ఆర్థిక సమస్యలున్నా, లేదా భావోద్వేగపరంగా ఏమైనా మానసిక ఇబ్బందులున్నా వాటి గురించి సరిగా చెప్పేవారే ఉండట్లేదు.అందుకే హీలింగ్ ఆర్బిట్ అనేది వారందరికీ ఉమ్మడిగా ఉండే వర్చువల్ కమ్యూనిటీ. ఇది ఎంతగానో ఉపయోపడుతుంది. ఇందులో క్యాన్సర్ రోగులు,వారి బంధువులు ఎవరైనా చేరొచ్చు.వారి వారి అభిప్రాయాలు, అనుభవాలు పంచుకోవచ్చు. చికిత్స పరంగా గానీ,మానసిక పరంగా గానీ ఏమున్నా ఇందులో ఒకరితో ఒకరు చెప్పుకోవచ్చు.ఎవరికైనా ఏమైనా సాయం కావాలని ఇందులో అడిగినా అది అందించే ప్రయత్నం ఆస్పత్రి తరఫు నుంచి చేస్తారు.నాలుగు 'సి'ల ఆధారంగా క్యాన్సర్‌పై అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టాలని ఆస్పత్రి వర్గాలు భావిస్తున్నాయి.అవి.. క్లినీషియన్స్,కాలేజెస్, కార్పొరేట్, కమ్యూనిటీ. ఈ నాలుగు వర్గాలు సమాజంలోని నాలుగు ప్రధాన రంగాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి కాబట్టి, వీళ్ల ద్వారా సమాజం నలుమూలలకు చేరుకుని అందరికీ క్యాన్సర్‌పై అవగాహన కల్పించాలని నిర్ణయించారు.అందుకోసం ప్లే ఫర్ పింక్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈ నాలుగు రంగాల ప్రముఖులనే ఎంచుకున్నారు. క్లినీషియన్స్ తరఫున పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎస్.రఘురామిరెడ్డి, కాలేజెస్ తరఫున ప్రజ్ఞ డిగ్రీ, పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకటేశ్ చారి,కార్పొరేట్ తరఫున స్మార్ట్ ఐఎంఎస్ ఇంక్.హెచ్ఆర్ విభాగం వైస్ ప్రెసిడెంట్ చైతన్య కాంతి,కమ్యూనిటీ తరఫున అమీన్పూర్ మండల్ పద్మసాలి సంక్షేమసంఘం ప్రధాన కార్యదర్శి చెన్నమోహన్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులు, భాగస్వాములు, అతిథులు అందరికీ కృతజ్ఞతలు.ప్లే ఫర్ పింక్ అనేది కేవలం ఒక క్రీడా టోర్నమెంటు మాత్రమే కాదని, క్యాన్సర్‌పై అవగాహనకు ఇదొక వేదిక అని తెలియజేసిన ప్రతి ఒక్కరికీ పై హెల్త్ క్యాన్సర్ ఆస్పత్రి తరఫున ధన్యవాదాలు.

# శ్రీ చైతన్య స్కూల్ సీజ్ : విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న అధికారులు!




**శేరిలింగంపల్లి, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లిలోని శ్రీ చైతన్య స్కూల్‌ను జీహెచ్ఎంసీ అధికారులు అకస్మాత్తుగా సీజ్ చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో తీవ్ర ఆగ్రహం చెలరేగింది. వారం రోజులుగా పాఠశాల మూసివేయ బడటంతో వెయ్యి మందికి పైగా విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారు. పరీక్షలు సమీపిస్తున్న సమయంలో స్కూల్‌ను మూసివేయడం పిల్లల భవిష్యత్తుతో ఆటలు ఆడటమే అని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. వారి వాదన ప్రకారం ఈ భవనం తొమ్మిది సంవత్సరాలుగా అదే ప్రాంగణంలో పాఠశాలగా నడుస్తోంది. ఇంతకాలం ఎటువంటి అభ్యంతరాలు లేకుండా కొనసాగుతుండగా ఒక్కసారిగా సీజ్ చేయడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో అర్థం కావడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. "భవనంలో లోపాలున్నాయని చెప్పి సీజ్ చేస్తే, శేరిలింగంపల్లిలోని 90 శాతం ప్రైవేట్ స్కూల్స్ కూడా మూసివేయాల్సిందే కదా? మరి ఎందుకు ఒక్క శ్రీ చైతన్య స్కూల్‌నే టార్గెట్ చేస్తున్నారు? అని తల్లిదండ్రులు నిలదీస్తున్నారు.సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి చెప్పాలి.ఈ నిర్ణయం మీదె అయితే ఆధారం ఏమిటి? లేకపోతే పూర్తి సమాచారం లేకుండానే సంతకం చేశారా? పిల్లల చదువులు ఆగిపోతే బాధ్యత ఎవరిది?అని వారు ప్రశ్నించారు. అకాడమిక్ ఇయర్ మధ్యలో స్కూల్‌ను సీజ్ చేయడం పరిపాలనా నిర్లక్ష్యం కాదు, నేరమని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.భవనంలో లోపాలు ఉన్నా వేసవి సెలవుల్లో సరిచేయమని సూచించవచ్చు. కానీ ఇప్పుడు ఈ సమయానికి సీజ్ చేయడం వల్ల పిల్లల భవిష్యత్తు రోడ్డుపాలవుతోంది" అని పేర్కొన్నారు. "ఇలా విద్యార్థులపై ప్రభావం చూపే నిర్ణయాలు తీసుకునే అధికారులను క్షమించం. సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి వెంటనే జోక్యం చేసుకుని సీజ్ ఆర్డర్‌ను రద్దు చేయాలి.లేకపోతే తల్లిదండ్రులం అందరం ఏకమై పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతాం అని హెచ్చరించారు.సీజ్ ఆదేశాలను వెంటనే ఉపసంహరించి, తరగతులు తక్షణమే పునఃప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్ణయాలు తీసుకునే ముందు విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించి, తల్లిదండ్రులతో చర్చించి సమయానుకూల పరిష్కారం చూపాలని కోరారు.ప్రశాంతి,అక్రమ నిర్మాణాలపై చూపే కఠినత్వం విద్యార్థులపై చూపొద్దు. స్కూల్ భవనం కూలిపోలేదు, కానీ మీ నిర్లక్ష్యంతో పిల్లల ఆశలు మాత్రం కూలిపోతున్నాయి.పిల్లల భవిష్యత్తును అధికారుల అజాగ్రత్తకు బలిచేయొద్దు వెంటనే చర్య తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో నవీన్ యాదవ్‌కు కాపు మున్నూరు కాపు సంఘాల సంఘీభావం

## మిరియాల రాఘవరావు





**శేరిలింగంపల్లి, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి):** కొండాపూర్‌లోని మినర్వా గ్రాండ్ హోటల్‌లో మిరియాల రాఘవరావు కాపు సంఘాల సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా కాపు మున్నూరు కాపు సంఘాల ఆధ్వర్యంలో సంఘాల ప్రతినిధులు, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో నివసిస్తున్న కాపు సభ్యులు పాల్గొన్న ఒక విశాల సభ ఘనంగా జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా ట్రాన్స్‌పోర్టేషన్, బీసీ వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్ మైనింగ్, లేబర్ మంత్రి వివేక్,టీపీసీసీ డిసిప్లినరీ కమిటీ వైస్ చైర్మన్ శ్యామ్మోహన్ మాజీ ఎమ్మెల్యే వి.హనుమంతరావు హాజరై సభను ఉద్దేశించి ప్రసంగిం చారు. సభలో మాట్లాడుతూ... మిరియాల రాఘవరావు, జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని కాపు,మున్నూరు కాపు సమాజం ఐక్యంగా రాబోయే ఎన్నికల్లో నవీన్ యాదవ్‌కి విజయాన్ని సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన ప్రజాహిత సంక్షేమ పథకాలను కొనసాగించడానికి మరియు బలపరచడానికి హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించాలి అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గారు మాట్లాడుతూ...కాపు సమాజం ఎప్పటి నుండో కాంగ్రెస్ ప్రభుత్వానికి విశ్వాసంతో ఉన్నది. రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్లు, జిహెచ్ఎంసి ఎన్నికలు, నామినేటెడ్ పోస్టుల భర్తీలో కాపు సమాజానికి తగిన ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. కాపు కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తామని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాల ప్రీతం, గాలి అనిల్ కుమార్,బొమ్మ శ్రీరామ్,దాసరి రంగారావు, శ్రీరామ్ మూర్తి, కాపు, మున్నూరు కాపు సంఘాల నాయకులు, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని 600 మందికి పైగా సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసిన విద్యాశాఖ అధికారులు

- వివరాలు వెల్లడించిన మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్



**తాండూరు అక్టోబర్ 26 ప్రజాజ్యోతి :** ఓ విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు రాఘవేందర్ రెడ్డిని విద్యాశాఖ ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించి జైలుకు వెళ్లిన ఉపాధ్యాయుడు రాఘవేందర్ రెడ్డిని సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యాధికారి కార్యాలయం ద్వారా ఉత్తర్వులు (ఆర్డర్)వచ్చిందని మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్ వెల్లడించారు. సస్పెండ్ కు గురైన ఉపాద్యాయుడు తాండూర్ మండలం కరన్ కోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాఘవేందర్ రెడ్డి అనే ఉపాధ్యాయుడుపై వివిధ రకాలైన అభియోగాలు ఉన్న కారణంగా విధులు నుండి తొలగిస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. ఇట్టి సస్పెండ్ ఉత్తర్వులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొనసాగుతాయని చెప్పారు.

# రాత్రివేలలో డ్రోన్ కెమెరాల వెలుగులు

- ఏం జరుగుతుందంటూ భయాందోళనలో ప్రజలు
- ఆకాశం వైపు చూస్తున్న ప్రజలు!
- గ్రామాలలో డ్రోన్ కెమెరా పై ఆరా పెద్దేముల్ ఎస్సై వినయ్ కుమార్



**తాండూరు అక్టోబర్ 26 ప్రజాజ్యోతి :** గత వారం రోజులుగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల పై రాత్రి వేళలో ఆకాశంలో చెక్కర్లు కొడుతున్న డ్రోన్ కెమెరాలపై గ్రామీణ ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.ఇట్టి విషయం తెలుసుకున్న పెద్దేముల్ ఎస్సై వినయ్ కుమార్ రాత్రి వేళలో ఆకాశం పై వెలుగులు చిమ్ముతూ తిరుగుతున్న డ్రోన్ కెమెరాలపై ఆరా తీసేందుకు గాను పెద్దేముల్ మండలంలోని నాగులపల్లి, సిద్ధన్నమడుగు తాండ, ఎర్రగడ్డ తాండ, ఆత్కూ ర్, నర్సాపూర్, రుద్రారం, తదితర గ్రామాలను సందర్శించిన ఎస్సై డ్రోన్ కెమెరాలపై నిఘా పెట్టెందుకు గాను డ్రోన్ కెమెరాలపై సమాచారం సేకరించడం కోసం ఆయా గ్రామాల ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అసలు డ్రోన్ కెమెరాలు ఎక్కడి నుండి వచ్చాయి. ఎవరు ఆపరేట్ చేస్తున్నారు అనే దానిపై పోలీసులు నిఘా పెట్టినట్లు ఎస్సై వినయ్ కుమార్ వెల్లడించారు. అదేవిధంగా డ్రోన్ కెమెరాలు రాత్రి వేళలో కనిపించిన ప్రాంతాలలోని ప్రజలు గమనించి తగిన సమాచారం ఇవ్వాలని సూచించినట్లు ఎస్సై వివరించారు.

# గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అరికట్టవచ్చు

- దోమ ఎస్సై వసంత్ - సీసీ కెమెరాల ఏర్పాటుకు 25,000 విరాళం అందజేసిన సమాజ సేవకులు భాస్కర్ గౌడ్



**దోమ అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి) :** గ్రామలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని దోమ ఎస్సై వసంత్ అన్నారు. మండల పరిధిలోని అయినాపూర్ గ్రామంలో ఆదివారం ఎస్ఐ వసంత్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై వసంత్ మాట్లాడుతూ..ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసుల తో సమానమని,సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు.అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.గ్రామంలోని ప్రధాన రహదారులు బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు.కెమెరాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు,దాతలు సహకరించాలని సూచించారు.ఈ సందర్భంగా అయినాపూర్ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుటకు సమాజ సేవకులు భాస్కర్ గౌడ్ 25 వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి



**దోమ అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలో నితిమ్మాయిపల్లి సాయిగణేష్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నాడు వర్త్యా రుక్కి బాయి,బాబు నాయక్ కూతురు రేష్మ వివాహ వేడుకల్లో రాకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నూతన వధూవరులను దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు చాపల వెంకటయ్య,చాపల లక్ష్మయ్య,మైలారం రాజునాయక్,ఉప సర్పంచ్ కొత్త జంగయ్య,ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు మజ్జిగ వెంకటయ్య,వెంకట్ రామ్ రెడ్డి,కొత్త చంద్రయ్య,చాపల శ్రీనివాస్,నీరటి కిష్టయ్య, చాపల హనుమయ్య,కొత్త అంజిలయ్య, సుదర్శన్ రెడ్డి,బాబార్,మల్గస్ వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన యువ నాయకులు మహమ్మద్ సలావుద్దీన్



**ధారూర్ అక్టోబర్ 26( ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని నాగసముందర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కానం గారి అనంతయ్య, మాజీ ఎంపీటీసీ కానంగారి జగదేవి కుమారుడు శ్రీకాంత్, లక్ష్మి(కీర్తన)వివాహం తాండూర్ లోని సీతారాంపేట్ గగరాణి ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన వివాహ మహోత్సవ కార్యక్రమంలో హైదరాబాద్ లోని ఫాతేనగర్ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ సలావుద్దీన్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంబడి వికారాబాద్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ లాల్ మహ్మద్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అకిల్,నజీర్,అంజత్ జావిద్,తదితరులు ఉన్నారు,

# బొడ్రాయి పండుగలో కేటీర్

- త్వరలోనే మంచి రోజులు

## రానున్నాయని కేటీఆర్ ఆశాభావం



**సికింద్రాబాద్, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి) :** సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బన్సీలాల్ పేట హమాలీ బస్తీలో ఆదివారం బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మంత్రి హరీష్ రావు, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బస్తీ వాసులు బాణసంచా కాల్చి, డప్పు చప్పుళ్లతో, పోతురాజుల





నృత్యాలతో, బోనాలతో అతిథులను ఘనంగా ఆహ్వానించారు. అనంతరం బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, పల్లెల్లో మాత్రమే జరిపే బొడ్రాయి పండుగను హమాలీ బస్తీలో ఇంత అద్భుతంగా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంది. త్వరలోనే మంచి రోజులు రానున్నాయి. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ గురించి మాట్లాడుతూ సనత్ నగర్ నియోజకవర్గంలోనే కాకుండా హైదరాబాద్‌లో ఎక్కడ ఎవరికైనా కష్టం వచ్చినా అండగా నిలిచే గొప్ప నాయకుడు అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, పద్మారావు నగర్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, కార్పొరేటర్లు హేమలత, టి. మహేశ్వరి, సునీత, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటేషన్ రాజు, కొలన్ బాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, బస్తీ వాసులు సత్యనారాయణ, సుభాష్, యాదగిరి, రవి, కుషాల్, వెంకటేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు

జగిత్యాల టౌన్, అక్టోబర్ 26,ప్రజాజ్యోతి
జగిత్యాల పావని కంటి ఆసుపత్రి ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో




జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 14 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.అనంతరం వారికి ఉచిత కంటి అద్దాలు,మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డా.విజయ్,నాయకులు క్యాదసు నాగయ్యా చిర నరేష్,అంకం సతీష్ జైరాం సురేష్ శంకర్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన చీర్నేని రాజశేఖర్

బీర్ పూర్, అక్టోబర్ 26(ప్రజాజ్యోతి):
బీర్ పూర్ మండల కేంద్రనికి చెందిన బడుగు బలహీన వర్గాలకు చెందిన బీసీ బిడ్డ చీర్నేని రాజశేఖర్ పటేల్ ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాలు ఎం.పి.ఓ ఉద్యోగం సాధించినందుకు జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో చీర్నేని రాజశేఖర్ ని ఆదివారం బీర్ పూర్ మండల కేంద్రంలోని మున్నూరు కాపు




సంఘ భవనంలో సన్మానించి అభినందించిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... గతంలో నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన చీర్నేని రాజశేఖర్ పటేల్ కు అభినందనలు తెలిపి తల్లిదండ్రుల కష్టానికి తగిన ఫలితం ఒక్క చదువుతూనే సాధ్యమవుతుందని అన్నారు. ఇప్పుడున్న యువత రాజశేఖర్ ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. తల్లిదండ్రులు ఇచ్చిన ఆస్తి కొన్ని రోజులే ఉంటుందని చదువు ఎప్పటికీ శాశ్వతంగా ఉంటుందని అన్నారు. పేదరికాన్ని నిర్మూలించేది చదువు ఒక్కటే అని అన్నారు. బీసీలు అందరూ ఐక్యంగా ఉండి బిసి రిజర్వేషన్ ల కోసం పోరాడాలని అన్నారు. ప్రతిభ ఉన్న మున్నూరు కాపు విద్యార్థులకు మున్నూరు కాపు సంఘం తరఫున ఎప్పుడు అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు అధ్యక్షుడు వోద్నాల రాజశేఖర్ పటేల్, మున్నూరుకాపు యువజన సంఘం అధ్యక్షుడు మ్యాడ శ్రీనివాస్ పటేల్, మాజీ ఎంపీపీ మసర్థి రమేష్, ఎర్ర నర్సన్న, లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ చైర్మన్ చీర్నేని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చిక్రం రవీందర్, రామచంద్రం, మాజీ ఉపసర్పంచ్ హరీష్, అప్పాల జలంధర్, చల్ల రాము, లక్ష్మణ్, చీర్నేని రవి, నూర వినోద్, చీర్నేని మహేష్ , మ్యాడ మహేందర్, అప్పాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

కొనరావుపేట, అక్టోబర్ 26(ప్రజా జ్యోతి):
కోనరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి



పరామర్శించారు పల్లిమక్త గ్రామంలో అలిపిరి హన్మయ్య ధర్మారం లో పొన్నం భూమయ్య ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు అతని వెంట పల్లిమక్త బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జిన్న అనిల్ కుమార్ ఉపాధ్యక్షులు నందగిరి రఘు గౌడ్ వంగాల శ్రీనివాస్ యూత్ అధ్యక్షులు జాగిరి కిరణ్ గౌడ్ నాయకులు ఎనగంటి కిషన్ నందగిరి భూమేష్ గౌడ్ చిద్రవేణి చందు ఎనగంటి ఆనందం చింతకుంట అనిల్ జిన్న బాను ఆకాష్ బన్నీ హమీద్ ధర్మారం గ్రామం పాక్స్ డైరెక్టర్ పొట్లపెల్లి సత్యనారాయణ రావు సిద్ధంశెట్టి శ్రీనివాస్ గుప్తా రాజు గోపి రాజేశం వంశీ ప్రణయ్ కిరణ్ తదితరులు ఉన్నారు.

## పాము కాటుతో చిన్నారి మృతి

వేములవాడ, అక్టోబర్ 26, (ప్రజాజ్యోతి):



చందుర్తి మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చేకుట రమేష్ సుమలతల కూతురు వేదాన్షి పాముకాటుకు గురై మృతి చెందింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం చిన్నారి శనివారం రాత్రి 8.30 సమయంలో ఇంటి ముందు ఆడుకుంటూ ఉండగా, ఒక్కసారిగా పాప ఏడవడంతో, పాప కాలి వేళ్ల వద్ద రక్తస్రావం గమనించింది. విషపురుగు కుట్టిందనే ఆలోచనతో వేములవాడ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పాపనీ పాము కాటు వేసిందని, పాప పరిస్థితి విషమంగా ఉన్నదని ఎల్లారెడ్డిపేట లోఉన్న ఆస్పత్రికి తీసుకెళ్ళాలని సూచించారు అంబులెన్సులో పాపని తీసుకుని వెళుతుండగా, మార్గ మధ్యలో చనిపోయిందని తెలిపారు. పాప తండ్రి రమేష్ ఉపాధి నిమిత్తం గత ఆరు నెలల క్రిందట జీవనోపాధి కోసం దుబాయ్ వెళ్ళాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు చందుర్తి ఎస్సై రమేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# కోరుట్ల, మెట్ పల్లి మున్సిపాలిటీలకు మహర్దశ

**భారీ మొత్తంలో నిధుల మంజూరు**

**కోరుట్ల,మెట్ పల్లి ఒక్కో మున్సిపాలిటీకి 18 కోట్ల 70 లక్షల రూపాయల నిధులు మంజూరుమొత్తం 37 కోట్ల 40 లక్షల రూపాయల నిధులు**

**నిధుల మంజూరు విషమై పలుమార్లు ముఖ్యమంత్రితో చర్చించిన జువ్వాడి నర్సింగరావు**

**నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజేసిన జువ్వాడి**

**అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం..**

**అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తాం..**

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

కోరుట్ల అక్టోబర్ 26 ప్రజాజ్యోతి
కోరుట్ల నియోజకవర్గ పరిధిలో గల కోరుట్ల,మెట్ పల్లి మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు నిధులు మంజూరు చేయాలని కోరుతూ పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యుఐడిఎఫ్ పథకంలో భాగంగా ఒక్కో మున్సిపాలిటీకి 18 కోట్ల 70 లక్షల రూపాయల నిధులు మంజూరు కాగా రెండు మున్సిపాలిటీలకు 37కోట్ల 40 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగింది అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని జువ్వాడి నర్సింగరావు తెలిపారు. వార్డుల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం మున్సిపాలిటీలకు భారీ మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరిగిందని మున్సిపాలిటీలోని వార్డులలో ఏ సమస్య ఉన్నా ఇట్టి నిధుల ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నియోజకవర్గ సమస్యలపై పలుమార్లు అధికారులతో చర్చించి దానికి అనుగుణంగా మున్సిపాలిటీలకు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో కోరుట్ల నియోజకవర్గం ఎలాంటి



అభివృద్ధికి నోచుకోలేదని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరులో కూడా పూర్తిగా విఫలమైందన్నారు కోరుట్ల మున్సిపాలిటీలో కేవలం 80 ఇండ్లు మాత్రమే నిర్మించి అవి కూడా వారి కార్యకర్తలకే కేటాయించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కోరుట్ల నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 3000 ఇందిరమ్మ ఇండ్లకు ప్రోసిడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తూ ముందుకు సాగుతుందని మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని అలాగే రేషన్ దుకాణాల ద్వారా అర్హులైన రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో గడిచిన 20 నెలల వివదిలో సుమారు 5 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేద మధ్యతరగతి ప్రజలు అనారోగ్య సమస్య వల్ల ఆసుపత్రిలో చేరి వైద్య నిమిత్తం ఖర్చయిన డబ్బులను ముఖ్యమంత్రి సహాయని ద్వారా అందజేయడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడు పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు.

## శాలివాహన కుమ్మరి సంఘం ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన రాష్ట్ర నాయకులు పి ఎస్ ఆర్

### పోనుగోటి శ్రీనివాస రావు సొంత నిధులతో నిర్మించడం పట్ల గ్రామస్తుల హర్షం

ఎండపల్లి, అక్టోబర్ 26 : (ప్రజాజ్యోతి):
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం పాతగూడూర్ గ్రామంలో ఎంత ఎదిగిన సొంత గ్రామాన్ని



మరువకుండా గ్రామాన్ని కంటికి రెప్పలా కాపాడుతూ స్వగ్రామా భివృద్ధి లో భాగంగా తన సొంత ఖర్చు నిధులతో శాలివాహన కుమ్మరి సంఘం ఫంక్షన్ హాల్ ను నిర్మించి వారికి అండగా నిలిచారు. అనుక్షణం ప్రజాసేవకై పరితపించే నాయకుడు వెల్గటూర్ మాజీ ఎంపీపీ రాష్ట్ర నాయకులు పోనుగోటి శ్రీనివాసరావు ఆదివారం రోజున పేద ప్రజలను శాలివాహన కుమ్మరి సంఘం ఫంక్షన్ హాలు ను ప్రారంభించారు. మాజీ సర్పంచ్ కొంగల చంద్రారెడ్డి మాట్లాడుతూ...మా గ్రామానికి 100 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించారని ఇన్ని ఇండ్లు ఏ గ్రామంలో రాలేదని అలాగే పి ఎస్ ఆర్ తన సొంత నిధులతో శాలివాహన కుమ్మరి సంఘం ఫంక్షన్ హాల్ను కట్టించి ఇచ్చారని తెలిపారు.అనంతరం పోనుగోటి శ్రీనివాసరావు మాట్లాడుతూ... 100 ఇండ్లు ఏ స్టేజిలో ఉన్నాయని ప్రజలను అడిగారు. కొంతమంది ఆర్థిక స్తోమత లేక కట్టుకోవడం లేదని మాజీ సర్పంచ్ చెప్పడంతో వారికి ఒక్కొక్కరికి ఇంటికి 200సిమెంటు బస్తాల చొప్పున నేను పంపిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాలివాహన కుమ్మరి సంఘం అధ్యక్షులు గంగాధరి మల్లేశం, ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి బాపు, ఉపాధ్యక్షులు రాజారపు శ్రీనివాస్, కోశాధికారి గంగాధరి సత్తయ్య, కార్యవర్గ సభ్యులు గంగాధరి మల్లేశం, గంగాధర్ శ్రీనివాస్, గంగాధర్ సాగర్, గంగాధర్ కొమురయ్య, తాళ్ల పెల్లి రవి, తాళ్ల పెల్లి స్వామి, గంగాధర్ వినయ్, గంగాధర్ తిరుపతి, గంగాధరి మల్లేశం, గంగాధరి నర్సయ్య, రాజారపు లక్ష్మణ్, గంగాధరి రవి, గంగాధరి రవీందర్, రాజారపు అంజయ్య, గంగాధరి శ్రావణ్, గంగాధర్ సందీప్, గంగాధరి కొమురయ్య, గంగాధరి గౌరవ్వతో పాటు మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం సద్వినియోగం చేసుకోవాలి

### ఏఎంసీ చైర్మన్ కచ్చుకాయల ఎల్లయ్య

కొనరావుపేట: అక్టోబర్.26(ప్రజా జ్యోతి)
కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం సద్వినియోగం చేసుకోవాలని కోనరావుపేట ఏఎంసి చైర్మన్ కచ్చుకాయల ఎల్లయ్య అన్నారు కొనరావుపేట మండలంలోని వెంకట్రావుపేట కొండాపూర్ మరిమడ్ల నిమ్మపెల్లి సేవాలాల్ తండా బుక్యా రెడ్డి తండా ల్లో ప్యాక్స్ మరియు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏపీఎం సరస్వతి కోనరావుపేట సింగిల్ విండో చైర్మన్ బండ నరసయ్య ఏఎంసి వైస్ చైర్మన్ ప్రభాకర్ డైరెక్టర్లు లింబయ్య ప్రభాకర్ మల్లారెడ్డి నాయక్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా జిల్లా నాయకులు భాస్కర్ సత్యం గొట్టే రుక్మిణి రవీందర్ సత్యం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

## ఏఐటీయూసీ కార్యవర్గం ఎన్నిక

వేములవాడ, అక్టోబర్ 26, (ప్రజాజ్యోతి):
రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏఐటీయూసీ 4వ మహాసభ, వేములవాడలోని




గుమ్మి పుల్లయ్య భవన్ లో నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎం నర్సింహాన్న, సీపీఐ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సుదర్శన్, తెలంగాణా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు, ఏఐటీయూసీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31న స్థాపించిన నాటినుండి నేటి వరకు ఈ జిల్లాలో రాష్ట్ర, కేంద్ర, ఏఐటీయూసీ నాయకులు సహకారం తో ఎన్నో పోరాటాలు చేసి, కొన్ని విజయాలు, హామీలు అమలు చేసుకున్నానీ అన్నారు. భవిష్యత్తులో అన్ని రంగాల కార్మిక వర్గాలను కలుపుకొని భవిష్యత్తు పోరాటానికి ఈ సందర్భంగా నూతన కార్యవర్గ%శీ% ఎన్ను కున్నారు. అధ్యక్షులుగా అజ్జ వేణు, ప్రధాన కార్యదర్శి కడారి రాములు ఉపాధ్యక్షులు కేవి అనసూర్య, పందుల మల్లేశం, దుండ్రపెల్లి రవీందర్, వడ్లూరి కేతవ్వ, గాజుల రాధ, కోశాధికారి బచ్చుపల్లి శంకర్, సహాయ కార్యదర్శిగా మీసం. లక్ష్మన్, గాజుల పోశెట్టి, భూంపెల్లి భూంరెడ్డి, అనవేణి భూదన్న, శ్రీరామ్ నర్సయ్య, కౌన్సిల్ సభ్యులుగా పండుగ పోచమల్లు, ఎల్ల దేవరాజు, కట్కూరి రాజేశ్వరి, ఈసరి. దేవయ్య, తాళ్లపెల్లి. రాములు, ఎదురుగట్ల. మమత, చొప్పరి. అంజలి, ఓరుగంటి. శ్యామల, కొండికోప్పుల పద్మ, సుంకణపెల్లి శాంత, సామనపెల్లి. జ్యోతి, బీరేటి. లక్ష్మి, మల్లమారి సుధారాని, సుంకపాక పుష్ప, మండలలీలావతి, ములుగు పద్మ, కన్నం రజిత, నర్సింగోజీ. మారుతి, గాజుల వజ్రవ్వ, కుక్కురి మంగ, కొత్తపెల్లి రవి, డప్పు. స్వామి, బత్ర రాజయ్య, మెతుకు లచ్చయ్య, సురువు మొ%శీ%దయ్య, లింగంపల్లి సుమలత తదితరులను ఎన్నుకున్నారు. భవిష్యత్తులో 3 సంవత్సరాల పాటు అన్ని రంగాల కార్మికుల కోసం, హక్కుల కోసం ఉద్యమిస్తారని తెలిపారు.

## ఆరోగ్యం బాగా లేదు..స్వగామానికి వస్తా

### గల్ఫ్ బాధితుడి కన్నీటి పర్యంతం ఆదుకోవాలని వేడుకోలు

తంగళ్ళపల్లి అక్టోబర్ 26:(ప్రజా జ్యోతి)



బతుకు దెరువు కోసం ఎడారి దేశానికి వలస వెళ్లిన ఓ పేద బిడ్డ ఆరోగ్యం సహకరించడం లేదని.. తనను స్వగ్రామానికి వచ్చేలా ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని సోషల్ మీడియా వేదికగా వేడుకోవడం చర్చనీ అంశంగా మారింది.. వివరాల్లోకి వెళితే.. తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన బాలసాని సత్తయ్య ఇటీవల బతుకు జరుగు కోసం గల్ఫ్ దేశానికి వలస వెళ్లాడు. అయితే పొట్ట కూటి కోసం దేశం కానీ దేశం వేస్తే ఆరోగ్యం క్షీణించి పనిచేసే పరిస్థితి లేదని, తిరిగి ఇంటికి రావాలంటే డబ్బులు లేని పరిస్థితి ఉందని వాపోయాడు. ఇక్కడ పనిలో చేరిన కంపెనీకి డబ్బులు చెల్లించడంతోపాటు స్వదేశానికి వచ్చేందుకు టికెట్ కోసం డబ్బులు లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో పడినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. దాతల స్పందించి తనను స్వదేశానికి రప్పించేలా చొరవ తీసుకోవాలని కన్నీటి పర్యంతమవుతూ సోషల్ మీడియా లో వేడుకున్నాడు.

## నాగారం యువకుడి ఘన విజయం.. సబ్ రిజిస్ట్రార్‌గా ఎంపిక

కోనరావుపేట, అక్టోబర్ 26(ప్రజా జ్యోతి):
కోనరావుపేట మండలంలోని నాగారం గ్రామానికి చెందిన యువకుడు ఐలేని పజ్వాన్ రావు గ్రూప్%-%2 పరీక్షల్లో అర్హత సాధించి సబ్ రిజిస్ట్రార్ అధికారిగా ఎంపిక కావడంతో గ్రామంలో ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు,



బంధుమిత్రులు కలిసి పజ్వాన్ రావును ఘనంగా సత్కరించారు. అలాగే ఆయన తల్లిదండ్రులు ఐలేని ఆనంద్ రావు, శోభ దంపతులను కూడా గ్రామస్థులు సన్మానించి అభినందనలు తెలిపారు. పజ్వాన్ రావు నిరుపేద కుటుంబానికి చెందినవాడు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా పట్టుదలతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగాడు. పజ్వాన్ రావు మాట్లాడుతూ పరిస్థితులు ఎంత కష్టమైనా మనం కష్టపడితే విజయాన్ని సాధించవచ్చు. నా విజయానికి నా తల్లిదండ్రుల త్యాగం, నమ్మకం ప్రధాన బలం” అని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుండి ఇంత ఉన్నత స్థాయికి ఎదిగిన పజ్వాన్ రావు యువతకు ఆదర్శం. ఆయన విజయం నాగారం గ్రామనికి గర్వకారణం అని తెలిపారు.

## రైతులు ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించవద్దు

### మార్కెట్ చైర్మన్ మహేష్

చొప్పదండి, అక్టోబర్ 26(ప్రజా జ్యోతి):
రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు



కేంద్రాల్లోనే అమ్ముకొని మద్దతు ధర పొందాలని చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారం.మండలంలోని భూపాలపట్నం, వెదురుగట్ట, రాగంపేట, రేవెల్లి, కుర్మపల్లె గ్రామాల్లో ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజాన పురం చందు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ ఎంపీపీలు మునిగాల చందు, కృష్ణ హరి, కడారి శంకర్, గుర్రం రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఉద్యమాన్ని నిర్వీర్యం చేసే కుట్రలను బలంగా తిప్పి కొట్టండి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఆదివారం హైదరాబాద్ విద్యానగర్లోని బీసీ భవన్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి లతో కలిసి బీసీలకు 42% రిజర్వేషన్ అమలు కోసం విద్యార్థులు చెప్పటబోయే దీక్ష పోస్టర్ని ఆవిష్కరణ చేశారు. అనంతరం ఖమ్మం జిల్లా ముఖ్య నేతలతో భవిష్యత్ ఉద్యమ నిర్మాణం పై



సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఇది బీసీలకు అత్యంత కీలకమైన సమయం అని చాలా శక్తులు ఉద్యమాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తున్నాయని మీరు అనునిత్యం చురుకుగా ఉంటూ ఎప్పటికప్పుడు కుట్రలను చేసే వాళ్ళ వ్యూహాలను భగ్నం చేయాలని తెలిపారు. అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలలో బలం లేని వాళ్ళు సంఘ విచ్చేన ప్రయత్నం చేస్తున్నారు అన్ని వారి ఆటలు సాగనియాబోమని ఎవరు ఎన్ని కుట్రలు చేసిన వాటిని బలంగా తిట్టుకొడతు ఉద్యమాన్ని నిర్మాణత్వకంగా తీసుకెళ్తామని తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా చాలా బలం గా ఉంది అన్ని ఏం జరిగినా ఉద్యమం ఆపమని బీసీల కోసం ఏ త్యాగాలకైనా సిద్ధమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు,రసూల్, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుడికి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు ఆర్థిక సహాయం అందజేత

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక జూబ్లీ పురకు చెందిన క్రీడాకారుడు కొండె శివశంకర్ జాతీయస్థాయి పరుగు పందెం పోటీలకు రాష్ట్ర జట్టు నుండి ఎంపికయ్యాడు. ఖమ్మం జిల్లా నుంచి ఒక్కడే సెలెక్ట్ కావడం విశేషం. ఇతను నవంబర్ 8 ,9,10 తారీకులలో గోవాలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు వెళ్లాల్సి ఉంది.



కానీ తల్లిదండ్రులు రోజువారి కూలి పనులు చేసుకుంటూ కుటుంబం పోషిస్తుంటారు. ఆర్థిక స్తోమత లేని కారణంగా జాతీయస్థాయి పోటీలకు వెళ్లేందుకు రవాణా ఖర్చుల నిమిత్తం 46 డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ వినతి మేరకు క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశం కలిగి స్థానికులు అయినటువంటి నల్లమల వెంకటేశ్వరరావు రూ 5000 కర్నాటి వీరభద్రం రూ 3000 కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు షేక్ రజ్జి రూ 2000 అతనికి ఆర్థిక సహాయం చేశారు. అతను మెడల్ సాధించి ఖమ్మంజిల్లా ఖ్యాతిని ఇనుమడింప చేస్తాడని ఆశిస్తూ జూబ్లీపుర యువకుడు శివను ఆశీర్వద్దిదాం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తొగరు భాస్కర్, ఎమ్మె రామకృష్ణ, ఎండీ మస్తాన్, మంగ శ్రీశైలం, ఎమ్మె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## భార్య పుట్టిన రోజు భర్త రక్తదానం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



స్థానిక ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం ఆదివారం పెవిలియన్ గ్రౌండ్లో రక్తహీనతతో బాదపడున్న తలసేమియా పిల్లలను కాపాడేందుకు రక్తదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈరోజు పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాధకులు



తన భార్య మంద సుశీల పుట్టిన రోజు సందర్భంగా భర్త మంద వెంకటేశ్వర్లు రక్తదానం చేయడం చాల సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అంటూ తలసేమియా వ్యాధి తల్లిదండ్రుల ద్వారా వచ్చే జన్యు పరమైన లోపం దీని కారణంగా పిల్లలకు డిటెక్టివ్ అయితే ప్రతి పది పదిహేను రోజులకు ఒకసారి తలసేమియా వ్యాధి పిల్లలు రక్తం ఎక్కించుకోవాలస్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో రక్తం దొరకడం కష్టతరమైన పని అని ఇటువంటి పరిస్థితి ఎవ్వరి పిల్లలకైనా రాకుడదని అన్నారు. పిల్లలకు పుట్టుకతోనే తలసేమియా రాకుండా చేయాలని తలసేమియా వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని మేనరికం వివాహాలు వ్యతిరేకించాలని కోరారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లల కోసం పరితపిస్తూ ఇటువంటి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్న సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం ని అభినందించారు. తలసేమియా పిల్లలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పౌర సమాజానికి పిలుపునిచ్చారు.

## అధిక వర్షాలతో దెబ్బతిన్న పత్తి రైతులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నష్ట పరిహారం అందించాలి

రఘునాథపాలెం ప్రజా జ్యోతి

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు వెంటనే ప్రారంభించాలని, అధిక వర్షాలతో పత్తి దిగుబడి తగిన రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నష్ట పరిహారం అందించాలనీ సీపీఐ జిల్లా నాయకులు చింతల.రమేష్ డిమాండ్ చేశారు.

స్థానిక రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో సీపీఐ బృందం అధిక వర్షంతో దెబ్బతిన్న పత్తిని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఈ వ్యవసాయ సీజన్లో పత్తి కొనుగోలు నిబంధనలో తీసుకొచ్చిన మార్పులు మూలంగా జిన్నింగ్ మిల్లులో యజమానులు కూడా సిసిఐ సెంటర్లకు అవకాశం ఇవ్వటం లేదని రైతులు మరి ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఫేమస్ శాతం ఎనిమిది ఉంటేనే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఎనిమిది వేల నూట పది రూపాయలు మద్దతు ధర రైతులకు చెల్లిస్తామని నిబంధన సదలించాలని 8 నుంచి 12 ఉండాలని నిబంధనను 12 నుంచి 15 తేమ శాతం కు మార్చాలని డిమాండ్ చేశారు కిసాన్ కాపాస్ యాప్ లో ఎంట్రీ చేసుకున్నా రైతుల నుంచి పత్తి కొనుగోలు చేయాలని నిబంధన స్మార్ట్ ఫోన్లు వినియోగించలేని రైతులు దగ్గర పత్తి కొనుగోలు నిరాకరించడమే అవుతుందని వ్యవసాయ అధికారులు ధ్రువీకరణ ద్వారా పత్తి కొనుగోలు చేయాలని కోరారు ఈ సీజన్లో అధిక వర్షాలు మూలంగా ఎకరాకు 8 నుంచి 12 క్వింటాల్ దిగుబడి వచ్చే పత్తి రెండు మూడు గంటలు దిగుబడికి పడిపోయిందని పత్తి రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు వర్షాల వల్ల దెబ్బతిన్న పత్తి పంటకు ఎకరాకు 30 వేల రూపాయలు పరిహారం అందించాలని ఆయన కోరారు.



రంగంలోకి వచ్చి పత్తి కొనుగోలు పత్తి బహిరంగ మార్కెట్లో కింటాకు ఐదు వేల రూపాయలు నుంచి ఆరు వేల రూపాయలు లోపు ఉంటుందని వెంటనే అధిక వర్షాలతో పత్తి దిగుబడి తగిన రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నష్ట పరిహారం అందించాలనీ,సిసిఐ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి జూల.వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ప్రొద్దుటూరు. వెంకట రెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శి గాడిచర్ల.సత్యనారాయణ, గ్రామ నాయకులు రాచర్ల.లక్ష్మీనారాయణ,కాళంగి.చిన్న పిచ్చయ్య,అల్లు పెద్ద రెడ్డి,గాడిచర్ల.నాగేశ్వరావు,ఉప్పయ్య,పావురాల.వెంకటేష్,తోట.రఘుపతిరావు,పరిమిశెట్టి.కృష్ణయ్య, పావురాల.రాముడు మల్లెంపాటి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు విద్యతోనే సాధ్యం

### ఉచిత విద్య అందిస్తున్న బృహస్పతి మరువలేము
### ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

పినపాక,అక్టోబర్ 26(ప్రజాజ్యోతి): పినపాక నియోజకవర్గంలో అంబేద్కర్ ఆశయాల సారధి శ్రీరామ్ బృహస్పతి



అని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్లెపోగు వెంకటేశ్వర్లు , తిరుపతి, ఇనుముల వెంకటేశ్వర్లు, అంబేద్కర్ వాది కత్తి బాలకృష్ణ అన్నారు. ఆదివారం పినపాక మండలం సీతారాంపురం గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీ ఎస్బి ఉచిత లైబ్రరీ, కోచింగ్ సెంటర్ వద్ద ఆయనను ఘన సన్మానం చేశారు. పేద విద్యార్థులకు ఉచితంగా లైబ్రరీ ఏర్పాటు చేయడమే కాకుండా, స్టడీ రూమ్ , కంప్యూటర్ ఎడ్యుకేషన్ సైతం ఉచితంగా అందజేయడం అభినందనీయమని కొనియాడారు. బీసీ బిడ్డగా దళిత, గిరిజన బహుజనుల బాధలను, కష్టాలను పత్రిక అధికారులకు తెలియజేస్తూ , ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్న ఆయనను సన్మానించడం గర్వంగా ఉందన్నారు .

వందలాది మంది విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్న ఆయన సేవలను గుర్తించడం గర్వకారణంగా ఉందన్నారు.

ఒక్క రూపాయి కూడా ఎవరి దగ్గర ఆశించకుండా తన ఆదాయం మొత్తం పేదల చదువుల కోసం వినియోగించడం నేటి కాలంలో ఇలాంటి వ్యక్తులు ఉండటం చాలా గర్వకారణం అన్నారు. బహుజన బిడ్డలు ఈ ఉచిత లైబ్రరీ, ఉచిత స్టడీ రూమ్ ఉపయోగించుకొని ఉన్నత స్థానాలకు రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తేగటి నరసింహారావు,మహమ్మద్ అజ్మీయా, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను విజయవంతం చేయాలి

**విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి మానుకోవాలి.**

**వనపర్తిలో జరిగే రాష్ట్ర 4 వ మహాసభ ను విజయవంతం చేయండి**

**పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి**

**విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి**

**పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్**




టేకులపల్లి,అక్టోబర్26,ప్రజాజ్యోతి: ఈనెల 28 29 30న జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి అని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేష్ పిలుపునిచ్చారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ1972లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అరాచకాలకు, ర్యాగింగ్, కుల వివక్షతకు వ్యతిరేకంగా నిలిచి పోరాడిన ఉస్మానియా అరుణతార జార్జిరెడ్డి, తన మిత్ర బృందంతో ఏర్పడిన ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లక్షలాది మంది పేద విద్యార్థులకు అండగా నిలిచిందన్నారు. శాస్త్రీయ విద్యా సాధనకై, సమసమాజ స్థాపన కై ముందు కదులుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు పోరాడుతూ అనేకమంది విద్యార్థులు తమ ప్రాణాలను ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం కొరకు ప్రాణత్యాగం చేశారన్నారు. వారి త్యాగంతో ఎరుపెక్కిన బిగిపిడికిలి జెండా నేటికీ విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలను నిర్వహిస్తూనే ఉందన్నారు. ఈ క్రమంలోనే గత ఉద్యమాల సమీక్షకై, నూతన కర్తవ్యాలకై రాష్ట్ర మహాసభలను వనపర్తి జిల్లా కేంద్రంలో అక్టోబర్ 28, 29, 30వ తేదీలలో జరుపుకోబోతున్నదని ఆయన తెలిపారు.

అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం రాష్ట్ర నాలుగవ మహాసభలను వనపర్తి జిల్లా కేంద్రంలో28 .29.30. తేదీలలో కార్యవర్గం నిర్వహించుకోబోతున్నదన్నారు. రాష్ట్రంలో విద్యారంగానికి మంత్రినికేటాయించే పరిస్థితి కనబడటం లేదని అని ఆరోపించారు. రాష్ట్రంలో విద్యార్థులకు అందాల్సిన స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ నేటికీ నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్ లోనే ఉన్నాయ న్నారు. గురుకులాలలో విష ఆహారం విద్యార్థులు మరణాల పాలవుతున్నారని,సంక్షేమ హాస్టల్స్, ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యలకు నిలయంగా మారాయన్నారు. సమస్య ఉత్పన్న మైయినప్పుడు మాత్రమే అధికారులు విద్యాలయాలను పర్యవేక్షించడం తప్ప పరిష్కరించిన పాపాన ఏ అధికారి, పాలకులు గాని లేరన్నారు. నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ అని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం దానిని హామీకే పరిమితం చేసిందని, విద్యారంగా అభివృద్ధిలో గిరిజన ప్రాంతం అయినా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంపదను తరలించు కోవడమే తప్ప ఇక్కడ యువతకు ఉపాధి కల్పించే ఆలోచనలోనే పాలకులు లేరన్నారు. రాష్ట్ర నాలుగవ మహాసభ జిల్లా విద్యార్థులు అదేవిధంగా మేధావులు, కార్మికులు,కర్షకులు అన్ని వర్గాల ప్రజలు తమ సంపూర్ణ మద్దతును తెలియజేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బి.భాను ప్రసాద్. ఎ.సాయి కుమార్, బి. ప్రశాంత్. వి.అరవింద్,వి.మహేష్ నవీన్. కె. కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

## పెద్దమ్మతల్లి దర్శనానికి భక్తుల రద్దీ

పాల్వంచ(రూరల్), అక్టోబర్ 26(ప్రజా జ్యోతి): కేశవాపురం%-%జగన్నాధపురం గ్రామాల మధ్యనున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. పరిసర గ్రామాలు,ఇతర జిల్లాల నుంచి భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు.



కార్తీకమాసం సందర్భంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారికి అభిషేకాలు, బోనాలు, మొక్కులు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం పులిహోర ప్రసాదం, నీటి వసతి, ప్రత్యేక దర్శన ఏర్పాట్లు కల్పించినట్లు దేవస్థాన ఈఓ ఎన్. రజనీకుమారి తెలిపారు.


## ఆర్టీసీ లో నేడు డయల్ యువర్ డిఎం

సత్తుపల్లి అక్టోబర్26(ప్రజా జ్యోతి): సత్తుపల్లి ఆర్టీసీ డిపో నందు సోమవారం డయల్ యువర్ డిఎం ప్రోగ్రాంను ఊటుకూరు సునీత ఏర్పాటు చేశారు. సాయంత్రం 04:00గంటల నుండి 5:00 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఆర్టీసీ డిపో పరిధిలో గల ప్రయాణికులు ఏమైనా సలహాలు,సూచనలు, ఫిర్యాదులు ఉంటే ఈ నెంబర్ కు 9959225962 ఫోన్ చేసి వివరాలు తెలుపగలరని కోరినారు. ఆర్టీసీ అభివృద్ధికి సలహాలు సూచనలు తప్పకుండా పాటిస్తామని, ఆర్టీసీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని తెలియజేశారు.

## నిశ్చితార్థ వేడుకలకు హాజరై ఆశీర్వదించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక నగరంలోని బల్లేపల్లిలో మొగిలి పాపి రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు జొన్నలగడ్డ రవి కుమారుడు



ప్రశాంత్ నిశ్చితార్థ వేడుకకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కాబోయే వధూవరులకు పట్టు వస్త్రాలు అందజేసి దీవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, బెల్లం శ్రీనివాస్, టిపిసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్,నాయకులు ఒంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, మొగిలిచర్ల సైదులు,కాంపాటి రమేష్, ఎన్నిగండ్ల నాగేశ్వరరావు, బోసిరెడ్డి రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కొత్తగూడెంలో ప్రముఖ వ్యాపారి పల్లబోతు వాసు ప్రధమ కూతురి నిశ్చితార్థ వేడుక లక్ష్మీదేవి పల్లి లోని ఎస్ ఎస్ కన్వెన్షన్ లో జరగ్గా.. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి హాజరై.. ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్,నాయకులు జేవీఎస్ చౌదరి, సొసైటీ డైరెక్టర్ మండే హనుమంతరావు,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షుడు మంగీలాల్ త్వరగా కోలుకోవాలి

### యాక్సిడెంట్లో గాయాలై విశ్రాంతి తీసుకుంటున్న మండల అధ్యక్షుడు

జూలూరుపాడు అక్టోబర్ 26 ప్రజా జ్యోతి: మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ గత వారం క్రితం



మోటార్ సైకిల్ పై వెళుతూ కింద పడ్డారు ఈ క్రమంలో గాయాలయి ఇంటి వద్ద చికిత్స పొందుతున్నారు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదివారం మంగీలా స్వగ్రామం గంగారం తండా వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా యాక్సిడెంట్ ఎలా జరిగిందో ఆరా తీసి చికిత్స జరుగుతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు లేళ్ళవెంకటరెడ్డి, పొన్నెకంటి సతీష్, అల్లాడి నరసింహారావు, దుద్దుకూరు సుమంత్,వేల్పుల నరసింహారావు,ఆర్కే నాయుడు లచ్చు నాయక్,కొరసా రమేష్ వుసికల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## శాత్రాజుపల్లి మాదిగ సంక్షేమ సంఘం కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షుడిగా గుడిసె శంకర్

వేములవాడ, అక్టోబర్ 26, (ప్రజాజ్యోతి): వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన శాత్రాజుపల్లి మాదిగ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా నలుగురు పోటీ పడగా గుడిసె శంకర్ గెలుపొందినట్లు



ఎన్నికల అధికారులు ప్రకటించారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా గుడిసె దాసు, ప్రధాన కార్యదర్శిగా బండ మహేందర్, కోశాధికారిగా గుడిసె నాగరాజు, సంయుక్త కార్యదర్శిగా మల్లారం తిరుపతి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు గుడిసె క్రాంతి, గుడిసె అనిల్ కుమార్, మోకేనపల్లి తిరుపతి, లింగంపల్లి దిలీప్ లు తెలిపారు. ఎన్నికైన సంఘ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులకు వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, మాజీ అధ్యక్షులు గుడిసె మనోజ్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మద్యం సేవించిన బైకర్

మొదటిపేజీ తరువాయి..

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదివారం మీడియాకు తెలిపారు. శివశంకర్‌తో పాటు బైక్‌పై ఉన్న అతని స్నేహితుడు ఎర్రిస్వామి కూడా తాము ఇద్దరం మద్యం సేవించామని పోలీసుల ఎదుట అంగీకరించాడు. ప్రమాదం తర్వాత బస్సులో మంటలు చెలరేగడంతో భయంతో అక్కడి నుంచి పారిపోయినట్లు ఎర్రిస్వామి చెప్పాడు. అంతకుముందు శివశంకర్ మృతదేహాన్ని రోడ్డు పక్కకు లాగి, రోడ్డు మధ్యలో పడి ఉన్న బైక్‌ను తీసేలోపే వేగంగా వచ్చిన బస్సు దాన్ని ఢీకొట్టిందని వివరించాడు. చిన్నటేకూరు వద్ద రోడ్డుపై పడి ఉన్న పల్సర్ బైక్‌ను ఢీకొట్టిన బస్సు, దానిని సుమారు 200 మీటర్ల దూరం లాక్కెళ్లింది. ఈ క్రమంలో బైక్ నుంచి పెట్రోల్ లీక్ అవ్వడం, ఘర్షణ కారణంగా నిప్పురవ్వలు చెలరేగడంతో క్షణాల్లో డబుల్ డెక్కర్ బస్సు మొత్తం మంటల్లో చిక్కుకుంది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న ఈ ప్రైవేట్ బస్సులో ఇద్దరు డ్రైవర్లతో సహా 46 మంది ప్రయాణిస్తున్నారు. ఈ ఘోర దుర్ఘటనలో ఇద్దరు చిన్నారులతో సహా 19 మంది సజీవదహనం కాగా, ఇద్దరు డ్రైవర్లు సహా 27 మంది అద్దాలు పగలగొట్టుకుని ప్రాణాలు కాపాడుకున్నారు. ఈ ఘటనపై ప్రయాణికుడి ఫిర్యాదు మేరకు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బస్సు డ్రైవర్ మిరియాల లక్ష్మయ్య, వి. కావేరి ట్రావెల్స్ యజమాని వేమూరి వినోద్ కుమార్ పై నిర్లక్ష్యంగా వ్యవహరించి మరణాలకు కారణమయ్యారన్న ఆరోపణలతో బీఎన్ఎస్ సెక్షన్ 106(1), 125(ఎ) కింద కేసులు పెట్టారు. మరోవైపు, ఎర్రిస్వామి ఫిర్యాదు మేరకు మద్యం తాగి నిర్లక్ష్యంగా బైక్ నడిపినందుకు మృతుడు శివశంకర్‌పైనా ఉలిందకొండ పోలీస్ స్టేషన్‌లో మరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇదే సమయంలో బస్సు డ్రైవర్ లైసెన్స్‌పైనా పోలీసులు ఆరా తీస్తున్నారు. కేవలం 5వ తరగతి చదివిన లక్ష్మయ్య, నకిలీ 10వ తరగతి సర్టిఫికెట్‌తో హెవీ వెహికల్ లైసెన్స్ పొందినట్లు ఆరోపణలు వస్తున్నాయి. రవాణా వాహనం నడపాలంటే కనీసం 8వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలనే నిబంధన ఉంది. అలాగే, బస్సును నిబంధనలకు విరుద్ధంగా స్లీపర్ కోచ్‌గా





మార్చడం, డామన్ డయ్యూలో రిజిస్టర్ అయి ఉన్న బస్సును ఈ ఏడాదే ఒడిశాలో రీ-రిజిస్టర్ చేయడం వంటి అంశాలపై కూడా రవాణా శాఖ అధికారులు విచారణ జరుపుతున్నారు. కర్నూలు సమీపంలో జరిగిన ఘోర బస్సు అగ్నిప్రమాదంలో మృతి చెందిన 19 మందిలో 18 మంది మృతదేహాలను డీఎన్ఏ పరీక్షల అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. గత రెండు రోజులుగా కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన డీఎన్ఏ పరీక్షల ప్రక్రియ ఆదివారం పూర్తి కావడంతో అధికారులు మృతదేహాలను కుటుంబాలకు అందజేశారు. కర్నూలు జిల్లా కలెక్టర్ ఎ. సిరి ఈ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించారు. మృతుల కుటుంబాలకు మరణ ధృవీకరణ పత్రాలు కూడా జారీ చేశారు. మృతదేహాలను వారి స్వస్థలాలకు తరలించేందుకు అధికారులు ప్రత్యేక అంబులెన్సులను ఏర్పాటు చేశారు. మృతులలో ఆరుగురు ఆంధ్రప్రదేశ్, ఆరుగురు తెలంగాణకు చెందిన వారు కాగా.. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన చెరో ఇద్దరు, ఒడిశా, బీహార్‌కు చెందిన ఒక్కొక్కరు ఉన్నారు. మరో మృతదేహాన్ని గుర్తించాల్సి ఉండటంతో దానిని జీజీహెచ్‌లోనే భద్రపరిచారు. ఇంతలో, చిత్తూరు జిల్లాకు చెందిన ఓ వ్యక్తి తన తండ్రి ఈ ప్రమాదంలో మరణించి ఉండవచ్చని పోలీసులను ఆశ్రయించడంతో, డీఎన్ఏ పరీక్ష ద్వారా గుర్తింపు ప్రక్రియ పూర్తి చేస్తామని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న ఈ ప్రైవేట్ బస్సులో ఇద్దరు డ్రైవర్లతో సహా మొత్తం 46 మంది ప్రయాణిస్తున్నారు. ఆదివారం తెల్లవారుజామున 3 నుంచి 3:15 గంటల మధ్య కర్నూలు శివార్లలోని చిన్నటేకూరు వద్ద ఈ దుర్ఘటన జరిగింది. రోడ్డు డివైడర్‌ను ఢీకొని కిందపడి ఉన్న ఓ మోటార్ సైకిల్‌ను బస్సు వేగంగా వచ్చి ఢీకొట్టింది. సుమారు 200 మీటర్ల దూరం బైక్‌ను ఈడ్చుకెళ్లడం వల్ల నిప్పురవ్వలు చెలరేగి, బైక్ నుంచి లీకైన ఇంధనం కారణంగా బస్సుకు భారీగా మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు చిన్నారులతో సహా 19 మంది సజీవ దహనం కాగా, ఇద్దరు డ్రైవర్లు సహా 27 మంది అద్దాలు పగలగొట్టుకుని ప్రాణాలతో బయటపడ్డారు.

## బాలనగర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

వేములవాడ, అక్టోబర్ 26, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణం బాలనగర్ గ్రామంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో వరి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరగాలన్నారు. రైతులను ఎవరైనా ఇబ్బంది పడితే వెంటనే సమాచారం ఇవ్వాలనీ, ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదని కఠిన హెచ్చరిక జారీ చేశారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి రైతు కష్టం ఫలించేలా చర్యలు కొనసాగుతున్నాయనీ, రైతు సంతోషంగా ఉండడమే తెలంగాణ అభివృద్ధికి మూలం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని వారన్నారు. 53 అందించి రైతులు అన్ని విధాలుగా ఆదుకోవడం జరుగుతుందని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరు అండగా ఉండి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఈ ప్రభుత్వం తడిచిన ప్రత్యామ్యాన్ని ఆరబెట్టి పరికరాన్ని అందించడం జరిగిందని ఎవరికైనా కావాలంటే ఆ పరికరాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా ప్రతి రైతుకు విజ్ఞప్తి చేస్తున్నామని తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగర%శీ% వెంకటస్వామి, డైరెక్టర్లు ఖమ్మం గణేష్, కత్తి కనకయ్య, విద్యాసాగర్ ,పరశురాం నాయకులు కూరగాయల కొమరయ్య, సంఘ స్వామి యాదవ్, తోట రాజు, పులి రాంబాబు, అన్నారం శ్రీనివాస్, పుల్కం రాజు, పీర్ మహమ్మద్, దాడి మల్లేశం, అంబాటి చందు, సాయిని అంజయ్య, కుతాడి రాజేశం, కొక్కుల బాలు, కొండ శేఖర్, నాగుల విష్ణు, రమేష్, గంటల ప్రకాష్, బాబున్, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్కెట్ గురించి పట్టించుకోరా..!?

### నిర్దిష్ట స్థానంలో జరగని కొనుగోళ్లు .. ఖాళీ స్థలాల్లో పత్తి కొనుగోళ్ళుకు వెంటాడుతున్న వర్షాలు

జూలూరుపాడు, అక్టోబర్ 26 ప్రజా జ్యోతి: సుమారు 15 సంవత్సరాల నుంచి పత్తి మార్కెట్ ప్రైవేట్ స్థలంలో

**అన్ని ఉన్న అల్లుడు నోట్లో శని అన్నట్టుగా తయారయింది పత్తి మార్కెట్ పరిస్థితి. మార్కెట్కు ఖాళీ స్థలం 9 ఎకరాలు కేటాయించారు మార్కెట్ నిర్మాణానికి 3 కోట్ల 20 లక్షలు మంజూరు అయ్యాయని అధికారికంగా తెలిపినప్పటికీ పత్తి మార్కెట్ నిర్మాణాలు ప్రారంభం కాకపోవడంతో ఒకపక్క వ్యాపారస్తులు మరోపక్క రైతులు ఇంకోపక్క హమాలీలు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.**

తీసుకోవడం ద్వారా వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయి మినీ గుంటూరు మార్కెట్ గా పేరుపొందిన జూలూరుపాడు పత్తి మార్కెట్ నిత్యం లక్షల్లో వ్యాపారాలు జరుగుతుంటాయి. ఉమ్మడి జిల్లాలు ఏజెన్సీ గ్రామాల నుంచి సైతం పత్తి విక్రయించడానికి వస్తుంటారు ఇక్కడ పత్తి కొనుగోలు చేసిన వెంటనే డబ్బులు ఇవ్వడం జరుగుతుంది కాబట్టి మార్కెట్కు తీసుకురావడానికి రైతులు ఆసక్తి కనబరుస్తుంటారు.





**లైసెన్స్ కలిగిన బయర్లుతో పాటు వెయ్యి మంది వరకు హమాలీలు :**

పత్తి మార్కెట్లో సుమారు 15 మంది లైసెన్స్ కలిగి అనుభవం కలిగి ఉన్న బయర్లు ఉన్నారు . సుమారు వెయ్యి మంది వరకు ఈ మార్కెట్లో హమాలీలు పని చేస్తూ ఉంటారు పత్తిని కొనుగోలు చేసిన వెంటనే డబ్బులు చెల్లించడంతో పత్తి మార్కెట్లో వ్యాపార బిజీగా జరుగుతుంటాయి రోజు కోట్లల్లో వ్యాపారం జరుగుతా ఉంటుంది. ధర కూడా రైతుకు ఆశించిన విధంగా వ్యాపారస్తులు పెట్టడంతో మార్కెట్కు రైతులు వచ్చేందుకు మొగ్గ చూపుతూ ఉంటారు.

**ఆదాయం:**

జూలూరుపాడు పత్తి మార్కెట్ కు ఆదాయం కోట్లల్లో వస్తుంది ఖమ్మం జిల్లాలోని ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ కు జమ చేస్తూ ఉంటారు మార్కెట్కు కావాల్సిన కనీస అవసరాలు కూడా తీర్చలేని పరిస్థితి ఏర్పడింది ప్రతి సంవత్సరం వ్యాపారస్తులు పత్తి మార్కెట్కు కావాల్సిన స్థలాన్ని అద్దెకు తీసుకొని డబ్బులు చెల్లిస్తూ ఉంటారు మార్కెట్కు వచ్చే ఆదాయం మాత్రం ఖమ్మం జిల్లాకు వెళుతూ ఉంటుంది.

**కనీస అవసరాలు కూడా తీర్చలేని పరిస్థితి:**

మార్కెట్కు కోట్లల్లో ఆదాయం ఉన్నప్పటికీ మార్కెట్లో వ్యాపారస్తుల కానీ హమాలీలకు కానీ కనీస అవసరాలు తీర్చలేని పరిస్థితి జూలూరుపాడు మార్కెట్లో ఉంది కూలీలకు సంబంధించి విశ్రాంతి గదులు కానీ వాష్రూములు కానీ మంచి నీటి సౌకర్యం కానీ ఉండదు ఒకవేళ ఏదైనా అకాలముగా వర్షాలు వచ్చినప్పటికీ పత్తిని తడవకుండా కాపాడాలంటే వ్యాపారస్తులు ఇబ్బందులు పడాల్సిందే. అంతేకాక అనుకోని ప్రమాదాలు జరిగినప్పటికీ అగ్నికి సంబంధించిన పరికరాలు కానీ కూలీలకు అత్యవసర చికిత్సలు కానీ తరలించేందుకు వాహనాలు కాని ఉండవు హమాలీల భవిష్యత్తు ఇక్కడ ప్రశ్నార్థకంగానే ఉంటుంది. అయితే ప్రభుత్వాలు మారినప్పటికీ ఇక్కడ మార్కెట్ యార్డ్ పరిస్థితి మాత్రం మారడం లేదు పది ఎకరాల స్థలం కేటాయించి మార్కెట్ యార్డ్ అధికారులకు స్వాధీనం చేసినప్పటికీ డబ్బులు కూడా సుమారు మూడు కోట్ల 20 లక్షలు మంజూరైనప్పటికీ నిర్మాణం పనులు మాత్రం ఆరంభానికి నోచుకోలేదు ఒకవైపు పత్తి అమ్మటానికి రైతులు మార్కెట్కు వస్తున్నప్పటికీ



కొనుగోలు ప్రాణ సంఘటనగా మారింది వ్యాపారస్తులు ఎక్కడ పత్తి కొనుగోలు చేయాలనేది ప్రశ్నార్థకంగా మారింది ఏదో ఖాళీ స్థలంలో పట్టాలు వేసి కొనుగోలు చేస్తున్నప్పటికీ వర్షాలు మాత్రం వెంటాడుతూనే ఉన్నాయి. పత్తి ఎక్కడ కొనుగోలు చేయాలని వ్యాపారస్తులు,ఎక్కడ కొనుగోలు చేస్తారో తెలియక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.. అకాల వర్షాలు పత్తి రైతులను మాత్రం నిలువునా ముంచాయి ఒకవైపు గిట్టుబాటు ధర లేక లబోదిబోమంటున్నారు. పత్తి పొలాలు తడవనంతో కూలీలు సైతం తీయడానికి అధిక రేట్లు వసూలు చేస్తున్నారు. పత్తిని తీయించక తప్పడం లేదు మరోపక్క కూలీల కొరతతో పత్తి తీతకు వచ్చిన వర్షాలకు చెట్లపైనే తడిచి కారిపోతుంది. తడిచిన పత్తిని మార్కెట్ కి తెస్తున్నారంటూ వ్యాపారస్తులు ధరలలో కోతలు విధిస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం మార్కెట్ యార్డ్ ను త్వరగా నిర్మాణం చేపట్టి అటు వ్యాపారస్తులకు ఇటు హమాలీలకు పత్తి రైతులకు సైతం వీముక్తి కలిగించాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

## ఆదివాసీల ఆరాధ్య దైవం గోండు బెబ్బులి

### కొమురంభీం త్యాగాలు మరువలేనివి
### నేటి యువతకు కొమురంభీం ఆదర్శం
### మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ వెల్లడి
### కొమురం భీం త్యాగాన్ని స్మరించుకున్న మోదీ

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేడియో ద్వారా ప్రజలను ఉద్దేశించి మాట్లాడే కార్యక్రమం 'మన్ కీ బాత్', దేశవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన ఆలోచనాత్మక వేదికగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రధాని నేరుగా దేశ ప్రజలతో మమేకమవుతూ.. దేశాభివృద్ధి, సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, సామాజిక విలువలు, జాతీయ చైతన్యం వంటి అంశాలపై తన ఆలోచనలు పంచుకుంటు వస్తున్నారు మోడీ.ఈ ఆదివారం ప్రసారమైన 127వ ఎపిసోడ్లో భారత గిరిజన నాయకుల స్ఫూర్తిదాయక జీవితాలను స్మరించారు. ప్రముఖంగా తెలంగాణకు చెందిన గిరిజనోద్యమ నాయకుడు.. ఆదివాసీల ఆరాధ్య దైవం గోండు బెబ్బులి.. కొమరం భీమ్ గురించి ప్రస్తావించారు. ఆయన త్యాగం, ధైర్యం, నాయకత్వం నేటి తరానికి ఆదర్శం అంటూ కొనియాడారు. ప్రదాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. "కొమరం భీమ్ జయంతిని అక్టోబర్ 22న దేశవ్యాప్తంగా గౌరవప్రదంగా జరుపుకున్నాం. ఆయన కేవలం 40 ఏళ్లు మాత్రమే జీవించినప్పటికీ, ఆయన ప్రభావం అపారమైనది. గిరిజన సమాజంలో ఆయన ఒక స్ఫూర్తిదాయక దీప్తి," అని కీర్తించారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన కొమురం భీమ్ ధైర్యం భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో ఒక కీలక అధ్యాయమని ప్రదాని మోదీ గుర్తు చేశారు. నేటి తరం ఆయన త్యాగాలను మరువలూడదంటూ పేర్కొన్నారు. ఈ రోజు కార్యక్రమంలో ఆపరేషన్ సిందూర్ సమయంలో సాయుధ దళాలు సాధించిన విజయానికి ప్రధానమంత్రి మోదీ తన ప్రసంగంలో ప్రశంసలు కురిపించారు. భారతదేశం సాధించిన విజయం దేశ ప్రజల్లో సంతోషాన్ని నింపిందన్నారు. ఇదేవిధంగా నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలలో ప్రభుత్వం సాధించిన విజయాన్ని కూడా ఆయన ప్రశంసించారు.

## నవంబరు 3 నుంచి ప్రైవేట్ కళాశాలల బంద్!

మొదటిపేజీ తరువాయి..

బకాయిలను నవంబర్ 1వ తేదీలోగా చెల్లించకపోతే, నవంబర్ 3 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్, ఇతర వృత్తి విద్యా కళాశాలలను నిరవధికంగా మూసివేస్తామని తెలంగాణ ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య స్పష్టం చేసింది. ఈ మేరకు సమాఖ్య ఛైర్మన్ ఎన్. రమేశ్ బాబు ఆదివారం హైదరాబాద్‌లో మీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రభుత్వం తమకు మొత్తం రూ. 1200 కోట్ల ఫీజు బకాయిలు ఉండగా, ఇప్పటివరకు కేవలం రూ. 300 కోట్లు మాత్రమే విడుదల చేసిందని రమేశ్ బాబు తెలిపారు. మిగిలిన రూ. 900 కోట్లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. "ప్రభుత్వం నుంచి మాకు ఎలాంటి సహకారం అందడం లేదు. మంత్రులు కూడా మా సమస్యలను పట్టించుకోవడం లేదు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బకాయిలు చెల్లించకపోతే కాలేజీలను నడపడం కష్టమని, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తమ ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని రమేశ్ బాబు హెచ్చరించారు. ప్రభుత్వ వైఖరిలో మార్పు రాకపోతే నవంబర్ 10వ తేదీన సుమారు 2 లక్షల మందితో భారీ సమావేశం నిర్వహిస్తామని ప్రకటించారు. విచారణల పేరుతో ప్రభుత్వం తమను భయపెట్టాలని చూస్తోందని, పోలీసులను పంపితే ఒక్కరిని కూడా కాలేజీ ప్రాంగణంలోకి అనుమతించబోమని ఆయన తేల్చిచెప్పారు.మంత్రులు తమకు సహకరించడం లేదని తెలంగాణ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ఛైర్మన్ రమేశ్ బాబు సంచలన ఆరోపణలు చేశారు. నవంబర్ 1వ తేదీలోగా రూ.900 కోట్లు విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. మిగిలిన బకాయిలను కూడా విడుదల చేయాలని కోరారు. నవంబర్ 1వ తేదీలోపు రూ.900 కోట్లు విడుదల చేయకపోతే మాత్రం 3వ తేదీ నుంచి కళాశాలల బంద్ ఉంటుందని హెచ్చరించారు. ఇక కళాశాలలు నిరవధికంగా బంద్ చేస్తామని ప్రకటించారు. కళాశాలల బంద్ మాత్రమే కాదని.. తీవ్ర స్థాయిలో ఉద్యమం నడుపుతామని ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ఛైర్మన్ రమేశ్ బాబు హెచ్చరించారు. రేవంత్ రెడ్డి స్పందించకపోతే నవంబర్ 10వ తేదీలోపు 2 లక్షల మందితో సమావేశం నిర్వహిస్తామని కార్యాచరణ ప్రకటించారు. ప్రభుత్వ వైఖరికి అనుగుణంగా నిరసన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు అడిగినప్పుడే ప్రభుత్వ విచారణలు ఉండకూడదని.. వారి స్వార్థం కోసం భయపెడితే ఊరుకోమని ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ఛైర్మన్ రమేశ్ బాబు హెచ్చరించారు. ఒక్క పోలీసును కూడా కాలేజీలోకి అనుమతించం అని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో తాడేపేడో తేల్చుకునేందుకు ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య సిద్ధమైంది. మరి ఇది ఎక్కడి దాకా దారి తీస్తుందనే వేచి చూడాలి.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967